ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

హైదరాబాద్ fb.com/vaartha

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

5-3-2025 బుధవారం సంపుటి: 31 సంచిక: 32 పేజీలు: 10+4 వెల: 6.50

అసెంబ్లీలో పాన్ ఉమ్మిన ఎమ్మెల్యే 5

సిఎం ఇంటర్ ఫలితాల్లో తెలుగు విద్యార్థుల హవా 6



## ఫైనల్‌కు టీమిండియా

2

### ఛాంపియన్స్ ట్రోఫీ తొలి సెమీఫైనల్ భారత్‌దే

నాలుగు వికెట్ల తేడాతో కంగారూలపై భారత్ విజయం





పులి పిల్లలకు పాలు పట్టించి.. వానరాలను అక్కున చేర్చుకొని!

పలు రకాల జంతువులతో సరదాగా గడిపిన ప్రధాని మోడీ

## జోరుగా.. 'షికారు'గా..

### వంతారా వన్యప్రాణుల పునరావాసం, సంరక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన ప్రధాని



వంతారాలో చిరుత పిల్లలకు పాలు పడుతున్న ప్రధాని

**అహ్మదాబాద్, మార్చి 4:** గిరి అభయారణ్యంలో సఫారీ నిర్వహించిన ప్రధాని మోడీ తన గుజరాత్ పర్యటనలో మంగళవారం గాయపడి ఇబ్బందుల్లో ఉన్న జంతువులను సంరక్షించే లక్ష్యంతో ఏర్పాటుచేసిన రిలయన్స్ వంతారాను సందర్శించారు. ప్రధానిమోడీ తన >>2

# బకాయిలు చెల్లించండి

### రూ.1,891కోట్ల మేర పేరుకుపోయిన బకాయిలు

### సిఎంఆర్ డెలివరీ సమయం పొడిగించండి

### కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషిని కోరిన సిఎం రేవంత్, మంత్రి ఉత్తమ్



మంగళవారం న్యూఢిల్లీలో కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్, మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి4:** భారత ఆహార సంస్థకు(ఎఫ్‌సీఐ) 201415 ఖరీఫ్‌కాలంలో సరఫరా చేసిన బియ్యానికి సంబంధించి తెలంగాణకు బకాయి పెట్టిన రూ.1,468.94 కోట్లను వెంటనే విడుదల చేయాలని కేంద్ర ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రిని ఆయన నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి మంగళవారం కలిశారు. నాడు అదనపు లెవీ సేకరణకు సంబంధించిన మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరించిందని కేంద్ర మంత్రి దృష్టికి వారు తీసుకెళ్లారు. బకాయిలుపెట్టి పదేళ్లయినందున వెంటనే విడుదల చేయాలని కోరారు. ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ యోజన కింద 2021, మే నుంచి 2022, మార్చి వరకు సరఫరా చేసిన అదనపు బియ్యం, 2022 ఏప్రిల్ నెలలో సరఫరా చేసిన బియ్యానికి సంబంధించిన ఉత్తర్వులను ధృవీకరించుకొని అందుకు సంబంధించిన బకాయిలు రూ.343.27 కోట్లను విడుదల చేయాలని కేంద్ర మంత్రికి సీఎం, రాష్ట్ర మంత్రి విజ్ఞప్తి చేశారు. 2021, జూన్ నుంచి 2022, ఏప్రిల్ వరకు నాన్ ఎన్ఎఫ్ఎస్ఎ (నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ యాక్ట్) కింద పంపిణీ చేసిన >>2

## రేపు కేబినెట్ భేటీ

బిసి రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణపై కీలక నిర్ణయం 2



## ఉగాదికే కొత్త రేషన్ కార్డులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి4:** తెలంగాణ ప్రజలు ఎంతగానో ఎదురు చూస్తున్న కొత్త రేషన్‌కార్డుల పంపిణీకి ముహూర్తం ఖరారైంది. వచ్చే ఉగాది నుంచి కొత్త రేషన్‌కార్డుల జారీ ప్రక్రియ ప్రారంభిస్తామని ప్రభుత్వం వెల్లడించింది. కాగా, రాష్ట్రంలోని అన్ని రేషన్‌కార్డులు ఇక కొత్త విధానంలో ఉండబోతున్నాయి. ఏటీఎం కార్డు సైజులో క్యూఆర్‌కోడ్‌తో పాటు, లైట్ బ్లూ కలర్‌లోకార్డులు ఉండనున్నాయి. కార్డులపై ఒకవైపు సిఎం రేవంత్‌రెడ్డి ఫోటో,మరోవైపు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఫోటో ఉండనున్నాయి. ముందుగా కొత్తగా >>2

మహారాష్ట్ర మంత్రి ముండే రాజీనామా 5

## మరింత వేగంగా మట్టి తోడివేత



మంగళవారం టన్నెల్‌లో రెస్క్యూ ఆపరేషన్ దృశ్యం

### కన్వేయర్ బెల్ట్ పునరుద్ధరణ

### గంటకు 800 టన్నుల మట్టి బయటికి చేరవేత

### ఢిల్లీ నుండి నేషనల్ సెంటర్ ఫర్ సిస్మాలజీ ప్రతినిధుల బృందం రాక

**నాగర్ కర్నూల్ ప్రతినిధి, మార్చి 4 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లాలో దోమలపెంట ఎస్ఎల్‌బిసి టన్నెల్ రెస్క్యూ ఆపరేషన్ పై సమీక్ష సమావేశాన్ని డిజాస్టర్ మేనేజ్మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ నిర్వహించారు. ఈ సమావేశంలో టన్నెల్ ఇన్ లెట్ ఆఫీస్ వద్ద రెస్క్యూ ఆపరేషన్‌లో పాల్గొంటున్న బృందాల అధికారులతో జరిగిన సమీక్షలో శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ ప్రాజెక్టు (ఎస్ఎల్‌బీసీ) సొరంగంలో జరుగుతున్న సహాయక చర్యలపై డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఫైర్ సర్వీసెస్ డిజిపి నాగిరెడ్డి, టీఎస్ ఎస్పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్‌ఆలీ, జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్, కల్నల్ పరీక్షిత్ మెహ్రా, ఎన్డీఆర్ఎఫ్ అధికారి ప్రసన్న, హైడ్రా, సింగరేణి మైన్స్ రెస్క్యూ, ఎస్డీఆర్ఎఫ్ అధికారి, ఫైర్ సర్వీసెస్, దక్షిణ మధ్య రైల్వే ప్లాస్మా కట్టర్స్, ర్యాట్ మైనర్స్, ప్రతినిధులు పాల్గొన్నారు. టన్నెల్ రెస్క్యూ ఆపరేషన్ పురోగతి, ఎదురవుతున్న సవాళ్లు, మైనింగ్, ఫైర్ సర్వీసెస్ బృందాల కృషి, ర్యాట్ మైనింగ్ ప్రత్యేకతలు, >>2

# త్వరలో కొత్త పర్యాటక పాలసీ

### దానికి తగినట్లే బడ్జెట్‌లో ప్రతిపాదనలు

### పిపిపి పద్ధతిలో పలు టూరిజం ప్రాజెక్టులు

### హైదరాబాద్ చుట్టూ మరిన్ని కొత్త ప్రాజెక్టులు

### ప్రి బడ్జెట్ సమావేశంలో డి.సిఎం భట్టి, మంత్రి జూపల్లి



ప్రి బడ్జెట్ సమావేశంలో డి.సిఎం భట్టి, మంత్రి జూపల్లి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి4:** రాష్ట్రంలో పర్యటక రంగాన్ని అభివృద్ధి చేయడానికి ప్రజా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావులు తెలిపారు. మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలోని ఉప ముఖ్యమంత్రి కార్యాలయంలో 2025-26 వార్షిక సంవత్సరానికి సంబంధించి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్, టూరిజం, కల్చర్, ఆర్కియాలజీ శాఖలకు సంబంధించి ప్రీ బడ్జెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో నూతన టూరిజం పాలసీని తీసుకురావడానికి ప్రభుత్వం చేస్తున్న ఆలోచనకు అనుగుణంగానే బడ్జెట్ ప్రతిపాదనలను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రానికి టూరిజం ద్వారా ఆదాయ వనరులు పెంచుకోవడానికి కావలసిన వనరులు సమృద్ధిగా ఉన్నాయని, వాటిని వినియోగంలోకి తీసుకురావడానికి అధికారులుప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఎకో టూరిజం, మెడికల్ వెల్నెస్ టూరిజం, టెంపుల్ టూరిజం, స్పిచ్యురల్ టూరిజం అభివృద్ధి కోసంపర్యటక శాఖ రూపొందించిన ప్రతిపాదనలకు అనుగుణంగా బడ్జెట్లో తగిన ప్రాధాన్యతను ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. పర్యాటక అభివృద్ధిలో భాగంగా టూరిజం శాఖకు కేటాయించిన ప్రాంతాలు అత్యంత విలువైన ఆస్తులుగా రాష్ట్ర ప్రభుత్వం >>2

## వరంగల్ ఎయిర్‌పోర్టు భూసేకరణ ఉద్రిక్తం

సర్వేను అడ్డుకున్న రైతులు 2

## ఎమ్మెల్యేల ఫిరాయింపుల కేసు: రాష్ట్ర ప్రభుత్వానికి 'సుప్రీం' నోటీసు



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి4:** రాష్ట్రరాజకీయాల్లో సంచలనం రేపిన పార్టీ ఫిరాయింపుల కేసుపై మంగళవారం సర్వోన్నత న్యాయస్థానంలో విచారణ జరిగింది. బిఆర్ఎస్ బి ఫారం మీద గెలిచి అధికార పార్టీలోకి మారిన 10 మంది ఎమ్మెల్యేలపై అసెంబ్లీ స్పీకర్ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు, ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సుప్రీంకోర్టులో పిటీషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన సుప్రీంకోర్టు...స్పీకర్‌పై ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇప్పటి వరకు కోర్టు నుంచి తమకు నోటీసులు రాలేదని ప్రతివాదుల తరపు న్యాయవాదులు కోర్టుకు తెలిపారు. ప్రతివాదుల వాదనలు పరిగణనలోకి తీసుకున్న జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ అగస్టిన్‌జార్జ్ ధర్మాసనం.. అసెంబ్లీ కార్యదర్శి,అసెంబ్లీ స్పీకర్, రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర ఎన్నికల కమిషన్.హైకోర్టు రిజిస్ట్రార్‌తో సహా, పార్టీ మారిన ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ చేసింది. ఈ నోటీసులకు ఈనెల 22వ తేదీలోపు కౌంటర్లు దాఖలు చేయాలని ఆదేశించింది. తదుపరి విచారణను ఈ నెల 25వ తేదీకి ధర్మాసనం వాయిదా వేసింది. ఈ సందర్భంగా జస్టిస్ బీఆర్ గవాయిమాట్లాడుతూ.. రీజనబుల్‌టైమ్ అంటే గడువు >>2



## ప్రముఖ గాయని కల్పన ఆత్మహత్యాయత్నం

**హైదరాబాద్, మార్చి 5,ప్రభాతవార్త:** ప్రముఖ గాయని కల్పన ఆత్మహత్యకు యత్నించింది. మంగళవారం మధ్యాహ్నం హైదరాబాద్ నిజాంపేటలోని తన స్వగృహంలో నిద్రమాత్రలు మింగింది. ఇది గమనించిన కుటుంబసభ్యులు హుటాహుటిన ఆమెను సమీపంలోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం కల్పన వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారు. ఆమె పరిస్థితి నిలకడగా ఉన్నట్లు తెలుస్తోంది. కల్పన ఆత్మహత్యకు యత్నించిన విషయం తెలియగానే పోలీసులు ఆమె ఇంటికి వెళ్లి పరిశీలించారు. అనంతరం కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.
కాగా, కల్పన >>2

# 3 కాంగ్రెస్, ఒకటి సిపిఐకి?





### ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థులపై పార్టీ అధిష్ఠానం కసరత్తు

### ఢిల్లీ నుంచి తిరిగి వచ్చిన సిఎం, 7న మళ్లీ హస్తినకు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి4:** ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీకి ఉన్న ఎమ్మెల్యే బలంతో నాలుగు ఎమ్మెల్సీ సీట్లను గెలుచుకునే అవకాశం ఉంది. దీంతో అందులో నుంచి ఒక సీటును సిపిఐకి ఇచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. దీంతో మిగిలిన మూడు సీట్ల అభ్యర్థుల పేర్లను ఏఐసిసి నుంచి గ్రీన్‌సిగ్నల్ రాగానే ఈనెల 08వ తేదీ లోగా పిసిసి ప్రకటించే అవకాశం ఉన్నట్టుగా సమాచారం. ఎఐసిసి సమావేశం ఈనెల 8,9 తేదీలలో గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో జరగనుంది. ఈలోగా ఎమ్మెల్సీ అభ్యర్థిత్వాలను తేల్చేందుకు ఈనెల 7న సిఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క మరోసారి ఢిల్లీకి వెళ్లనున్నారు. కాగా, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డి పేరు ఎమ్మెల్సీ అభ్యర్థుల్లో తొలుత ఖరారు అయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది. రెండో అభ్యర్థిగా అద్దంకి దయాకర్ పేరును పరిశీలిస్తున్నట్లు సమాచారం. మరో స్థానం బీసీకి అవకాశం ఉందని తెలుస్తోంది. మొత్తంగా ముగ్గురు అభ్యర్థులను కూడా ఆయా సామాజిక వర్గాల ప్రాతిపదికన పేర్లను ప్రకటించే అవకాశం ఉందని తెలిసింది. కాగా గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన ఓడిన వారికి ఎమ్మెల్సీ సీట్లు ఇవ్వొదని కాంగ్రెస్ అధిష్ఠానం తీర్మానించినట్లు తెలుస్తోంది. కాగా,అన్ని నామినేటెడ్ పోస్టులను భర్తీ చేయాలని కాంగ్రెస్ అధిష్ఠానం పిసిసిని ఆదేశించినట్టుగా తెలుస్తోంది. త్వరలో జరుగనున్న ఎన్నికల నేపథ్యంలో అసంతృప్తితో ఉన్న కేడర్‌ను సంతృప్తి పరిచేలా చర్యలు చేపట్టాలని పిసిసికి సూచించినట్టుగా తెలిసింది. ఈ నేపథ్యంలోనే ఈనెల 20వ తేదీలోపు అన్ని నామినేటెడ్ పదవుల భర్తీని చేపట్టాలని పిసిసి నిర్ణయించినట్టుగా తెలిసింది. ఈ నేపథ్యంలోనే దీనికి సంబంధించి పేర్లను కూడా ఏఐసిసికి పిసిసి పంపించినట్టుగా తెలిసింది. ఢిల్లీ నుంచి గ్రీన్‌సిగ్నల్ రాగానే ఈ పదవులను పిసిసి భర్తీ చేయనున్నట్టుగా సమాచారం.

ఇదిలా ఉండగా, రెండు రోజుల పాటు ఢిల్లీలో పర్యటించి పలువురు కేంద్ర మంత్రులను కలిసిన సిఎం రేవంత్‌రెడ్డి మంగళవారం సాయంత్రం తిరిగి హైదరాబాద్‌కు వచ్చేశారు. శాసన సభలో పార్టీలకు ఉండే సంఖ్యా బలం ఆధారంగానే ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలు ఆధారపడి ఉంటాయని తెలిసిందే. పార్టీ మారిన ఎమ్మెల్యేలు గైర్హాజరైనా, లేదా ఓటు వేసినా అధికార కాంగ్రెస్ పార్టీకి 4 స్థానాలు, బీఆర్ఎస్‌కు ఒక సీటు దక్కే అవకాశం ఉంది. ప్రస్తుతం ఢిల్లీ పర్యటనలో ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికపై అధిష్టానంతో చర్చించనున్నట్లు వార్తలు వస్తున్నాయి.

**పట్టభద్రుల ఓట్ల లెక్కింపులో బిజెపి ముందంజ**

**కరీంనగర్,ప్రభాతవార్త:** ఉమ్మడి కరీంనగర్ మెదక్ నిజామాబాద్ ఆదిలాబాద్ జిల్లా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు ప్రక్రియ కరీంనగర్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో సోమవారం ప్రారంభమైంది...ఈ ఎన్నికల్లో మొత్తం2,50,328 ఓట్లు పోలయిన విషయం విధితమే..మంగళవారం సాయంత్రం వరకు >>2

## నేటి నుంచి ఇంటర్ పరీక్షలు

### 1532 కేంద్రాలు ఏర్పాటు

### హాజరు కానున్న 9,96,971 మంది విద్యార్థులు

**హైదరాబాద్, మార్చి 4, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్ పరీక్షల నిర్వహణకు సర్వం సిద్ధమైంది. నేటి(బుధవారం) నుంచి ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్నాయి. పరీక్షల కోసం రాష్ట్ర వ్యాప్తంగా 1532 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు జరగనున్నాయి. ఈనెల 25వరకు పరీక్షలు కొనసాగనున్నాయి. ఈసారి పరీక్షలకు నిమిషం నిబంధనను తొలగించడంతోపాటు.. 5 నిమిషాల గ్రేస్ పిరియడ్‌ను కొనసాగిస్తున్నట్టు ఇంటర్ బోర్డు >>2

## రాష్ట్రాల మౌనం వల్లనే ఔషధాల ధరల్లో పెరుగుదల

2 ధరల నియంత్రణ లేకపోవడంపై సుప్రీం కోర్టు చురకలు



గుజరాత్‌లోని వంతారాలో మంగళవారం కొండచిలువతో ప్రధాని మోడీ

# జోరుగా.. 'షికారు'గా..

>> సొంతరాష్ట్రం గుజరాత్‌లో ఏర్పాటుచేసిన ఈ వంతారాలో అనేక జంతు సంరక్షణ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మొసళ్లు, సింహాలు, పులులు, ఏనుగులు, జీబ్రాలు, వివిధ జాతుల వానరాలను అక్కున చేర్చుకున్నారు. ఒక పులి, సింహం పిల్లల సంరక్షణ కేంద్రంలో వాటికి పాలు పట్టించారు. ఖడ్గమృగానికి కూడా పానీయాన్ని అందించారు. జామ్‌నగర్‌లో ఏర్పాటుచేసిన వంతారాను రిలయన్స్ ఫౌండేషన్ డైరెక్టర్ అనంత్ అంబాని ప్రారంభించారు. ఈ వంతారాను సందర్శించాలన్న మోడీ అభిమతంతో అంబాని కుటుంబం మొత్తం ఎదురేగి మోడీకి స్వాగతం పలికింది. వన్యప్రాణుల ఆసుపత్రి, జంతువులకోసం ఏర్పాటుచేసిన ఎమ్మారై, సిటిస్కాన్‌లు, ఐసియులు తదితరవాటితో ఉనన పశువైద్య సౌకర్యాలను వీక్షించారు. వైల్డ్‌లైఫ్ అనస్థీషియా, కార్డియాలజీ, నెఫ్రాలజీ, ఎండోస్కోపీ, డెంటిస్ట్రీ, ఇంటర్నల్ మెడిసిన్ తదితర విభాగాలను కూడా పరిశీలించారు. వంతారాలో పునరావాసం పొందుతున్న వివిధ జాతుల జంతువులతో ప్రధాని సన్నిహితంగా మెలిగారు. అక్కడ సింహాల పిల్లలకు జిరాఫీలకు ఆహారం అందించారు. మోడీ వంతారా పర్యటనలోని ఫోటోలు, విడియోలు తన సోషల్‌మీడియాలో పోస్టుచేసారు. దేశ విదేశాల్లో గాయపడిన ప్రమాదంలో చిక్కుకున్న జంతువులను కాపాడి చికిత్స చేసి సంరక్షించి పునావాసం కల్పించడం వంతారా లక్ష్యం. వంతారా అనేది కృత్రిమ అడవి, గుజరాత్‌లోని జామ్‌నగర్ రిలయన్స్ రిఫైనరీ కాంప్లెక్స్‌లో మూడువేల ఎకరాల్లో ఉంది. ఈ అడవిలో 25 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏనుగులకోసం ప్రత్యేక దవాఖానా ఉంది. ఇది ప్రపంచంలోనే పెద్దది. సుమారు రెండువేల వన్యప్రాణులను సంరక్షిస్తున్నారు. వేలసంఖ్యలో ఉద్యోగులు కూడాపనిచేస్తున్నారు.

## మరింత వేగంగా మట్టి తోడివేత

>> ప్లాస్మా కట్టర్స్ వినియోగం వంటి అంశాలపై సమీక్ష జరిగింది. రెస్క్యూ చర్యలను వేగవంతం చేయడం, బృందాల మధ్య సమన్వయం పెంచడం వంటి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. కన్వేయర్ బెల్ట్‌ను పునరుద్ధరించిన కారణంగా గంటకు 800 టన్నుల మట్టిని బయటకు తీసుకురాగలమని అధికారులు వెల్లడించారు. టన్నెల్లో కొనసాగుతున్న సహాయక చర్యలపై ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. గ్రౌండ్ పెనిట్రేటింగ్ రాడార్ ద్వారా గుర్తించిన ప్రదేశాల్లో తవ్వకాలు జరుగుతున్నాయని, కన్వేయర్ బెల్ట్ సిద్ధంగా ఉండటంతో వీలైనంత త్వరగా మట్టిని బయటకు పంపించే ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు. రెండు ఎస్కలేటర్లను సిద్ధం చేసినట్లు వెల్లడించారు. టన్నెల్ బోరింగ్ మిషన్ చివరి భాగాలను గ్యాస్ కట్టర్ ద్వారా తొలగించి లోకో ట్రైన్ ద్వారా బయటకు తీసుకురానున్నట్లు తెలిపారు. సహాయక చర్యలకు ఆటంకంగా మారుతున్న నీటిని ఎప్పటికప్పుడు పంపుల ద్వారా బయటకు పంపిస్తున్నట్లు వివరించారు. సహాయక బృందాలకు అవసరమైన ఆహారం, ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నట్లు తెలియజేశారు.

## ఉగాదికే కొత్త రేషన్ కార్డులు

>> రేషన్‌కార్డులకు దరఖాస్తు చేసకున్న వారికి జారీ చేసి... అనంతరం అందరికీ దశలవారీగా ఈ కొత్త కార్డులు జారీ ప్రభుత్వం చేయనుంది. అయితే రాష్ట్రంలో కొత్తగా రేషన్‌కార్డులు మంజూరు చేసేందుకు ప్రజాపాలన, ప్రజావాణి, గ్రామసభలు, మీసేవ కేంద్రాల నుంచి దరఖాస్తులు 13లక్షల వరకు స్వీకరించింది. ఇవే కాకుండా కుటుంబ సభ్యుల పేర్లు, అడ్రస్ మార్పునకు సంబంధించినవి 24లక్షల వరకు వచ్చాయి. వీటన్నింటిని కూలంకషంగా పరిశీలించిన ప్రభుత్వం... కొత్తకార్డులు జారీ చేసేముందు, రేషన్‌కార్డుల రూపు రేఖలు కూడా మార్చాలని నిర్ణయించారు. ఏటీఎం కార్డుల మాదిరిగా ప్రత్యేక చిప్ ఉండేలా లేదా క్యూఆర్ కోడ్ ఉండే కార్డులు జారీ చేయాలని నిర్ణయం తీసుకుంది.

నాలుగు నెలల క్రితం కర్ణాటక, మహారాష్ట్ర, కేరళ రాష్ట్రాలకు అధికారులు వెళ్లి అక్కడ రేషన్ పంపిణీ, కార్డుల విధానంపై అధ్యయనం చేసి వాటి తరహాలోనే ఇవ్వాలని నిర్ణయించింది. మార్చి 1న లక్ష కొత్త కార్డులు పంపిణీ చేస్తామని ప్రభుత్వం ప్రకటన చేసినా... కొన్ని సాంకేతిక కారణాలతో కార్డులు పంపిణీ వాయిదా వేశారు. ఎట్టకేలకు ఉగాది రోజున కొత్త కార్డులు పంపిణీ చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

## గాయని కల్పన ఆత్మహత్యాయత్నం

>> ఆత్మహత్యకు యత్నించడానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. కాగా టాలీవుడ్‌లో అత్యంత పాపులర్ సింగర్ కల్పన ఒకరు. తెలుగుతో పాటు తమిళం, కన్నడ, మలయాళం, హిందీ చిత్రాల్లో అనేక పాటలు పాడారు. ఏఆర్ రెహమాన్, ఇళయరాజా, ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం, కేవీ మహాదేవన్‌తో కలిసి ఆమె ఎన్నో మధురమైన పాటలు పాడారు. సింగర్‌గానే కాకుండా డబ్బింగ్ ఆర్టిస్ట్‌గా ఆమె మంచి గుర్తింపు తెచ్చుకుంది.

## 3 కాంగ్రెస్, ఒకటి సిపిఐకి?

>> చెల్లని, చెల్లె ఓట్లను ఎన్నికల అధికారులు, సిబ్బంది వేరు చేశారు...అనంతరం మొదటి ప్రాధాన్యత ఓట్లను లెక్కించడం మొదలు పెట్టారు. ఎమ్మెల్సీ పట్టభద్రుల నియోజకవర్గ మొత్తం నాలుగు రౌండ్ ఫలితాల్లో.. బిజెపి అభ్యర్థి అంజిరెడ్డికి 31117, కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డికి 25356, బీఎస్పీ అభ్యర్థి ప్రసన్న హారికృష్ణ కు 21151 ఓట్లు పొలైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెల్లడించారు..మొదటి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపులో బిజెపి అభ్యర్థి ముందంజలో ఉన్నారు... 21 టేబుల్స్ ఏర్పాటు చేసి, టేబుల్ కు వెయ్యి చొప్పున ఓట్లను లెక్కించడం జరుగుతుంది.

ఒక్కో రౌండ్ కి 21వేల ఓట్లను ఎన్నికల అధికారులు లెక్కిస్తున్నారు. మొత్తం మొదటి ప్రాధాన్యత ఓట్లను సుమారు 11 రౌండ్లలో లెక్కించనున్నారు. మొత్తం లెక్కించాల్సిన ఓట్లు 224000 ఉండగా లెక్కింపు, మంగళవారం రాత్రి 9:30 గంటల వరకు పూర్తయిన ఓట్లు సుమారు 84000 ఉన్నట్లు తెలిపారు.

మిగితా రౌండ్ల ఓట్ల లెక్కింపు ప్రక్రియ కొనసాగుతుంది. బుధవారం రాత్రి వరకు మొదటి, రెండవ ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు జరిగి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికపై ఒక స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

# రాష్ట్రాల మౌనం వల్లనే ఔషధాల ధరల్లో పెరుగుదల

## ధరల నియంత్రణ లేకపోవడంపై 'సుప్రీం' చురకలు

**న్యూఢిల్లీ, మార్చి 4:** వైద్యపరిరక్షణ, అందుకు తగిన మౌలిక సదుపాయాలను అందుబాటుధరల్లో అందించడంలో రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం చెందాయని సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తంచేసింది. రాష్ట్రాల వైఫల్యం వల్లనే ప్రైవేటు ఆసుపత్రులకు ప్రోత్సాహకంగా మారిందని వ్యాఖ్యానించింది. ప్రైవేటు ఆసుపత్రులన్నీ వారి బంధువులతో బలవంతంగా అధికధరలతోకూడిన మందులను కొనుగోలు చేయిస్తున్నాయని ఆరోపిస్తూ దాఖలైన పిటిషన్‌పై తాజాగా సుప్రీంలో విచారణ జరిగింది. తమ ఫార్మసీలనుంచే ఔషధాల కొనుగోలుచేయాలని రోగులను బలవంతంచేయకుండానరప్రైవేటు ఆసుపత్రులకు ఆదేశాలు ఇవ్వాలని పిటిషనర్‌కోరారు. నియంత్రణ చర్యలు తీసుకోవడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అయ్యాయని, దానివల్ల రోగులు దోపిడీకి గురవుతున్నారని అన్నారు. పిటిషనర్ వాదనతో సుప్రీం ధర్మాసనం ఏకీభవించింది. రోగులకు సూచించిన ఔషధం వేఏచోట తక్కువధరకు లభిస్తుండగా దానిని తమ ఫార్మసీలోనే కొనుగోలుచేయాలని ప్రైవేటు ఆస్పత్రులు నిర్బంధించకుండాచూడాలని రాష్ట్రప్రభుత్వాలను ఆదేశించింది. సమాజంలోని పేదవర్గాలకు ప్రాణాధార ఔషధాలు అందుబాటుధరల్లో లభించడం కష్టతరంగా మారిందని తెపింది. పౌరులు ఈరకమైన దోపిడీకి గురికాకుండా చూడాల్సిన బాధ్యత రాష్ట్రాలదేనని అందుకు తగ్గిన మార్గదర్శకాలు, నిబంధనలురూపొందించాలని కేంద్రాన్నికూడా హెచ్చరించింది. గతంలో సుప్రీంకోర్టు రాష్ట్రాలకు నోటీసులు కూడా ఇచ్చింది. ఒడిశా, అరుణాచల్‌ప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, బీహార్, తమిళనాడు, హిమాచల్‌ప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాలు స్పందించాయి. కౌంటర్ అఫిడవిట్‌ను దాఖలుచేసాయి. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ధరల నియంత్రణ ఆదేశాలపైనే తాము ఆధారపడిపనిచేస్తామని వివరించాయి. అత్యవసర ఔషధాలు అందుబాటుధరల్లో లభించేలాచూసేందుకు వాటిధరలను నిర్ణయించినట్లు వెల్లడించాయి. ఆసుపత్రుల్లోని ఫార్మసీల్లోని మందులు కొనుగోలుచేయాలనే ఒత్తిడి ఏదీలేదని కేంద్రం కోర్టుకు సమాధానమిచ్చింది.

# వరంగల్ ఎయిర్‌పోర్టు భూసేకరణ ఉద్రిక్తం

## సర్వేను అడ్డుకున్న రైతులు



మామునూరులో ఆందోళనచేస్తున్న రైతులను అడ్డుకుంటున్న పోలీసులు

**హన్మకొండ బ్యూరో, మార్చి 4, ప్రభాతవార్త:** మామునూరు ఎయిర్‌పోర్టు వద్ద ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఎయిర్ పోర్ట్‌కు భూములు కోల్పోతున్న రైతులకు న్యాయం చేయాలని అన్నదాతలు మంగళవారం ఉదయం నిరసనకు దిగారు. నక్కలపల్లి రోడ్డు తీసేయవద్దని డిమాండ్ చేస్తున్నారు. తమకు రోడ్డు మార్గం చూపాలని ఆందోళనకు దిగారు రైతులు. ఆందోళనలో భారీగా మహిళలు పాల్గొన్నారు. సమాచారం అందిన వెంటనే మామూనూరు ఎయిర్‌పోర్టు వద్దకు భారీగా పోలీసులు మోహరించారు. మామునూరు ఎయిర్‌పోర్టు రావడం సంతోషకరమే అయినా భూములు కోల్పోతున్న తమకు న్యాయం చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. మామునూరుకు సమీపంలో ఉన్న గవిచర్ల క్రాస్ రోడ్డు మీదుగా నక్కలపల్లి, గుంటూరుపల్లి, నెక్కొండ వెళ్లే ప్రధాన రహదారి మొత్తం ఎయిర్‌పోర్టులో కలిసిపోతుంది. రహదారి మూసివేస్తుండటంపై రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నక్కలపల్లి ప్రధాన రహదారిపై రైతులు ఆందోళనకు దిగారు.

**మేము వ్యతిరేకం కాదు.. కానీ: రైతులు**

ఎయిర్‌పోర్టును తామేమి వ్యతిరేకించడం లేదని రైతులు చెబుతున్నారు. ఇక్కడ విమానాశ్రయం రావడం సంతోషకరమన్నారు. ఎయిర్‌పోర్టు రావడం వల్ల ఎంతైతే లాభపడుతున్నామో.. అంతకంటే ఎక్కువ నష్టపోతున్నామని రైతులు వాపోతున్నారు. తమకు న్యాయం చేయాలని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినా సరైన స్పందన రాకపోవడంతో ధర్నాకు దిగినట్లు వారు తెలిపారు. మార్కెట్ వాల్యూ ప్రకారమే రేట్ ఇస్తామని లేదా రైతులు కోరుకున్న చోటే వ్యవసాయ ఆమోద యోగ్యమైన భూములు ఇస్తామని మంత్రి సురేఖ చెప్పారని అన్నారు. నీటి వసతి, విద్యుత్ సౌకర్యం కల్పిస్తామని కూడా మాట ఇచ్చినట్లు తెలిపారు. కానీ ఇప్పుడు భూములకు భూమి ఇవ్వకపోవడమే కాకుండా.. తమ గ్రామానికి వెళ్లే రోడ్డు మార్గాన్ని కూడా మూసి వేస్తున్నారని.. అంతే కాకుండా కొత్తగా రోడ్డు మార్గానికి ప్రభుత్వం ఆసక్తి చూపించడం లేదని అన్నదాతలు వాపోయారు. తమకు కచ్చితంగా న్యాయం చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. తెలంగాణ రెండవ ఎయిర్‌పోర్టుకు మార్గం సుగమం అయిన నేపథ్యంలో ఇక్కడ భూసేకరణకు అధికార యంత్రాంగం ప్రయత్నాలు చేస్తోంది. ఇందులో భాగంగా నిన్న భూసేకరణ సర్వే చేయాలని నిర్ణయించారు అధికారులు. అయితే సర్వేను అడ్డుకునేందుకు రైతులు, మహిళలు పెద్ద ఎత్తున అక్కడకు తరలివచ్చారు. దీంతో ఎయిర్ పోర్ట్ భూసేకరణ సర్వేకోసం హనుమకొండ ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, తహసీల్దార్ నాగేశ్వరరావు అక్కడకు వెళ్లారు. దీంతో అధికారులను రైతులు, మహిళలు నిలదీశారు. తమకు న్యాయం చేయాలని అధికారులను నిర్వాసితులు అడ్డుకున్నారు. రైతుల ఆందోళన నేపథ్యంలో కలెక్టర్‌తో వరంగల్ ఆర్డీవో, తహసీల్దార్ ఫోన్‌లో సంప్రదింపులు జరుపారు. ప్రస్తుతం భూసేకరణ సర్వే తాత్కాలికంగా నిలిచిపోయింది.



న్యూఢిల్లీలోని డిఆర్‌డిఒ భవన్‌లో మంగళవారం అధునాతన సాంకేతిక పరిజ్ఞానం, విపత్తు సహాయ కార్యకలాపాలపై ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను తిలకిస్తున్న రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్

## త్వరలో కొత్త పర్యాటక పాలసీ

>> ఇస్తున్నదని అన్నారు. వాటిని నిర్దేశిత కాలంలో అభివృద్ధి చేసి పర్యాటకులను ఆకర్షించే విధంగా వినియోగంలోకి తీసుకురావడం వల్ల రాష్ట్రానికి ఆదాయ వనరులు వస్తాయన్నారు. పిపిపి (పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్షిప్) పద్ధతిలో టూరిజం ప్రాజెక్టులను చేపట్టడానికి రాష్ట్రంలో చాలా మంది ఆసక్తిగా ఉన్నారని చెప్పారు. పిపిపి పద్ధతిలో చేపట్టే పర్యాటక ప్రాంతాలను గుర్తించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. ఇప్పటికే పీపీపీ పద్ధతిలో నడుస్తున్న టూరిజం ప్రాజెక్టుల నుంచి రావాల్సిన ఆదాయం ప్రభుత్వానికి రాని యెడల వాటిని సమీక్షించాలని సూచించారు. ప్రాజెక్టుల వారీగా సమీక్షించి ప్రభుత్వానికి ఆదాయం తీసుకురావడానికి కావలసిన చర్యలను తీసుకోవాలని ఆదేశించారు. నగర ప్రజలు మానసిక ఒత్తిడిని దూరం చేసుకోవడానికి అనుగుణంగా హైదరాబాద్ నగరం చుట్టూ అటవీ శాఖ 59 బ్లాక్‌లను గుర్తించి అర్బన్ పార్కులుగా అభివృద్ధి చేయడానికి ప్రతిపాదనలు సిద్ధం చేశారని, టూరిజం శాఖ కూడా కొత్త ప్రాంతాలను గుర్తించి అభివృద్ధి చేయడానికి కావలసిన ప్రతిపాదనలు తయారు చేసుకోవాలని సూచించారు. హైదరాబాద్ చుట్టూ అనేక రకాలుగా పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయడానికి ఫారెస్ట్, టూరిజం శాఖలు సమన్వయంతో పని చేస్తే మంచి ఫలితాలు వచ్చే అవకాశం ఉందన్నారు. వర్క్ ఫ్రంహోం పద్ధతిలో విధులు నిర్వహిస్తున్న సాఫ్ట్వేర్ ఉద్యోగులను దృష్టిలో పెట్టుకొని సాఫ్ట్వేర్ ఇండస్ట్రీ పరిసర ప్రాంతాల్లో టూరిజం శాఖఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పిస్తూకొత్త ప్రాజెక్టులను తీసుకురావాలని సూచించారు. సాఫ్ట్వేర్ ఉద్యోగులు అక్కడికి వచ్చి పని చేసుకోవడానికి కావలసిన ఆహ్లాదకరమైన వాతావరణం, వసతులు, తగిన భద్రత, వైఫై సౌకర్యం ఉండే విధంగా డిజైన్ చేసుకోవాలన్నారు. ఇలాంటి కొత్త ప్రాజెక్టులు తీసుకురావడం వల్ల ప్రభుత్వానికి ఆదాయం రావడంతో పాటు నిత్యం ఇంట్లో ఉండి పని చేస్తున్నామన్న ఫీలింగ్‌ను దూరం చేసిన వారమవుతామని వివరించారు. పర్యాటకులు పెద్ద ఎత్తున హరిత హోటల్స్‌ను వినియోగించుకునే విధంగా విస్తృత ప్రచారం చేయాలన్నారు. నష్టాల్లో నడుస్తున్న హోటళ్ళను లాభాల బాటలోకి తీసుకురావడానికి అన్ని రకాల చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఫైనాన్స్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, కమర్షియల్ టాక్స్ కమిషనర్ సయ్యద్ అలీ ముర్తుజా రిజ్వీ, ఎక్సైజ్ కమిషనర్ హరికిరణ్, టూరిజం ప్రిన్సిపల్ సెక్రటరీ స్మితా సబర్వాల్, టూరిజం డైరెక్టర్ హనుమంతు జెండగే తదితరులు పాల్గొన్నారు.

# ఫైనల్‌కు టీమిండియా

## తొలి సెమీఫైనల్ భారత్‌దే

### నాలుగు వికెట్ల తేడాతో కంగారూలపై భారత్ విజయం

దుబాయి, మార్చి 4: ఛాంపియన్స్‌ట్రోఫీ 2025లో టీమిండియా ఫైనల్‌కు చేరింది. మంగళవారం ఆస్ట్రేలియాతో జరిగిన మొదటిసెమీఫైనల్‌లో 4 వికెట్ల తేడాతోభారత్ విజయం సాధించింది. ముందు బ్యాటింగ్‌చేసిన ఆసీస్ 49.3 ఓవర్లలో 264 పరుగులకు ఆలౌట్ అయింది. ఈ టార్గెట్‌ను టీమ్ ఇండియా 48.1 ఓవర్లలో నాలుగు వికెట్లు తేడాతో ఛేదించింది. దీనితో 2023 వన్డేప్రపంచకప్ ఫైనల్ ఓటమికి ఆసీస్‌పై భారత్ తనప్రతీకారం తీర్చుకున్నట్లయింది. విరాట్‌కోహ్లీ 98 బంతుల్లో ఐదుఫోర్లతో 84 రుగులుచేసి జట్టు విజయంలో కీలకంగాకొనసాగాడు. శ్రేయస్ అయ్యర్ 62 బంతుల్లో మూడు ఫోర్లు 45 పరుగులుచేస్తే కెఎల్‌రాహుల్ 34 బంతుల్లో రెండుఫోర్లు రెండు సిక్స్‌లతో 42 పరుగులు, హార్ధిక్ పాండ్య 24 బంతుల్లో ఫోర్, మూడు సిక్స్‌లతో 28 పరుగులుచేసాడు. రోహిత్‌వర్మ 29 బంతుల్లో మూడుఫోర్లు ఒక సిక్స్‌తో 28 పరుగులుచేస్తే అక్షర్‌పటేల్ 30 బంతుల్లో ఒకఫోర్ ఒకసిక్స్‌తో 30 బంతుల్లో ఒకఫోర్ ఒకసిక్స్‌తో 27 పరుగులతో పర్వాలేదనిపించాడు. శుభ్‌మన్‌గిల్ 8 పరుగులకే వెనక్కితిరిగాడు. ఆసీస్ బౌలర్లలో ఆడమ్ జంపా రెండు, బెన్ ద్వార్షుయిస్, నాథన్ ఎల్లిస్, కూపర్ కనోలి ఒక్కో వికెట్‌తీసారు. 9వ తేదీ ఫైనల్‌మ్యాచ్ దుబాయిల్జరుగుతుంది. బుధవారం దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్‌మధ్య జరిగే సెమీఫైనల్2లో విజేతగా నిలిచినజట్టు తుదిపోరులోభారత్‌తో తలపడుతుంది. కోహ్లీని ప్లేయర్ ఆఫ్‌దిమ్యాచ్‌గా ఎంపికయ్యాడు. ఇక ఆసీస్ బ్యాటర్లలో కెప్టెన్ స్టీవ్‌స్మిత్ 96 బంతుల్లో నాలుగుఫోర్లుఒక సిక్స్‌తో 73 పరుగులుచేసాడు. అలెక్స్‌కేరీ 57 బంతుల్లో 8ఫోర్లు ఒకసిక్స్‌తో 61 పరుగులుచేసి అర్ధసెంచరీలుచేసారు. ఓపెనర్ ట్రావిస్ హెడ్ 33 బంతుల్లో ఐదుఫోర్లు, రెండుసిక్స్‌లతో 39, మార్నస్ లబుషేన్ 29, బెన్ ద్వార్షుయిస్ 19, జోష్ ఇంగ్లీస్ 11, నాథన్ ఎల్లిస్ 10, మ్యాక్స్‌వెల్ ఏడు పరుగులుచేసాడు. భారత బౌలర్లలో మహ్మద్‌షమీ మూడు, రవీంద్ర జడేజా రెండు వరుణ్‌చక్రవరినత రెండు, లక్షర్‌పటేల్ హార్దిక్ పాండ్య ఒక్కో వికెట్ తీసారు.

## బకాయిలు చెల్లించండి

>> బియ్యానికి సంబంధించిన బకాయిలు రూ.79.09 కోట్లు వెంటనే విడుదల చేయాలని కేంద్ర మంత్రిని వారు కోరారు. సీఎంఆర్ (కస్టమ్ మిల్లింగ్ రైస్) గడువును నెల నెల రోజులు కాకుండా కనీసం నాలుగు నెలలు పొడిగించాలని, అప్పుడే సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తవని కేంద్ర మంత్రి జోషికి తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రానికి పీఎం కుసుమ్ కింద గతంలో ఇచ్చిన 4 వేల మెగావాట్ల సోలార్ విద్యుదుత్పత్తికి అనుమతులను పునరుద్ధరించాలని కేంద్ర పునరుత్పాదక ఇంధన వనరుల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. తెలంగాణకు గతంలో నాలుగు వేల మెగావాట్లకు అనుమతులు ఇచ్చిన కేంద్రం తర్వాత దానిని వెయ్యి మెగావాట్లకు కుదించిందని కేంద్ర మంత్రి దృష్టికి సీఎం తీసుకెళ్లారు. పౌరసరఫరాల శాఖ బకాయిల విడుదల, 4వేల మెగావాట్ల మంజూరు పునరుద్ధరణ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చేసిన విజ్ఞప్తులకు కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారు. సమావేశంలో ముఖ్యమంత్రి కార్యాలయ కార్యదర్శి మాణిక్‌రాజ్, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ డి.ఎస్.చౌహాన్, తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్ పాల్గొన్నారు.

## నేటి నుంచి ఇంటర్ పరీక్షలు

>> అధికారులు తెలిపారు. నేటి(బుధవారం) నుంచి ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు ప్రారంభం కానుండగా.. పేటిటి(గురువారం) నుంచి సెకండియర్ పరీక్షలు మొదలవుతాయి. ఇంటర్ వార్షిక పరీక్షల కోసం రాష్ట్రంలో 1532 కేంద్రాలను ఏర్పాటు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 9,96,971 మంది విద్యార్థులు హాజరు కానున్నారు. వారిలో 4,88,448 మంది మొదటి సంవత్సరం విద్యార్థులు ఉండగా.. 5,08,523 మంది ద్వితీయ సంవత్సరం విద్యార్థులున్నారు. 861 ప్రైవేటు జూనియర్ కాలేజీల్లో.. 642 ప్రభుత్వ, రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీల్లో, మరో 29 కేంద్రాలను స్కూల్స్ ఇతర వాటిల్లో ఏర్పాటు చేశారు. పరీక్షలకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా ఆర్టీసి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయనుంది. పరీక్షా కేంద్రాల దగ్గర 144 సెక్షన్‌ను కొనసాగించనున్నారు. అలాగే వేసవి కాలం కావడంతో ప్రతి పరీక్షా కేంద్రంలో ప్రథమ చికిత్స కిట్స్‌ను వైద్య, ఆరోగ్య శాఖ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకున్నారు.

## ట్రంప్‌కు దీటుగా చైనా, మెక్సికో, కెనడా సుంకాలు వడ్డన

**వాషింగ్టన్ డిసి, మార్చి 4:** అధ్యక్షుడుగా రెండోసారి పాలనపగ్గాలు చేపట్టినవెంటనే మెక్సికో, కెనడా చైనాలపై సుంకాలు విధించిన అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్‌కు ధీటుగా ఈమూడు దేశాలు కూడా స్పందించాయి. ట్రంప్‌కు ధీటుగా సుంకాలను ప్రకటించాయి. కెనడా అమెరికానుంచి వచ్చే దిగుమతులపై మంగళవారంనుంచి సుంకాల నుప్రారంబిస్తోంది. కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో తాముకూడా అమెరికా దిగుమతులపై సుంకాలు పెంచుతున్నట్లుప్రకటించారు. చైనా కూడా అమెరికా వ్యవసాయరంగంపై ఫోకస్ పెంచింది. ఆహార ఉత్పత్తులపై సుంకాలు పెంచింది. చైనా అధీనంలోని గ్లోబల్‌టైమ్స్ పత్రిక ఈ సుంకాలపై వార్తకథనాలనుపతాకశీర్షికలతో ప్రచురించింది. మెక్సికో అధ్యక్షురాలు క్లాడియా షీన్‌బామ్ కూడా ట్రంప్ చర్యలపై ప్రతిస్పందించారు. మాకు ప్లాన్ బి, సి, డిలు కూడా ఉన్నాయన్నారు. కెనడా 25శాతంసుంకాలను ప్రకటించింది. అమెరికా పెంచిన సుంకాలకారణంగా అమెరికన్లు ఇపుడు కిరాణాగ్యాస్ కార్లు కొనుగోళ్లపై మరింత చెల్లించుకోవాలి. అంతేకాకుండా వేలాదిగా ఉద్యోగాలుకూడా పోతాయని ట్రూడో అన్నారు. వాణిజ్యబంధాన్ని ఈసుంకాలు దెబ్బతీస్తున్నాయన్నారు. 155 బిలియన్ డాలర్లమేర 25శాతంచొప్పున సుంకాలు విధిస్తున్నట్లు తెలిపారు. 30 బిలియన్ కెనడా డాలర్లతోమంగళవారం అర్ధరాత్రినుంచి సుంకాలుప్రారంభిస్తామన్నారు. చైనా కూడా అమెరికా సుంకాలక ధీటుగా స్పందించింది. 10 నుంచి 15శాతం దిగుమతి సుంకాలుపెంచింది. అమెరికా వ్యవసాయ ఆహార ఉత్పత్తులపైనే ఈ పెంపు ప్రకటించింది. ఈచర్యలేకాకుండా 25కిపైగా అమెరికా సంస్థలను ఎగుమతులు, పెట్టుబడుల ఆంక్షల చట్రంలో బిగించింది. అమెరికా చికెన్, గోధుమ అట్టా, కార్న్, పత్తి, వంటి వాటిపై 15శాతం అమెరికాసోయాబీన్స్, సోర్‌గమ్, పోర్క్, బీఫ్, అక్వాటిక్ ఉత్పత్తులపై పదిశాతం పెంచుతుందని చైనా ఆర్థికశాఖప్రకటించింది. ఇక మెక్సికో కూడా సుంకాలనుప్రకటించింది. అధ్యక్షురాలు క్లాడియా షీన్‌బామ్ యాంటీ డ్రగ్ కార్యాచరణను పెంచింది.

# రేపు కేబినెట్ భేటీ

## బిసి రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణపై కీలక నిర్ణయం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి4:** తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి అధ్యక్షతన ఈ నెల 6న రాష్ట్ర మంత్రివర్గ సమావేశం జరగనుంది. సచివాలయంలో మధ్యాహ్నం 2 గంటలకు మంత్రివర్గం సమావేశం నిర్వహించనున్నారు. బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణపై కీలక నిర్ణయాలు తీసుకోనున్నారు. రెండో దశ సమగ్ర కులగణనకు మంత్రిమండలి ఆమోదించనుందని సమాచారం. బీసీలకు విద్య, ఉద్యోగ, రాజకీయాల్లో 42శాతం రిజర్వేషన్లు ఇచ్చే అంశంపై చర్చించి నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. జస్టిస్ షమీమ్ అక్తర్ కమిషన్ సిఫార్సుల్లో మూడింటిని ఇప్పటికే ఆమోదించిన కేబినెట్.. ఆ తర్వాత వచ్చిన అభ్యంతరాలను పరిశీలించి చర్చించనుంది. ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కోసం బిల్లుపై చర్చించే అవకాశం ఉంది. బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణపై ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు జరపాలా, బడ్జెట్ సెషన్‌లోనే బిల్లులు ప్రవేశపెట్టాలా అనే విషయంపై కేబినెట్‌లో స్పష్టత రానుంది. వీటితో పాటు ఇటీవల ముఖ్యమంత్రి ఢిల్లీలో ప్రధానితో సమావేశం, ఏపీతో నీటి వివాదంపై అనుసరించాల్సిన వ్యూహం కూడా చర్చకు వచ్చే అవకాశం ఉంది.

అదే విధంగా ఈనెల 8వ తేదీన మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళలకు లబ్ధి చేకూరేలా మరిన్ని కొత్త పథకాలు తీసుకు రానున్నట్టు గా తెలిసింది. ఈ నేపథ్యంలోనే ఆయా పథకాలపై కూడా ఈ భేటీలో చర్చించనున్నట్టుగా సమాచారం.

## రాష్ట్ర ప్రభుత్వానికి 'సుప్రీం' నోటీసు

>> ముగిసే దాకా..? అని ప్రశ్నించారు. ప్రజాస్వామ్య విధానాలు ఏం కావాలి..? ఎంత సమయం కావాలో చెప్పండి. ఆపరేషన్ సక్సెస్, పేషంట్ డెడ్ అనే తీరు సరికాదు అని మండిపడ్డారు. బీఆర్ఎస్ తరపున సీనియర్ న్యాయవాది ఎ. సుందరం వాదించారు. ఎమ్మెల్యేల ఫిరాయింపులపై స్పీకర్‌కు ఫిర్యాదు చేశామన్నారు. ఆ తర్వాత హైకోర్టులో విచారణ జరిగింది. సింగిల్ బెంచ్ ఇచ్చిన జడ్జిమెంట్‌ను డివిజన్ బెంచ్ రివర్స్ చేసింది. ఇప్పటికి ఏడాది పూర్తయింది. కావాలని ఆలస్యం చేస్తున్నారు అని సుందరం పేర్కొన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 05-03-2025, బుధవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఫాల్గుణమాసం, ఉత్తరాయణం,
శిశిర ఋతువు, శుక్లపక్షం,
శుక్ల షష్ఠి మ.12.52
కృత్తిక రా.1.07
వర్జ్యం మ.1.52-3.22
దు.మ.12.04-12.51
శుభసమయం : ఉ.6.00-7.00, సా.4.30-5.30
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం :** ఆర్థిక ఇబ్బందులు ఎదురైన పట్టుదలతో అధిగమిస్తారు. ఊహించని సంఘటనలు ఖరుగుతాయి.

**వృషభం :** అనుకోని ప్రయాణాలలో తొందరపాటు వద్దు. సోదరులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారించు కొంటారు.

**మిథునం:** ముఖ్యమైన పనులలో ఆటంకాలు ఎదురైన నిదానంగా పూర్తి చేస్తారు దైవదర్శనాలు.

**కర్కాటకం:** బంధువుల నుండి కీలక సమాచారం అందుకొంటారు. కొత్త వస్తువులు, వస్త్రాలు కొనుగోలు చేస్తారు.

**సింహం:** దూర ప్రాంతాల నుండి శుభవార్తలు అందుకొంటారు. సేవ కార్యక్రమాలలో పాల్గొంటారు.

**కన్య :** సోదరుల నుండి ధన లాభం పొందుతారు. సంఘంలో గౌరవం పొందుతారు. తీర్థయాత్రలు.

**తుల :** దూరపు బంధువుల నుండి వచ్చిన వార్త చాలా సంతోషం కలుగుతుంది. వాహనసౌఖ్యం.

**వృశ్చికం:** కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం. ఆకస్మిక ధనలాభం పొందుతారు.

**ధనుస్సు:** ఆరోగ్యం పట్ల మెలుకువ చాలా అవసరం, వృత్తి, వ్యాపారాలలో మార్పులు వుంటాయి.

**మకరం:** ఆర్థిక ఇబ్బందులు ఎదురై చికాకులు పెడతాయి. ఇంటాబయటా అనుకూలం.

**కుంభం:** ఉద్యోగాలలో బాధ్యతలు పెరిగినా సమర్థవంతంగా నిర్వహిస్తారు. రుణాలు కొంత వరకు తీరుస్తారు.

**మీనం :** మీ కుటుంబ సభ్యుల మధ్య వివాదాలు ఏర్పడిన సమీర్థ వంతంగా పరిష్కరించుకుంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# మహిళలకు అంతర్జాతీయ దినోత్సవ కానుక

## స్వయం సహాయక బృందాలకు ఆర్‌టిసి అద్దెబస్సులు

### తొలి విడతలో 150 బస్సులు

**హైదరాబాద్, మార్చి 4 ,ప్రభాతవార్త :**మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ఇప్పటికే వారికి అనేక పథకాల్లో అవకాశం కల్పించిన ప్రభుత్వం మరో నూతన పథకాన్ని ప్రకటించింది. ఇప్పటికే 17 రకాల పథకాలను అందించి మహిళలను ప్రోత్సహించిన సంగతి తెలిసిందే.అంతటితో ఆగకుండా ప్రభుత్వం మహిళలకు ఈ నెల 8న జరగనున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని వారికి అద్దెబస్సులను కేటాయిస్తూ ప్రభుత్వం ఈ మేరకు జీవో జారీ చేసింది.మొదటి విడతలో 150 మండల సమాఖ్యలకు( స్వయం సహాయక సంఘాలు)150 ఆర్టీసీ అద్దె బస్సులను కేటాయించగా మరో విడుతలో మిగిలిన మండలాలకు 450 అద్దెబస్సులను కేటాయించనుంది.ఈ ఆర్టీసీ అద్దె బస్సులుప్రతి నెల ఒక్కో బస్సుకు అద్దె రూ.77, 220 చెల్లించ నున్న ఆర్టీసీబస్సుల కొనుగోలు కోసం మహిళా సంఘాలకు ప్రభుత్వం బ్యాంకు గ్యారంటీ ఇవ్వనుంది.దేశంలోనే తొలిసారిగా మహిళా సంఘాలకు ఆర్టీసీ అద్దెబస్సులను ఇచ్చిన ఘనత రాష్ట్రానికి దక్కనుంది.ఒక్కో బస్సు విలువ రూ.36 లక్షలు.స్వయం సహాయక సంఘాలు మొదటి విడతలో ఉమ్మడి మహబూబ్‌నగర్, ఖమ్మం, వరంగల్, కరీంనగర్ జిల్లాల మహిళా సమాఖ్యలకు ప్రభుత్వం అవకాశం కల్పించింది.ఈ నాలుగు ఉమ్మడి జిల్లాల పరిధిలో ఆర్థికంగా పరిపుష్టిగా ఉన్న 150 మండల సమాఖ్యను ప్రభుత్వం ఎంపిక చేసింది. మహిళలకు ఆర్‌టిసి అద్దెబస్సులు పథకాన్ని అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మార్చ్ 8 న పరేడ్ గ్రౌండ్ వేదికగా 50 బస్సులను సీఎం రేవంత్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించనున్నారు.ఈ కార్యక్రమంలో సిఎంతో పాటు డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్ ఇతర ఉన్నతాధికారులు పాల్గొననున్నారు.

# పరపతి సహకార సంఘం పేరిట అమాయకులకు రూ.70కోట్ల టోకరా

## సిఐడికి చిక్కిన నలుగురు కేటుగాళ్లు

**హైదరాబాద్, మార్చి 4, ప్రభాతవార్త:** రంగారెడ్డిజిల్లా శంకర్‌పల్లిలో నాలుగేళ్ల క్రితం పరపతి సహకార సంఘం పేరిట వెలుగుచూసిన గోల్‌మాల్ వ్యవహారంలో నలుగురు కేడీలు ఎట్టకేలకు సిఐడికి చిక్కారు. దీనికి సంబంధించిన వివరాలను సిఐడి డిజి శిఖా గోయల్ మం గళవారం మీడియాకు వెల్లడించారు. శంకర్‌పల్లిలో 2021లో శంకర్‌పల్లి వీరభద్రయ్య పరపతి సహకార సంఘం పేరిట ఓ చిట్‌ఫండ్ కంపెనీని చవ్వ కుమార్ కుటుంబం స్థాపించింది. చిన్న తరహా చీటీలతో పాటు కొంత ఎక్కువ మొత్తం చీటీలను కూడా నిర్వహించి స్థానికుల అభిమా నాన్ని ఈ కంపెనీ చూరగొంది. ఇదే సమయంలో అధికవడ్డీ ఆశచూపి స్థానికులు 1300మంది నుంచి 70 కోట్ల రూపాయలను వసూలు చేసి 2022లో బోర్డు తిప్పేసింది. దీనిపై బాధితులు శంకర్‌పల్లి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసిన పోలీసులు విచా రణ చేబట్టారు. అనంతరం ఈ కేసును సిఐడికి బదలాయించారు. కాగా అమాయకులను ముంచిన శంకర్‌పల్లి వీరభద్రయ్య పరపతి సహకార సంఘం నిర్వాహకులు పరారీలో వుండగా వీరిలో నలుగురిని మంగళ వారం సిఐడి అధికారులు అరెస్టు చేశారు. ఇందులో రంగారెడ్డి జిల్లా మోమిన్‌పేట్‌కు చెందిన చవ్వ కుమార్ (50) (ఇతను కొంతకాలం శం కర్‌పల్లిలో వుండి ఈ గోల్‌మాల్ కంపెనీ వ్యవహారాలు చూశాడు. అనం తరం అక్కడి నుంచి ఉడాయించి సైదాబాద్ రెడ్డి కాలనీకి మకాం మార్చా డు)తో పాటు ఇతని బంధువు ప్రైవేటు ఉద్యోగి రామాంతపూర్‌కు చెం దిన చవ్వ యాదగిరి (62), మరో బంధువు సైదాబాద్‌కు చెందిన చవ్వ ఈస్వారి (60), ఇంకో బంధువు శంకర్‌పల్లి నివాసి చవ్వ వెంకటేష్ (58)ను అరెస్టు చేశారు. శంకర్‌పల్లి వీర భద్రయ్య పరపతి సహకార సంఘం బిచాణా ఎత్తేయడానికి, అమాయకుల డబ్బు లు కొల్లగొట్టడానికి ఈ నలుగురు కారణంగా తేలింది. నిందితులను రిమాండుకు తరలించారు. దీనిపై విచారణ సాగుతోంది.

**CORTEVA** agriscience — **NOTICE**

Corteva Agriscience India Private Ltd brings to you an Imported 100% Water Soluble Mixture Fertilizer Grades in the brand names mentioned below in the state of Telangana. All the mentioned grades of Imported 100% Water Soluble Mixture Fertilizer grades are as per FCO notification No. S.O.2900E dated 24th Oct 2015 and its amendment dated 30th Dec 2017 issued by the Department of Agriculture Cooperation and Farmers Welfare, Ministry of Agriculture and Farmers Welfare, Govt. of India, New Delhi.

**Grades:**

1. Harvest More (N:P:K) 10:44:10
2. Harvest More (N:P:K) 11:05:41
3. Harvest More (N:P:K) 10:55:10
4. Harvest More (N:P:K) 05:05:45
5. Harvest More (N:P:K) 19:19:19

**Salient Features of above grades:**

1. Imported 100% Water Soluble Mixture Fertilizer
2. Improves Quality and Yield of the produce.
3. Suitable to use through Drip Irrigation method & Foliar application.

**Available Packings:** 1 Kg, 5 Kg, 10Kg, & 25 Kg.

**Note:** The supply and Sales of above mentioned Imported 100% Water Soluble Mixture Fertilizer grades will commence after 30 days of this advertisement.

**BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL-II**
**1st Floor, Triveni Complex, Abids, At: Hyderabad**

**OA No. 488 OF 2024**

**Summons under sub-section (4) of section 19 of the Act, read with sub-rule (2A) of rule 5 of the Debt Recovery Tribunal (Procedure) Rules, 1993.**

**Between:**
**Bank Of India, Secunderabad Branch ...Applicant**
**And:**
**1. M/s. Yashasvi Restaurant and Bar.**
**2. Sri. Narendar Dommati.**
**3. Sri. Rajender Bodla.**
**4. Sri. Sundeep Bollineni.**
**5. Sri. Raj Kumar Medhi ......DEFENDANTS**

To,

1. **M/s. Yashasvi Restaurant and Bar,** Proprietary concern of **Sri. Narendar Dommati,** H.No.5-2-156/11, Vempet Road, Metpally Town & Mandal, Jagityal district-505325, Rep.by its Proprietor Sri. Narendar Dommati. **....Defendant No.1**
4. **Sri. Sundeep Bollineni, S/o. Sri. Bollineni Narasimha Rao,** Age: 35 years, Occ: Business, Partner of **M/s. The Brew Café Restaurant & Bar,** R/o. Flat No.305, VIP Hills, Ayyappa Society, Madhapur, Hyderabad-500036. And also at: **Sri. Sundeep Bollineni,** #10, Sri Lakshmi Nivas, 7th Main MV Nagar, Ramamurthy Nagar, Bangalore-560016. **...Defendant No.4**
5. **Sri. Raj Kumar Medhi, S/o. Sri Pradip Medhi, Age: 36 years, Occ: Business, Partner of M/s. The Brew Café Restaurant & Bar,** H.No.8-2-603/308/A, Road No.10, Banjara Hills, Hyderabad-500034. And also at: **Sri. Raj Kumar Medhi,** H.No.53, Bakul Path, Jalukbari, Guwahati, Assam State-781014. **....Defendant No.5**

**SUMMONS BY PAPER PUBLICATION**

WHEREAS, **OA/488/2024** was listed before Hon'ble Presiding Officer/Registrar on **28/03/2025.**

WHEREAS this Hon'ble Tribunal is pleased to issue summons/ notice on the said Application under section 19(4) of the Act, (OA) filed against you for recovery of debts of **Rs.24,14,623.71** (application along with copies of documents etc. annexed).

In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under:-

(i) to show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
(ii) to disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;
(iii) you are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties:
(iv) you shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest is created and/ or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
(v) you shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.

You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appear before Registrar on **28/03/2025 at 10:30 A.M.** failing the application shall be heard and decided in your absence.

Given under my hand and the seal of this tribunal on this **21/02/2025.**

**Sd/- Registrar,**
**Debts Recovery Tribunal-II, Hyderabad**

# టాలీవుడ్ నిర్మాత కేదార్ మృతి సహజ మరణంగా తేల్చిన దుబాయ్ పోలీసులు

**హైదరాబాద్, మార్చి 4, ప్రభాతవార్త:** దుబాయ్‌లో ఇటీవల అనుమానాస్పదంగా మరణించిన టాలీవుడ్ నిర్మాత కేదార్ సెలగంశెట్టి ఉదంతంపై మిస్టరీ వీడింది. కేదర్ ది సహజ మరణమేనని దుబాయ్ పోలీసులు తేల్చారు. ఇదే విషయాన్ని దుబాయ్ పోలీసులు కేదార్ సతీమణి వీణా కేదర్‌కు వెల్లడించడంతో పాటు భర్త మృతదేహాన్ని సోమవారం నాడు ఆమెకు అప్పగించారు. ఇన్ని రోజులు దుబాయ్ ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీలో వున్న కేదార్ మృతదేహాన్ని దుబాయ్‌లోని భారత రాయబార కార్యాలయ అధికారులతో మాట్లాడిన తరువాత అక్కడి పోలీసులు వీణకు అప్పగించారు. కాగా కేదార్ మృతదేహానికి ఆయన కుటుంబీకులు అక్కడే అంత్యక్రియలు నిర్వహించారు. కేదార్ మృతదేహాన్ని భారత్‌కు తరలిస్తే లేనిపోని ఇబ్బందులు తలెత్తే వీలుందని, అందుకే దుబాయ్‌లోని ఆయన అంత్య క్రియలు నిర్వహించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

# ఆదిలాబాద్ సిమెంట్స్‌ను అమ్మేస్తున్న బిజెపి

## తెలంగాణ ప్రయోజనాలు ఆ పార్టీకి అక్కరలేదు: కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మార్చి4:** ఆదిలాబాద్‌లోని సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) ఫ్యాక్టరీని తుక్కు కింద తెగనమ్మేందుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం సిద్ధం కావడం దుర్మార్గమని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారాక రామారావు ఆరోపించారు. సీసీఐని పునఃప్రారంభిస్తామని పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో హామీ ఇచ్చి, ఓట్లు దండుకున్న బీజేపీ, ఇప్పుడు ఆ సంస్థను స్క్రాప్ కింద అమ్మాలనుకోవడం ప్రజలను వంచించడమే అని విమర్శించారు. 'బీజేపీ అంటే నమ్మకం కాదు అమ్మకం' అని ఆరోపించారు. సీసీఐ ఫ్యాక్టరీని తిరిగి ప్రారంభించాలని ఉద్యోగులు, కార్మికులు చేస్తున్న నిరసనలు, వారి ఆర్తనాదాలు కేంద్ర ప్రభుత్వానికి వినిపించడం లేదా అని కేటీఆర్ ప్రశ్నించారు. 772 ఎకరాల భూమి, 170 ఎకరాల టౌన్‌షిప్, 48 మిలియన్ టన్నుల లైమ్‌స్టోన్ నిల్వలతో సకల వనరులు కలిగిన ఈ సంస్థను అంగడి సరుకుగా మార్చిన పాపం మోడీ ప్రభుత్వానిదే అని మండిపడ్డారు. పబ్లిక్‌ప్రైవేట్ భాగస్వామ్యం లేదా జాయింట్ వెంచర్ రూపంలో సీసీఐ యూనిట్‌ను తిరిగి తెరిచే విషయాన్ని పరిశీలిస్తామని 2016లో అప్పటి కేంద్ర భారీ పరిశ్రమలు, పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ మంత్రి అనంత్ గీతే ప్రకటించారని కేటీఆర్ గుర్తుచేశారు. కాని కేంద్రమంత్రి మాటలు నీటి మీది రాతలుగానే మిగిలాయని విమర్శించారు. ఈ నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం వెనక్కి తీసుకునే వరకు కార్మికులతో కలిసి ఉద్యమిస్తామని, సంస్థ పరిరక్షణ కోసం పోరాడతామని కేటీఆర్ ప్రకటించారు.

# టీచర్ల గొంతుకనై పనిచేస్తా

## నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి

**హైదరాబాద్, మార్చి 4, ప్రభాతవార్తః** రాష్ట్రంలోని ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని నల్గొండ-వరంగల్-ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపొందిన పింగిలి శ్రీపాల్ రెడ్డి స్పష్టం చేశారు. శాసనమండలిలో టీచర్ల గొంతుకనై పనిచేస్తానని తెలిపారు. తనపై విశ్వాసంతో విజయానికి కృషి చేసిన ఉపాధ్యాయులు, కలిసి పనిచేసిన మిత్రులకు ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి కృతజతలు తెలిపారు. ఇది అందరి విజయంగా భావిస్తున్నట్టు చెప్పారు. తనకు వచ్చిన అవకాశాన్ని ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం వినియోగిస్తానన్నారు. ప్రతీ ఉపాధ్యాయుడు తమ సమస్యలను ఏ సమయంలోనైనా తన దృష్టికి తీసుకురావచ్చని.. ఎళ్ల వేళలా అందుబాటులో ఉంటానని స్పష్టం చేశారు. తన నియోజకవర్గం పరిధిలోని అన్ని ప్రాంతాల్లో ఎప్పటికప్పుడు ఉపాధ్యాయులను కలిసే ప్రయత్నం చేస్తానని తెలిపారు. తనకున్న అనుభవాన్ని తెలంగాణ రాష్ట్ర విద్యాభివృద్ధికి వినియోగిస్తానన్నారు. ప్రపంచవ్యాప్తంగా వస్తున్న మార్పులకు అనుగుణంగా రాష్ట్ర విద్యా వ్యవస్థలోనూ సరికొత్త మార్పులు తెచ్చేందుకు కృషి చేస్తానన్నారు. తన విజయానికి కృషి చేసిన ప్రతీ ఒక్కరినీ స్వయంగా త్వరలోనే కలుస్తానని చెప్పారు. పీఆర్‌టీయూటీఎస్ నాయకుడిగా ఇంతకాలం ఉపాధ్యాయులతో మమేకమయ్యానని, ఇక ముందు కూడా విద్యారంగ నిపుణులు, టీచర్లు, మేథావుల అభిప్రాయాలను చట్టసభలకు విన్పిం చేందుకు ప్రయత్నిస్తానని టీచర్ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి తెలిపారు.

# రష్యాపై ఆంక్షలు ఎత్తివేత దిశగా అమెరికా



**వాషింగ్టన్, మార్చి 4:** రష్యా ఉక్రెయిన్‌యుద్ధంలో ముందునుంచీ రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్‌కు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ మద్దతుగా నిలుస్తున్న సంగతి తెలిసిందే. అధ్యక్షబాధ్యతలుచేపట్టిన ట్రంప్ రష్యాపై ఇపుడు మరింత ప్రేమకురిపిస్తున్నారు. యుద్ధం ముగింపు మాత్రమే కాకుండామాస్కోతో సంబంధాలను మరింత బలపరుచుకోవాలని ఆశిస్తున్నారు. రష్యాపై ఆంక్షలను ఎత్తివేసేందుకు ఆయన సిద్ధమయ్యారు. ఈమేరకు అంతర్జాతీయ మీడియాలో కూడా కథనాలు వెల్లువలా వచ్చాయి. ఉక్రెయిన్‌తోయుద్ధం నేపథ్యంలో ప్రపంచ దేశాలు రష్యాపై పలు ఆంక్షలు విదించిన విషయం తెలిసిందే. తాజాగా ఆ ఆంక్షలను తొల గించాలని ట్రంప్ యోచిస్తున్నారు. రష్యాకు చెందిన కొన్ని సంస్థలు వ్యక్తు లకు ఉపశమనం కల్పించేదిశగా ట్రంప్‌సర్కారు చర్యలుచేపట్టింది. ఇందుక సంబంధించిన ముసాయిదా జాబితానురూ పొందించాలని విదేశీ వ్యవహారాలు ట్రెజరీ మంత్రిత్వ శాఖలను శ్వేతసౌధం ఆదేశించినట్లు ఆంగ్ల మీడియా ప్రసారాలుచేసింది. రష్యన్‌ప్రతినిదులతో అమెరికా అధికారులు చర్చలుజరిపేందుకు సన్నాహకాలుచేస్తున్నట్లు సమాచారం.

# మద్దతు ధరలకు పంటల కొనుగోలు


## వ్యవసాయ శాఖ వెల్లడి

**హైదరాబాద్, మార్చి 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రైతు పండించిన పంటలను మద్దతు ధరకు కొనుగోలు చేసినట్లు వ్యవసాయ శాఖ వెల్లడించింది. ఇందులో భాగంగా ఇప్పటికే ప్రొద్దు తిరుగుడు సేకరణ మార్క్ఫెడ్ ఆధ్వర్యంలో 21 చోట్ల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ఐదు చోట్ల ప్రారంభించినట్లు తెలిపింది. ఈ మేరకు వ్యవసాయ శాఖ ఒక ప్రకటనలో వీటి వివరాలు వెల్లడించింది. పంట కోతల ప్రకారం మిగతా సెంటర్ల కూడా ప్రారంభిస్తామని, పొద్దు తిరుగుడు పండించిన రైతులు మార్కెట్ ప్రమాణాలకు తగ్గట్టుగా కొనుగోలు కేంద్రాల్లో రైతులు మద్దతు దర పొందాలని కోరింది.

అలాగే కంది పంటకు సంబంధించి మద్దతు ధర రూ.7550 ఇచ్చి 4,625.10 టన్నులు సేకరించింది. సోయాబీన్ రూ.4892 మద్దతు ప్రకటించి, ఇప్పటివరకు 8,111.72 టన్నులు కొనుగోలు చేసింది. పొద్దు తిరుగుడు విషయానికి వస్తే గత ఏడాదిలో రూ.6760 మద్దతు ప్రకటించి 8,775 టన్నులు సేకరించగా, ఈ ఏడాది రూ.7280 ధర ప్రక టించి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వ్యవసాయ శాఖ వెల్లడించింది.







వార్త

మాటకు మాట ప్రతీకారం కాదు
మౌనమే దానికి సమాధానం.
-ప్లినీ

# శీఘ్రమేవ సంతాన ప్రాప్తిరస్తు!

'కలలు కనండి, వాటిని నిజం చేసుకోండి' అన్న మాజీ రాష్ట్రపతి ఎపిజె అబ్దుల్‌కలాం ప్రసంగం విద్యార్థిలోకానికి మంచి సందేశమిస్తుంది. ఇలాంటి స్ఫూర్తిదాయక ప్రసంగాలు, ప్రవచనాలు ఎన్నివిన్నా అఖిలలోక జగత్తు తన్మయత్వంతో విని ఆనందిస్తుంది. ఆ మధ్య ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా ఎక్కడో ఉన్న చైనా బాటలో పిల్లల్ని కనమంటూ ప్రసంగం ఎత్తుకునేసరికి అఖిలాంధ్ర ప్రజానీకం విస్మయం చెందింది. అటుపై మొన్నీ మధ్య ఆర్‌ఎస్‌ఎస్ ప్రధాన కార్యదర్శి మోహన్ భగవత్ కూడా పిల్లల్ని కనాల్సిన ఆవశ్యకత గురించి విశేష స్ఫూర్తి కలిగించే విషయాలను అందించారు. అవన్నీ ఒక ఎత్తయితే దేశకాలమాన పరిస్థితులకు అనుగుణంగా రాజకీయ నాయకులు పలు అంశాలపై 'యూటర్న్'లు తీసుకొని ఆసక్తికర ప్రచారం చేపట్టడమే నేటి విశేషం. 2026లో కేంద్రప్రభుత్వం లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన పనులను చేపట్టనుంది. ఆ కార్యక్రమంలో జనాభా ప్రాతిపదికగా చేపడితే ఆయా రాష్ట్రాల్లో లోక్‌సభ స్థానాల సంఖ్యలు మారిపోతాయి. అదే ఈ అలజడికి ప్రధాన కారణం. కేవలం జనాభా ఆధారంగా నియోజకవర్గాలను పునర్విభజించడం ప్రజాస్వామ్యానికి, సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధమని బిజెపియేతర రాజకీయ పార్టీల అధినేతలు అభిప్రాయపడుతున్నారు. దక్షిణాది రాష్ట్రాలు కుటుంబ నియంత్రణ పాటించగా, ఉత్తరాదిలో జనాభా విస్ఫోటనం నందున జనాభా ప్రాతిపదికను తీసుకుంటే ఉత్తరాదికి లోక్‌సభ నియోజకవర్గాల సంఖ్య పెరుగుతుంది. తమిళనాడులో ప్రస్తుతం 39 ఉండగా 8 స్థానాలు తగ్గుతాయి. అలాగే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లకు నాలుగేసి స్థానాలు తగ్గుతాయని అంచనా వేశారు. తాజాగా దేశంలోని చాలా రాష్ట్రాలు రేపొచ్చే డిలిమిటేషన్ తమతమ రాష్ట్రాల కొంప ముంచుతుందనే ఆలోచనలోకి వచ్చాయి. వారి వాదనలో నిజంలేకపోలేదు. అయినా ఎన్నికలు, నియోజకవర్గాలు, రాజకీయ భవిష్యత్‌ల గురించి ఆలోచనలను విశ్లేషిస్తూ కొన్ని విస్మయం కలిగించే సందేశాలిస్తున్నారు. అంతేకాదు జనాభా ప్రాతిపదికన మాత్రమే నియోజకవర్గాల నిర్ణయం జరిగితే ఉత్తరాదిన లోక్‌సభ స్థానాలు పెరుగుతాయని, దక్షిణాది రాష్ట్రాల లోక్‌సభ నియోజక వర్గాలు తగ్గిపోతాయని, ఒక రాజకీయ విశ్లేషణ మొదలైంది. ఇప్పటికిప్పుడు నవదంపతులు అర్జంట్‌గా పిల్లల్ని కనేస్తే నియోజకవర్గాలు పెరుగుతాయనే రాజకీయ ఆవేదనను తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె.స్టాలిన్ ప్రస్తావించారు. అదేదో ఆదేశం కాదు ఆవేదన మాత్రమే. ఇదే స్టాలిన్ గతంలో ఒకసారి మాట్లాడుతూ కొత్త దంపతులు సంతానం విషయంలో తొందరపడొద్దనీ సమయం తీసుకోవాలని కోరారు. మళ్లీ అదే నీటితో నిన్నమొన్నటి నాగపట్నం మీటింగ్‌లో స్టాలిన్ మారిన పరిస్థితుల రీత్యా పెళ్లయిన వెంటనే యువ దంపతులు పిల్లల్ని కనే పనిలో పడాలని, అలా పుట్టిన వారికి ఓ తమిళ నామకరణం చేయాలని సూచించారు. ప్రస్తుత కాలంలో ఏ యువ జంటయినా కొంతకాలం ఎంజాయ్ చేశాక సంతానం గురించి ఆలోచించాలనే ధోరణిలో ఉన్నారు. వివాహానికే తొందర పడటం లేదు. వాళ్లఆలోచనలు మార్చడం ఎవరికీసాధ్యం కాదనే రోజుల్లోకి వచ్చాము. ఒకప్పుడు తమిళనాడు కుటుంబ నియంత్రణ కార్యక్రమాల్లో ముందుండేది. కానీ స్టాలిన్ తాజా పిలుపు కుటుంబ నియంత్రణ కార్యక్రమాలపై ఎలాంటి ప్రభావం చూపిస్తుందోనన్నది భవిష్యత్ లోనే తెలుస్తుంది. ఏమయినా కేంద్రప్రభుత్వ విధానాల రూపకల్పన దారి తప్పినప్పుడు దాని దుష్ఫలితాలు ఎలా ఉంటాయన్నది బేరీజు చేసుకోవాల్సి ఉంటుంది. అవేమీ ఆలోచించకుండా సమయోచిత నిర్ణయాలు తీసుకోవడంలో కేంద్రప్రభుత్వం ఏకపక్ష ధోరణిని అవలంబిస్తే దేశ సామాజిక ప్రయోజనాలు దెబ్బతినే అవకాశముంది. ఏ పెళ్లికయినా వెళ్లి దంపతులు ఆశీర్వచనానికి వచ్చినప్పుడు చెప్పేది 'దీర్ఘసుమంగళీభవ'! అనడం కద్దు. ఈ వచనానికి అర్థం, భార్యాభర్తలిద్దరికీ సుఖసంతోషాలతో ఉండమని దీవెన. కానీ స్టాలిన్ ఈ మధ్య కొళత్తూర్ గ్రామంలో ఓ పెళ్లికెళ్లి వధూవరుల్ని శీఘ్రమేవ సంతాన ప్రాప్తిరస్తు! అని దీవించారు. తమిళనాడు భవిష్యత్ గురించి మాజీ ముఖ్యమంత్రి కరుణానిధి ఎంత ఆరాటపడ్డారో అంతే స్థాయిలో స్టాలిన్ కూడా ఆరాటపడ్తున్నారు. అందుకే కేంద్రంతో తలపడుతున్నారు. ఈ నేపథ్యంలోనే స్టాలిన్ అఖిలపక్ష సమావేశానికి పిలుపునిచ్చారు. ఆ రాష్ట్రంలోని ఎన్నికల సంఘం గుర్తింపు పొందిన 40రాజకీయ పార్టీలకు ఆహ్వానాలు పంపారు. దక్షిణాది రాష్ట్రాలు ఆర్థికవృద్ధి, మానవ అభివృద్ధి సూచికలు జనాభా నియంత్రణ వంటి అన్ని అంశాలలోనూ ఉత్తరాదికన్నా గణనీయమైన మెరుగైన పనితీరు కనబరిచాయని బిజెపియేతర రాష్ట్రాల వాదన. జనాభా కంటే ఆయా ప్రాంతాల నుంచి వస్తున్న ఆర్థిక సహకారాన్ని దృష్టిలో పెట్టుకుని నియోజకవర్గాల విభజన చేపట్టడం అవసరమని వారు అభిప్రాయపడుతున్నారు. దేశ ఆర్థిక వ్యవస్థకు దక్షిణాది రాష్ట్రాల దన్ను ఎక్కువగా ఉన్నందున అందిస్తున్నందున నియోజకవర్గాలు తగ్గనీయ రాదని కోరుతున్నారు. దక్షిణాది ప్రాంతాల రాజకీయ ప్రాతినిధ్యం ఏ విధంగానూ తగ్గదని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా స్పష్టంచేసినా, నమ్మేపరిస్థితి కానరావడం లేదు. అందుకే దక్షిణాది రాజకీయవేత్తలకు సందేహాలున్నాయి. కాగా నియోజకవర్గాల సంఖ్య పెరగడం కోసం ఉన్నట్టుండి జనాభాను పెంచుకోవాలన్న స్టాలిన్ పిలుపును మిగతా రాష్ట్రాలు అనుసరించకపోవడం విశేషం. జనాభా సంఖ్యను పెంచడమే తరుణోపాయమనే ప్రతిపాదన ఎవరికీ రుచించడం లేదు. ఆలోచించాల్సిన విషయం.

నిస్వార్థత ఎంత అధికంగా ఉంటుందో, విజయం అంత అధికంగా లభిస్తుంది.



బెర్నార్డ్ షా

ప్రతి ఒక్కరికీ తనని గురించి బహుకొద్దిగా మాత్రమే తెలుస్తుంది. మనిషికి తనని తాను తెలుసుకోవడం చాలా కష్టమైన పని.



సిసిరో

# ప్రజావాక్కు



## రాజ్యాధినేతలు పట్టుదల వీడాలి

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీతో రష్యా,ఉక్రెయిన్ మధ్య యుద్ధ నివారణ నిమిత్తం జరిగిన శాంతి చర్చలు చాలా వాడిగావేడిగా మాటల యుద్ధం జరిగింది. నువ్వెంత అంటే నువ్వెంత అనే స్థితికి మర్యాదాలు దిగజారాయి. ట్రంప్ అనేక రకాలుగా జెలెన్‌స్కీని భయపెట్టాలని చూసినా ఈయన లొంగలేదు సరికదా గట్టిగానే మాట్లాడడం జరిగింది. నీవల్ల మూడవ ప్రపంచయుద్ధం రానున్నదన్నా జెలెన్‌స్కీ ఏమాత్రం తొణకలేదు. ఇదివరలా ప్రపంచ యుద్ధానికి ఎవరూ సిద్ధంగా లేరు. ఈసంభాషణలను అమెరికాలోని డిమోక్రటిక్ పార్టీయే కాకుండా మొత్తం యూరోపియన్ దేశాలన్నీ ట్రంప్‌ను తప్పుపట్టడం జరిగింది. మరొకసారి ఇటువంటిసంధి చర్చలు భారత ప్రధాని నరేంద్రమోడీసమక్షంలో ఇండియాలో జరగాలి. రెండు యుద్ధరాజ్యాధినేతలు వారి పట్టుదలలను తగ్గించుకోవాలి. స్నేహబంధాలను పెంచుకోవాలి.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

## సీజన్ టిక్కెట్లు ఇవ్వాలి

తెలంగాణ రాష్ట్రంలో బస్సులలో ప్రయాణం చేయాలంటే చంటి పిల్లలు వృద్ధులు, వికలాంగులు చాలా ఇబ్బందులు పడవలసిన పరిస్థితి ఉంటుంది. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం రాష్ట్ర ప్రభుత్వం కల్పించడంతో ప్రతి బస్సులోప్రయాణికులలో మహిళల ప్రయాణికుల సంఖ్యతో బస్సులు కిక్కిరిసిపోతున్నాయి. వికలాంగుల సీట్లను కూడా వారికి ఇవ్వడం లేదు. తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ శాఖ వారు వికలాంగులకు కూడా ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించాలి.ప్రతి బస్టాండ్‌లో సెక్యూరిటీ గార్డ్‌తో వికలాంగులను, వృద్ధులను, పసి పిల్లలను, మహిళలను క్యూలైన్‌లో బస్సులలో ఎక్కించవలసినపరిస్థితి వస్తుంది.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, నెక్కొండ, వరంగల్ జిల్లా

## ఆత్మపరిశీలనే మార్గం

ఫాంహౌజ్ నుండి పరిపాలన చేయడం, కుటుంబ పరిపాలననుప్రోత్సహించడం,ప్రతిపక్షాలను బూతులు తిట్టడం, అవినీతిని అరికట్టలేకపోవడం,1000ఎకరాలున్న భూస్వాములకు రైతు బంధు ఇచ్చి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడం, సంక్షేమ పథకాలు తాయిలాలుగా ఇస్తే ప్రజలు ఓట్లువేస్తారని భావించడంతోనేఅధికారాన్ని కోల్పోయాడు.

- పుట్లూరి రాంనర్సింహా రెడ్డి, తిరుమలగిరి సాగర్

## పెండింగు స్కాలర్ షిప్‌లు చెల్లించాలి

రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న ఇంటర్మీడియట్, డిగ్రీ, పీజీ స్కాలర్ షిప్‌లను వెంటనే విడుదలచేయాలి. ప్రైవేటు యాజమాన్యాలు కాలేజీ ఫీజు మొత్తం చెల్లిస్తేనే సర్టిఫికేట్‌లు ఇస్తామని అంటున్నారు.దీంతో ఉన్నతచదువులకు వెళ్లడానికి ఇబ్బందులు పడుతున్నారు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ విద్యార్థులు. కావున వీటిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం వెంటనే పెండింగ్ స్కాలర్ షిప్ రిలీజ్ చేస్తే ప్రైవేటు విద్యాసంస్థలకు కూడా ఆర్థిక ఇబ్బందులు తొలగుతాయి విద్య వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి వీలు ఉంటుంది. కాబట్టి వీలైనంత త్వరగా స్కాలర్ షిప్‌లు చెల్లించాల్సిన బాధ్యత ప్రభుత్వం పైనే ఉంది.

-మిద్దె సురేష్, నాగర్ కర్నూల్ జిల్లా

## బస్సులు నడపాలి

పలు గ్రామాలను అనుసంధానం చేస్తూ పట్టణాలకు బస్సులు నడపాలి. పలు గ్రామాలకు చాలా తక్కువ సంఖ్యలో బస్సులు నడుస్తున్నాయి. ఇలాంటి గ్రామాలకు దగ్గరలో ఉన్న గ్రామాలను అనుసంధానం చేస్తూ, పట్టణాలకు బస్సులు నడపాలి. ఇలా చేయడం వల్ల చాలా మంది సామాన్య ప్రజలకు ప్రజారవాణా సుగమం అవుతుంది. ఆర్టీసి వారు ప్రజల సౌకర్యార్థం బస్సుల సంఖ్యను పెంచాలి. ఉదయం, సాయంత్రం వేళలో మరిన్ని బస్సులు నడుపుటకు చర్యలు తీసుకుంటే చాలా బాగుగా ఉంటుంది. ఆర్టీసీవారు ఆ దిశగా చర్యలు తీసుకోవాలి.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

## కల్తీమయం

నేడు ఏది చూసినా కల్తీమయమే. శీతల పానీయాలు, పచ్చళ్లు, పాలు, నీళ్లు, నెయ్యి,నూనెలు, సౌందర్య ఉత్పత్తులు, సుగంధ ద్రవ్యాలు,మిఠాయిలు,ఆహారపదార్థాలు, అన్నిటిలోను కల్తీయే. ముఖ్యంగా మనం తినే వివిధ పదార్థాలలో కల్తీ బాగా జరుగుతుంది. అధిక లాభాలకు ఆశపడి ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించే రసాయనాలు, నాసిరకం వస్తువులు కలిపి కొందరు వ్యాపారులు జేబులు నింపుకుంటున్నారు. కొన్నిచోట్ల తక్కువ ధరకే టిఫిన్లు, ఆహారం లభిస్తుండడంతో వాటిని తిని ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారు. కొన్ని పేరున్న హోటళ్లు, రెస్టారెంట్‌లు సైతం ఆహారం కల్తీ చేస్తుండడం శోచనీయం. కాబట్టి ప్రజలు కల్తీ బారినపడకుండా జాగురూకతతో ఉండాలి. కల్తీని నివారించడం ఒక్కరి వల్లనే కాదు అందరి వల్ల అది సాధ్యం.

-కె.రామారావు, నల్గొండ జిల్లా

మనవి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్


(e-mail: editpage@vaartha.com)

# డబ్ల్యుహెచ్‌ఒపై అమెరికా నిధుల ప్రభావం

**ఆధునిక డిజిటల్ యుగంలో పెరుగుతున్న మానవతప్పిదాలు, దెబ్బతింటున్న జీవవైవిధ్యాలు, జంతువులతో మనిషికి పెరుగుతున్న అనుబంధాలతో రానున్న రోజుల్లో ప్రమాదకర మహమ్మారులు వచ్చేఅవకాశాలు ఎక్కువగా ఉన్నందున, ప్రపంచ దేశాలు ఒకే వేదిక మీదచేరి ప్రపంచ ఆరోగ్యసమస్యలకు తగు పరిష్కారాలను వెంటవెంటనే కనుగొనడానికి ఏకతాటిమీద నిలబడాల్సి ఉందిపోయి, నేడు అమెరికా ట్రంప్‌ఆవేశంతో తీసుకుంటున్న నిర్ణయాలు ప్రపంచదేశాలకే కాకుండా అమెరికాకు కూడా ప్రతికూలంగా మారవచ్చని తెలుసుకోవాలి. ఒకవేళ అమెరికా తొలగితే డబ్ల్యూహెచ్‌ఓను కాపాడుకోవడానికి ఇతర దేశాలు పెద్దమనసు చేసుకొని నిధుల కొరతలేకుండా జాగ్రత్తపడుతూ, అమెరికా ట్రంప్‌పశ్చాత్తాపం చెందేవిధంగా గుణపాఠం నేర్పుతూ అమెరికా పెద్దరికాన్ని ప్రశ్నార్థకం చేయాలి. ఏ దేశం తొలగినా ప్రపంచ ఆరోగ్య సంస్థను మిగిలిన దేశాలు కాపాడుకోవాలని కోరుకుందాం.**

బి.మధుపాళి

డెబ్బైఎనిమిదేళ్లు దాటుతున్న నవ యువకుడు డొనాల్డ్ ట్రంప్ రెండవసారి అమెరికా అధ్యక్షుడిగా 20 జనవరిన ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే ఆగమేఘాల మీద వందకు పైగా ఎగ్జిక్యూటివ్ ఆర్డర్స్‌పై సంతకం చేయడంతో సమీప భవిష్యత్తులో ప్రపంచవ్యాప్తంగా వాటి ప్రభావం ఏమేరకు పడనుందో అనే చర్చ సర్వత్రా వినిపిస్తున్నది. అక్రమ వలసదారులను తిరిగి తమతమ దేశాలకు పంపడం ప్రారంభమైనది. భారత్‌కు చెందిన 20వేలకు పైగా యువత వద్ద సరైన పత్రాలు లేవని, 2,467 మందిని ఇప్పటికే అక్రమ వలసదారులుగా గుర్తించామని యూఎస్‌ఏ ఇమ్మిగ్రేషన్ అధికారులు తెలపడం వింటున్నాం. మొదటి బ్యాచ్‌గా 104 మంది భారతీయ యువతను అక్రమ వలసదారులంటూ వారి సైనిక విమానంలో 06 ఫిబ్రవరి 2025న అమృత్‌సర్‌లో దించడం జరిగిపోయింది. మన ప్రధాని నరేంద్ర మోడీ 13 ఫిబ్రవరిన అమెరికా పర్యటన ఖరారైన వేళ ఈ డిపోర్టేషన్ జరగడం కొంత ఆశ్చర్యకరంగా తోస్తున్నది. అక్రమ వలసదారుల సమస్యతోపాటు చైనా,మెక్సికో, కెనడా లాంటి పలు దేశాలపై దిగుమతి సుంకాలు అధికంగా విధించడానికి కూడా నిర్ణయం తీసుకున్నారు. అదే విధంగా ఐక్యరాజ్యసమితిలో ఒక ప్రధాన అంగంగా సేవలందిస్తున్న ప్రపంచ ఆరోగ్య సంస్థ 'వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్' లేదా 'డబ్ల్యూహెచ్‌ఓ' నుంచి తాము తప్పుకుంటున్నామని కూడా ఒక సంచలన నిర్ణయం ప్రకటించడం జరిగింది. ఈ నిర్ణయం వల్ల ప్రపంచ మానవాళి ఆరోగ్య పరిరక్షణ యజ్ఞానికి తీవ్ర విఘాతం కలుగుతుందని, దీనితో అమెరికాకు కూడా కొంత నష్టం వాటిల్లవచ్చని వివరిస్తున్నారు. రెండవప్రపంచ యుద్ధం మిగిల్చిన గాయాలకు లేపనాలు రాసుకుంటూ ప్రపంచ దేశాలు విశ్వమానవ ఐక్యత సాధనే ఏకైక మార్గమని, 3వ ప్రపంచ యుద్ధం రాకుండా జాగ్రత్త పడడానికి 194దేశాలు ఒకే వేదికపైచేరి ఐక్యరాజ్యసమితి అనే పెద్దన్నను 1948లో ఏర్పాటు చేయడం, అందులో ఒక ప్రధాన విభాగంగా ప్రపంచ ఆరోగ్య సంస్థ లేదా డబ్ల్యూహెచ్‌ఓ అనే సంస్థను ఏర్పాటు చేయడం జరిగింది. డబ్ల్యూహెచ్‌ఓ సంస్థకు ఆర్థికవనరుల విరాళాలను ప్రపంచ సభ్యదేశాలు, ముఖ్యంగా అభివృద్ధిచెందిన దేశాలు ప్రతిఏటా పెద్ద మొత్తంలో అందిస్తూ వస్తున్నాయి. డబ్ల్యూహెచ్‌ఓ వేదికగా ప్రపంచ వ్యాప్తంగా ఎగిసిపడే కరోనా, జికా, హెచ్‌ఐవి లాంటి వైరస్ అంటు రోగాలు, వైరస్ మహమ్మారి విపత్తుల హెచ్చరికలు, దీర్ఘకాలిక హృదయనాళ, మధుమేహ, బీపీ, క్యాన్సర్‌లాంటి అసంక్రమిక వ్యాధుల పట్ల ప్రపంచవ్యాప్త నిఘా, అధ్యయనాలు, అవసర దేశాలకు టీకాలు అందించడం, టీకాలను రూపొందించడం, అత్యవసర మందుల సరఫరా, వైద్య సహాయాలు చేయడం లాంటి లక్ష్యాలు అధిగమించే మహత్తర బాధ్యతలను నిర్వహిస్తున్నది. ప్రపంచ మానవాళిని హడలెత్తిస్తున్న పోషకాహారలోపం, టీకా మందుల కొరత, అత్యల్ప ఆదాయదేశాల్లో ఆకలి చావులకు తగు పరిష్కారాలను చూపడంలో కూడా డబ్ల్యూహెచ్‌ఓ విశేష కృషిచేసింది, చేస్తున్నది. ప్రపంచం నుంచి పోలియో, స్మాల్‌ఫాక్స్, ట్రాకోమా (అంధత్వ కారణ) నిర్మూలన సుసాధ్యం కావడంలో డబ్ల్యూహెచ్‌ఓ పాత్ర వెలకట్టలేనిది. ఆరోగ్య సంరక్షణకు గొడుగుపడుతున్న డబ్ల్యూహెచ్‌ఓ కొన్ని సందర్భాల్లో విమర్శలు కూడా ఎదుర్కొన్నది. సమయానుకూలంగా ప్రపంచ దేశాలకు ఆరోగ్య సమస్యల పట్ల హెచ్చరికలు చేయడం, ప్రాంతాల వారీగా వైద్య ఆరోగ్య స్థితిగతులను అధ్యయనం చేసి వివరించడం లాంటి విశిష్టసేవలకు వేదికగా నిలుస్తున్నది డబ్ల్యూహెచ్‌ఓ. దీనికి కావలసిన ఆర్థిక చేయూతను ప్రతిఏటా ముఖ్యమైన దేశాలు విరాళాల రూపంలో నిధులను అందిస్తున్నాయి. డబ్ల్యూహెచ్‌ఓ ద్వైవార్షిక బడ్జెట్ 6.8 బిలియన్ డాలర్లు ఉంటుందని, ఈ నిధుల్లో కేవలంఅమెరికా మాత్రమే అధికశాతం (2022-23లో దాదాపు 1.3 బిలియన్ డాలర్లు) నిధులను అందిస్తున్నది. డొనాల్డ్ ట్రంప్




తొలిసారి అధ్యక్షుడిగా పదవీకాలం 2000 సంవత్సరంలో చైనాలోని వూహాన్ ప్రాంతంలో జనించిన కరోనా వైరస్ ప్రపంచ దేశాలను చుట్టుముట్టి నాటి 800 కోట్లకు పైగా ప్రపంచ జనాభాకు ఊపిరాడకుండా చేయడం, కోట్ల మంది ప్రాణాలు విడవడం లేదా ఆసుపత్రులపాలు కావడం, దాని ప్రభావంతో నేడు కూడా ప్రజారోగ్యం దెబ్బ తినడం జరిగిన విషయం మనకుతెలుసు. 1956లో నాటిసోవియట్ యూనియన్, పశ్చిమ యూరోప్ దేశాలుకూడా ప్రచ్ఛన్న యుద్ధం విషయంలో ఐరాసతో విభేదించి డబ్ల్యూహెచ్‌ఓ నుంచి తొలగిపోవడం జరిగిందని తెలుసుకోవాలి. చైనా నుంచి ఎగిసిన కరోనా వైరస్ గూర్చి డబ్ల్యూహెచ్‌ఓ సత్వరమే సరైన పద్ధతిలో స్పందించి ప్రపంచ దేశాలకు తగు హెచ్చరికలు చేయలేదని, చైనాను కాపాడేందుకు, ఆ దేశానికి వత్తాసు పలికే విధంగా ప్రవర్తించిందని, సరైన సమయంలో సరైన సూచనలు లేదా సంస్కరణలు చేయడంలో విఫలం అయిందని, తటస్థ సంస్థగా అన్ని దేశాల మన్ననలు పొందలేదని, కొన్ని దేశాల రాజకీయాలకు తలొగ్గిందని ట్రంప్ అభిప్రాయపడడం జరిగింది. అదే క్రమంలో డబ్ల్యూహెచ్‌ఓకు అవసరమైన నిధుల కల్పనలో తమ దేశంపై అత్యధిక భారం పడుతున్నదని (18 శాతం), ప్రపంచ దేశాలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేసిందని, తనకన్న 300 శాతం అధిక జనాభా కలిగిన చైనా నుంచి అతి తక్కువ నిధులు పొందుతున్నదనే అక్కసుతో తాము డబ్ల్యూహెచ్‌ఓ నుంచి తొలిగిపోతున్నామని 2020లోనే ట్రంప్ ప్రకటించారు. తర్వాత జరిగిన అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో జో బైడెన్ గెలిచిన వెంటనే 2021లో ఆ ఉపసంహరణ నిర్ణయాన్ని వాపసు తీసుకోవడం చూసాం. నేడు 2025లో ట్రంప్ అధ్యక్షుడిగా ప్రమాణం చేసిన వెంటనే మళ్లీ పాతపాటే పాడుతూ డబ్ల్యూహెచ్‌ఓ నుంచి తొలుగుతున్నట్లు ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై సంతకం చేయడంచూస్తున్నాం. ఈనిర్ణయాన్ని తప్పనిసరిగాఅమెరికన్ కాంగ్రెస్ ఆమోదించాల్సి ఉందని గమనించాలి. నేటి ట్రంప్ టెంపరి నిర్ణయంతో ప్రపంచ ఆరోగ్య సంరక్షణ సంక్షోభంలో పడనున్నట్లు కూడా విశ్లేషిస్తున్నారు. నేడు ట్రంప్ తీసుకున్న నిర్ణయం వెంటనే అమలులోకిరాదని, వచ్చేఏడాది మాత్రమే దానిప్రభావం పడుతుందని తెలుసుకోవాలి. ఆధునికకాలంలో ప్రపంచంలో ఏమూలన కరోనాలాంటి వైరస్ పుట్టుకు వచ్చినా ప్రపంచ దేశాలన్నింటికి దాని దుష్ప్రభావం వెంటనే పడుతుందనే ఇంగిత జ్ఞానాన్నిమరిచి, తాను తమ దేశ ఆరోగ్యానికి రక్షణగా నిలుస్తానని ట్రంప్ అనడం అవివేకమని విశ్లేషిస్తున్నారు. డబ్ల్యూహెచ్‌ఓ నుంచి అమెరికా తొలగిపోవడం వల్ల ప్రపంచ దేశాలకే కాకుండా యూఎస్‌ఏకు కూడా రానున్న రోజుల్లో పెనుప్రమాదం ఎదురుకావచ్చని విశ్లేషిస్తున్నారు. నేడు అమెరికాలో ప్రతియేటా 30,000 మంది వృద్ధులు ఇన్‌ఫ్లుయెంజా కారణంగా మరణిస్తున్నారని, ఇలాంటి ప్రజారోగ్య సమస్యకు టీకా మందు కనుగొనడానికి డబ్ల్యూహెచ్‌ఓ చొరవ అవసరం అవుతుందని అమెరికా గమనించాలి. నేడు ట్రంప్ తీసుకున్న ఉపసంహరణ నిర్ణయం కొనసాగితే ఒక వైపు చైనా,రష్యాలాంటి దేశాల సహాయంతో డబ్ల్యూహెచ్‌ఓ కొనసాగుతూ ప్రపంచ దేశాలకు అవి చేరువ కావడానికి ద్వారాలు తెరుచుకుంటాయని, మరోవైపు పలు దేశాలతో అమెరికా సంబంధాలు బలహీనపడతాయని వింటున్నాం.2020లో అమెరికా ఉపసంహరించుకున్న వెంటనే చైనా 30మిలియన్ డాలర్ల ఆర్థిక విరాళ సహాయం చేస్తానని డబ్ల్యూహెచ్‌ఓకు తెలుపడం గమనార్హం.ఆధునిక డిజిటల్ యుగంలో పెరుగుతున్న మానవతప్పిదాలు, దెబ్బతింటున్న జీవవైవిధ్యాలు, జంతువులతో మనిషికి పెరుగుతున్న అనుబంధాలతో రానున్న రోజుల్లో ప్రమాదకర మహమ్మారులు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నందున, ప్రపంచ దేశాలు ఒకే వేదిక మీద చేరి ప్రపంచ ఆరోగ్య సమస్యలకు తగు పరిష్కారాలను వెంటవెంటనే కనుగొనడానికి ఏకతాటి మీద నిలబడాల్సి ఉందిపోయి, నేడు అమెరికా ట్రంప్‌ఆవేశంతో తీసుకుంటున్న నిర్ణయాలు ప్రపంచదేశాలకే కాకుండా అమెరికాకు కూడా ప్రతికూలంగా మారవచ్చని తెలుసుకోవాలి. ఒకవేళ అమెరికా తొలగితే డబ్ల్యూహెచ్‌ఓను కాపాడుకోవడానికి ఇతర దేశాలు పెద్ద మనసు చేసుకొని నిధుల కొరత లేకుండా జాగ్రత్త పడుతూ, అమెరికా ట్రంప్ పశ్చాత్తాపం చెందే విధంగా గుణపాఠం నేర్పుతూ అమెరికా పెద్దరికాన్ని ప్రశ్నార్థకం చేయాలి. ఏదేశం తొలగినా ప్రపంచ ఆరోగ్య సంస్థను మిగిలిన దేశాలు కాపాడుకోవాలని కోరుకుందాం, ప్రపంచ ప్రజారోగ్యానికి డబ్ల్యూహెచ్‌ఓ గొడుగుపడదాం. ●

# పరీక్షా సమయంలో పరేషాన్ ఎందుకు?

డాక్టర్ మోటె చిరంజీవి

మొదట ప్రశ్నాపత్రాన్ని క్షుణ్ణంగా చదివిన తర్వాత అందులో చదువని ప్రశ్నలు ఉన్నా కంగారు పడవద్దు. ఎందుకంటే ఇంకా చాలా ఇతర ప్రశ్నలుంటాయి గనుక. ప్రశ్నపత్రంలో అన్ని తెలిసిన ప్రశ్నలే రావు. చదివిన ప్రశ్నలే రావు. అలాంటప్పుడు మనస్సును నిర్మలంగా,నిచ్చలంగా ఉంచుకొని సమాధానాలను రాయాలి. విద్యార్థుల మేధస్సును పరీక్షించడానికి కొన్ని స్థాయిలలో ప్రశ్నలు అడగడం జరుగుతుంది. కావున ఎటువంటి టెన్షన్ లేకుండా, కూల్‌గా ఆలోచించినట్లయితే విద్యార్థులు పరీక్షలను బాగా రాయగలుగుతారు. పరీక్ష రాసేటప్పుడు ఇచ్చిన సెక్షన్, ప్రశ్న నెంబర్, స్పష్టంగా మార్జిన్‌లో మాత్రమే రాయాలి. విద్యార్థులు వారికి తెలిసిన, వారు చదివిన ప్రశ్నలను మొదట ఎంచుకుని జవాబులను స్పష్టంగా రాయాలి. అలా రాసినప్పుడు విద్యార్థులకు కొంత ఉపశమనం కలిగి, నేను రాయగలను అనే నమ్మకం ఏర్పడుతుంది. అంతేగానీ మొదటనే కొట్టివేతలతో అసంపూర్తిగా సమాధానాలను రాయరాదు. మొదటగా పూర్తిగా జవాబులు వచ్చిన వాటిని రాసినపిదప, మిగతా జవాబులను రాయాలి. అవసరమైన చోట జవాబులకు సంబంధించిన చిత్రాలు కొట్టివేతలు లేకుండా వేయాలి. వాటికి కూడా మార్కులు ఉంటాయి. కాబట్టి అవసరం జవాబుకు మాత్రమే ఆన్సర్ షీట్‌లో చిత్రాలను గీయాలి.ఒక జవాబు పూర్తి అయిపోయాక పెన్సిలుతో కానీ, పెన్నుతో కానీ అడ్డంగా ఒక లైన్‌డ్రాచేసి మరొకప్రశ్నకు జవాబు మొదలు పెట్టాలి. పరీక్షా పత్రంపై మీ సొంత వివరాలు అనగా ఫోన్ నెంబర్, మీ అడ్రస్ లాంటివి రాయకూడదు. ఒక ప్రశ్నకు ఎంతవరకు సమాధానం రాయగలవో, అంతవరకు ఖచ్చితంగా రాయాలి.ఒకవేళ పూర్తిగా విద్యార్థులు రాయలేకపోయినా, రాసిన జవాబును బట్టి మార్కులు వేసే అవకాశం ఉంటుంది. ప్రశ్నకుకేటాయించిన మార్కులను బట్టి మనంరాసే సమాధానం ఉండాలి. ఎక్కువ మార్కులు ఉన్నదానికి ఎక్కువ పంక్తుల్లో సమాధానం రాయాలి. తక్కువ మార్కులు ఉన్న వాటికి తక్కువ పంక్తుల్లో సమాధానం రాయాలి.పిల్లలు పరీక్షాకాలంలో పరీక్షకు వెళ్లేముందు వారి వారి వస్త్రధారణ మీదనే సమయం ఎక్కువ కేటాయించుతారు.ఇక్కడ ఒక్కవిషయం మరువరాదు. సంవత్సర కాలం చదివిన అంశాలను గుర్తుపెట్టుకుని విజయవంతంగాపరీక్ష రాయడానికి,విద్యార్థులు తమ సమయం కేటాయించాలి. అంతేగానీ ఇతర అనవసరవిషయాలపై మాత్రం దృష్టి పెట్టరాదు.సమయం ఉంటే రాయవలసినదానికన్నా ఎక్కువ జవాబులు రాస్తేమంచిది. ఇక ఇంటివద్ద విద్యార్థులుసెల్‌ఫోన్‌కు, ఆటలకు దూరంగా ఉండాలి. దానివల్ల మనకు తెలియకుండానే ఎక్కువ సమయం వృథా అవుతుంది. పరీక్షా సమయంలో టీవీ,సెల్‌ఫోన్, సినిమాలు,కంప్యూటర్‌కు దూరంగా ఉంటే చాలామంచిది. ఎంటర్టైన్మెంట్‌కు కాకుండా ఎడ్యుకేషన్‌కు ప్రయారిటీ ఇవ్వాలి. పరీక్షల సమయంలో సులువుగా జీర్ణమయ్యే ఆహారంతీసుకుంటేమంచిది. ఎక్కువగా నూనె పదార్థాలు, జంక్ ఫుడ్‌లకు దూరంగా ఉండాలి. ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి పోషక విలువలతో కూడిన ఆహారాన్ని విద్యార్థులు తీసుకోవాలి. పండ్లరసాలు, పండ్లు, సులువుగా జీర్ణమయ్యే పదార్థాలను ఆహారంగా తీసుకుంటే మంచిది. ఫాస్ట్‌ఫుడ్స్ తీసుకోవడంవల్ల, అనారోగ్యంపాలైతే ఈ సమయంలో పరీక్షలు మంచిగా రాయక, ఇబ్బందులుపడాల్సి వస్తుంది.ఏదైనాపరీక్ష సమయంలో చిన్న అనారోగ్య సమస్య ఉన్ననూ ప్రతీ సెంటర్లో ప్రథమచికిత్స అందించే ఏర్పాటు ఉంటుంది. అందుకే అంటారు పెద్దలు, మీ చేతుల్లోనే మీ భవిష్యత్తు ఉందని,మీ తలరాతకు మీరే బాధ్యులు కాబట్టి, మంచి గమ్యంవైపు పయనించండి, కొన్ని కఠిన నిర్ణయాలు, నియమాలు పాటించినట్లయితే విజయం మీ సొంతం. ●

# త్రిభాషా సూత్రంపై రాష్ట్రాల వ్యతిరేకస్వరం!

తరిగోపుల నారాయణస్వామి

భారతదేశం భాషాపరంగా విభిన్నమైన దేశం, దేశవ్యాప్తంగా అనేక భాషలు మాట్లాడతారు. పీపుల్స్ లింగ్విస్టిక్ సర్వే ఆఫ్ ఇండియా ప్రకారం, భారతదేశంలో సుమారుగా 780 భాషలు మాట్లాడబడుతున్నాయి. ఇది పాపువా న్యూగినియా తర్వాత ఒకే దేశంలో మాట్లాడే అత్యధిక భాషలలో రెండవది. ఈ భాషలు అనేక భాషా కుటుంబాలకు చెందినవి. వీటిలో ఇండో ఆర్యన్ భాషలు 78.05శాతం భారతీయులు మాట్లాడతారు. ఈ కుటుంబంలో ఎక్కువగా మాట్లాడే భాష హిందీ. ద్రావిడ భాషలు 19.64శాతం భారతీయులు మాట్లాడతారు. ఈ కుటుంబంలో తెలుగు, తమిళం, కన్నడ,మలయాళం అత్యంతప్రముఖ భాషలు. ఆస్ట్రోఏషియాటిక్ భాషలు దాదాపు 1.2శాతం భారతీయులు మాట్లాడతారు. సంతాలి, ముండారి వంటి భాషలు ఈ కుటుంబంలో భాగమయ్యాయి. సినోటిబెటన్ భాషలు దాదాపు 0.8శాతం మంది భారతీయులు మాట్లాడతారు. టిబెటన్ లడఖీ వంటి భాషలు ఈ కుటుంబంలో భాగం.వీటిలో చాలా భాషలు ఇప్పటికీ వాడుకలో ఉన్నాయి. కొన్ని రాష్ట్ర లేదా జాతీయ స్థాయిలో అధికారిక భాషలుగా గుర్తించబడ్డాయి. భారత రాజ్యాంగం 22 షెడ్యూల్డ్ భాషలను గుర్తిస్తుంది. వీటికి అధికారిక హోదా గుర్తింపు ఇవ్వబడ్డాయి.అయినప్పటికీ, భారతదేశంలోని అనేక భాషలు అంతరించిపోతున్నాయని పరిగణించబడుతున్నాయి. భారతదేశ జనాభా గణన 2001 ప్రకారం భారతదేశంలో 122 ప్రధాన భాషలు 1599 ఇతర భాషలు ఉన్నాయని నివేదించింది. ఇది దేశం అద్భుతమైన భాషావైవిధ్యాన్ని తెలియచేస్తుంది. భాషా వినియోగంపరంగా, భారతదేశంలో అత్యధికంగా మాట్లాడే భాష హిందీ, బెంగాలీ, మరాఠీ, తెలుగు, తమిళం తర్వాతి స్థానాల్లో ఉన్నాయి.ముఖ్యంగా పట్టణ ప్రాంతాలలో విద్యావంతులైన జనాభాలో ఇంగ్లీష్ కూడా విస్తృతంగా మాట్లాడబడుతుంది. మొత్తం మీద, భారతదేశం భాషా వైవిధ్యం దాని సాంస్కృతిక వారసత్వం ముఖ్యమైన అంశం. దేశంలోని అనేక భాషలను సంరక్షించడానికి ప్రోత్సహించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ప్రస్తుతం విద్యావిధానంలో త్రిభాషా విధానం మీద దేశంలోబాగా చర్చ జరుగుతున్నది. పాఠశాల విద్యావిధానంలో మొదట మాతృభాష, రెండవ భాషగా ఆంగ్లము, మూడో భాషగా హిందీ కచ్చితంగా బోధించాలి అని నూతన విద్యావిధానంలో పేర్కొనబడినది. ఈవిధానాన్ని తమిళనాడు ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నది. మేము కేవలం ద్విభాషా విధానాన్ని అవలంబిస్తామని హిందీభాషను ఎటువంటి పరిస్థితుల్లోనూ మా మీద రుద్దవద్దని తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ ఖరాకండిగా చెపుతున్నారు.ఇదే సమయంలో ఆయన ఉత్తరాది రాష్ట్రాల భాష అయినటువంటి హిందీ వలన అనేకరాష్ట్రాల మాతృభాషలు కొనఊపిరితో ఉన్నాయని




విమర్శిస్తున్నారు. అవసరమైతే విద్యావిధానంలో భాగంగా కేంద్రంనుంచి వచ్చే వేలాది రూపాయల డబ్బులు వదులుకుంటాము గానీ త్రిభాషా విధానాన్ని ఎటువంటి పరిస్థితులలోనూ అంగీకరించమని చెబుతున్నారు. నిజానికి జాతీయ నూతన విద్యా విధానంలో మాతృభాషకు ప్రాముఖ్యతను ఇవ్వవలెనని,ముఖ్యంగా ప్రాథమిక విద్యావిధానం అంతా మాతృభాషలో బోధించాలని,ఈవిద్యావిధానం చెబుతున్నది. కానీ దేశంలో ఎక్కువ రాష్ట్రాలలో వారి వారి మాతృభాషలో బోధనచేయకుండా, ఆంగ్లమధ్యమాన్ని ప్రోత్సహిస్తున్నారు. ఇందుకు ఆయారాష్ట్రాలు చెబుతున్నసమాధానం ఏమిటంటే, తల్లిదండ్రులు, విద్యార్థులు ఆంగ్ల మాధ్యమాన్ని అంగీకరిస్తున్నాడటం వలన, కాదనలేని పరిస్థితి అని చెబుతున్నారు. మనం గమనించవలసిన అతిముఖ్య విషయం ఏమిటంటే, మాతృభాష ,సంస్కృతి, నాగరికత ఎప్పటికీ సజీవంగా ఉండాలి అనిచెబుతున్నాం.అదే సమయంలో మాతృభాషలో చదివితే విషయ పరిజ్ఞానం సంపూర్ణంగా పెరుగుతుంది అని చెబుతున్నాం. ఉపాధి అవకాశాలుకొరకు పరభాషలైనప్పటికీ, ఆ భాషలను అభ్యసించి, ఉపాధి అవకాశాలు పొందుతున్నారు. భాషా, సంస్కృతి,నాగరికతను, గొప్పవని చెబుతున్నాం కానీ, ఆ భాషలోనికి వైద్యరంగం, శాస్త్ర సాంకేతిక రంగం ,వాణిజ్య రంగం ఇలా భిన్నమైన ఉపాధి అవకాశాలు వచ్చే అంశాలను ,మాతృభాషలోనికి తర్జుమాచేసుకొని పొందలేకపోతున్నాం. ఆంగ్లభాష ద్వారా, ఈరంగాలు అన్నింటికీ అవకాశాలు మెండుగాఉన్నాయి. కనుక ప్రపంచవ్యాప్తంగా ఆంగ్ల భాష అగ్రగామిగా రాణిస్తున్నది. యూరోపియన్ దేశాలలో వారివారి భాషలోనే ఈరంగాలు అన్నియు బోధనచేయడానికి అవకాశాలున్నాయి. అందువల్లనే యూరోపియన్‌దేశాలలో వారివారి మాతృభాషలలో రాణిస్తున్నారు.విదేశీయులుసైతం యూరోపియన్‌దేశాలలో ఉన్నత చదువులు చదవాలన్న, అలాగే అక్కడ ఉద్యోగ అవకాశాలు పొందాలన్నా, కచ్చితంగా ఆయాదేశాల మాతృభాషలు నేర్చుకొని, అక్కడ విద్యను అభ్యసించడంగాని, ఉద్యోగ,ఉపాధి రంగాలలో అవకాశాలు పొందవలెను. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, జపాన్,జర్మనీ, ఫ్రాన్స్ తదితర దేశాలలోముఖ్యంగా నర్సింగ్ కోర్స్‌లో ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉండటంవలన,ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నర్సింగ్ విద్యార్థులకు ఆయాదేశాల మాతృభాషను నేర్పించుట కొరకు నిర్ణయం తీసుకున్నది. దీనినిబట్టి మనకు అర్థమవుతున్నది ఏమిటంటే, ఉపాధి అవకాశాలు ఏ భాష ద్వారా అందుతాయో అలాంటిభాషలు నేర్చుకుంటున్నారు. అలాంటి భాషలను ప్రభుత్వాల ప్రోత్సాహం లేకపోయినప్పటికీ, స్వతహాగా అభ్యసించి ఉపాధి అవకాశాలు పొందడానికి ప్రయత్నం చేస్తారు ఇదిసహజం. ఉపాధి అవకాశాలు ఇవ్వకుండా భాషలను ఎంత గట్టిగా ప్రోత్సహించినప్పటికీవాటికి ప్రోత్సాహం లభించదు.అందుకని భారతదేశంలోఉన్న అన్ని రాష్ట్రాల పాలకులు, ఆయారాష్ట్రాల మాతృభాషను పరిరక్షించుకోవాలంటే, కచ్చితంగా మాతృభాషలను అభ్యసించడం కొరకు కొన్నిప్రత్యేకమైన ప్రోత్సాహకాలు ఇవ్వవలెను. మాతృభాషలో విద్యను అభ్యసించడం నిర్బంధం చేయాలి. అప్పుడు మాతృభాషలు దేదీప్యమానంగా వర్ధిల్లుతాయి. ●

# ప్రపంచదేశాలకు విశ్వసనీయ భాగస్వామి భారత్!

## బడ్జెట్ అనంతర వెబినార్‌లో ప్రధానిమోడీ



**న్యూఢిల్లీ, మార్చి 4:** ప్రపంచంమొత్తం ఇపుడు భారత్‌ను నమ్మకమైన భాగస్వామిగా చూస్తోందని, ఈతరుణంలో భారత పారిశ్రామికవేత్తలందరూ భారీ ప్రణాళికలకు ఉపక్రమించాల్సిన అవసరం వచ్చిందని ప్రధానిమోడీ అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అవకాశాలను సద్వినియోగంచేసుకోవాలని ప్రపంచం మొత్తం ఇపుడు భారత్‌ను అత్యంత ఆప్తమిత్రునిగా చూస్తోందని దీనికితోడు భారత్ నాణ్యతాపరంగా ఉత్పత్తులు తయారుచేస్తుందన్న నమ్మకం ప్రపంచదేశాల్లో నెలకొన్నదని ఈతరుణంలో భారత పారిశ్రామికరంగం భారీ ప్రణాళికలు అమలుచేయాని మోడీ సూచించారు. బడ్జెట్ అనంతర వెబినార్‌లో మాట్లాడుతూ చట్టాలు, పెట్టుబడులు, సులభతర వాణిజ్యసంస్కరణలపై ఆయన సమగ్రంగా మాట్లాడారు. ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక అస్థిరతలు నెలకొని సరఫరా చైన్‌కు కొంత ఆటంకాలు కలిగించినప్పటికీ భారత్ నాణ్యతా ఉత్పత్తులు తయారుచేసిందని, అందువల్లనే విశ్వసనీయమైన సరఫరాచైన్‌ను కలిగి ఉందన్నారు. భారత్ ఒక్కటే ఈతరహా ఉత్పత్తి చేయగలిగిన సామర్థ్యం ఉందన్నారు. ఇపుడు లభించిన అవకాశం అత్యంత అరుదైనదని, మౌనంగా చూస్తు ఉండకుండా ప్రపంచ విశ్వసనీయతకు అనుగుణంగా ప్రణాళికలు అమలుచేయాలని సూచించారు. తమ ప్రభుత్వం పారిశ్రామిక రంగంతో కలిసి పదేళ్లుగా సమిష్టి కృషిచేస్తున్నదని, సంస్కరణలు తెచ్చామని, ఆర్థిక క్రమశిక్షణ తీసుకువచ్చామని, పారదర్శకత, సమ్మిళిత వృద్ధిని చూపించామని అన్నారు. ప్రపంచ ఆర్థికవ్యవస్థకు ఇపుడు భారత్ గ్రోత్ ఇంజిన్ వంటిదన్నారు. క్లిష్టసమయాల్లోకూడా భారత్ తన సత్తానుచూపించగలిగిందని, ప్రతి దేశం కూడా ఇపుడు భారత్‌తో భాగస్వామ్యానికి సిద్ధపడుతోందన్నారు. మన ఉత్పత్తిరంగం ఈ భాగస్వామ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సంస్కరణలు, ప్రభుత్వ ప్రోత్సాహంతోనే భారత్ పారిశ్రామికరంగం కొత్త ఆత్మనిర్భరతను సాధించిందని, ఉత్పత్తి, ఎగుమతులరంగాల్లో రానున్న కాలంలో ఇదేతీరు కొనసాగాలని ప్రధాని ఆకాక్షించారు. పారిశ్రామికవృద్ధికి ఉత్పత్తిరంగమే కీలకమని కొత్త ఉత్పత్తులను ప్రపంచదేశాల్లో డిమాండ్ ఉన్న ఉత్పత్తులు తయారీకి సిద్ధం కావాలని, దీనితో మన ఎగుమతులు కూడా పెరుగుతాయన్నారు. ఉత్పత్తి రంగంలోకూడా కొత్త ఒరవడిని సృష్టించాలని, విలువలతో కూడిన ఉత్పత్తులు రావాలని హితవుపలికారు. అందుకు ఆర్‌అండ్‌డిని మరింత అభివృద్ధిచేయాలన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న భౌగోళిక ఉద్రిక్తతల్లో భారత్‌ను గ్రోత్‌సెంటర్‌గా చూస్తున్నాయని అన్నారు. ఇందుకు రాష్ట్రాలు కూడా కలిసిరావాలని, ప్రగతికారక విధానాలు రూపొందించాలని, కంపెనీలకు ఆకర్షణీయ హబ్‌గా మారేవిధంగా ప్రోత్సాహం ఉండాలని, పెట్టుబడులకు కేంద్రంగా ఉండేవిధంగా రాష్ట్రాలు కూడా పోటీపడాలని ప్రధానిసూచించారు.



## మరింతగా ఆయుధ పరీక్షలు

### హెచ్చరించిన ఉత్తర కొరియా

**ప్యాంగ్యాంగ్, మార్చి 4:** అమెరికా, దాని మిత్ర దేశాలకు ఉత్తరకొరియా నియంత కిమ్ జోంగ్ ఉన్ సోదరి కిమ్ యో జోంగ్ హెచ్చరికలు చేశారు. తాము రెచ్చగొట్టే చర్యలు చేపడతామని బెదిరించారు. ఆయుధ పరీక్ష కార్యకలాపాలను మరింత తీవ్రతరం చేస్తామంటూ వ్యాఖ్యలు చేశారు. దక్షిణ కొరియా, అమెరికా సైనిక విన్యాసాలు, ఉత్తరకొరియా క్షిపణి ప్రయోగాలతో కొరియా ద్వీపకల్పంలో నిత్యం ఉద్రిక్త వాతావరణమే ఉంటుంది. దక్షిణకొరియా యూఎస్ సైనిక విన్యాసాలను తమపై దాడికి సన్నాహంగా కిమ్ ప్రభుత్వం భావిస్తోంది. తాజాగా దక్షిణకొరియాలోని బుసాన్ పోర్ట్‌లో అమెరికాకు చెందిన విమాన వాహక నౌకను మోహరించారు. ఇది కిమ్ ప్రభుత్వ ఆగ్రహానికి కారణమైంది. అమెరికాలో కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఉత్తరకొరియాపై రాజకీయంగా, సైనికంగా రెచ్చగొట్టే చర్యలను ముమ్మరం చేసింది. గత ప్రభుత్వ శత్రుత్వ వైఖరినే ఇది ముందుకు తీసుకెళుతోంది అని జోంగ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ చర్య ఘర్షణాత్మ ఉన్మాదానికి ప్రతీక, అని దీటుగా ప్రతిస్పందిస్తామని స్పష్టం చేశారు. విమాన వాహననౌక బుసాన్ తీరానికి రాగా గత నెల ఈ రేవులో అమెరికా అణ్వాయుధ జలాంతర్గామిని నిలిపింది. దీనిని ఉత్తంకొరియా తీవ్రంగా ఖండించింది. ఘర్షణ కోసం అమెరికా బలమైన ఉన్మాదానికి ఇది అద్దం పడుతోంది. వాషింగ్టన్ ప్రమాదకర కవ్వింపు చర్యలతో మేము ఆందోళన చెందుతున్నాం. ఇది కొరియా ద్వీపకల్పం చుట్టుపక్కల తీవ్రమైన సైనిక ఘర్షణకు దారితీయెచ్చు. కవ్వించేవారిపై చర్యలు తీసుకొనే మా చట్టబద్ధమైన హక్కును ఖచ్చితంగా వాడుకొంటాం అని ఉత్తరకొరియా రక్షణశాఖ పేర్కొంది. అమెరికా గుడ్డిగా తన బలాన్ని నమ్ముకొంటోందని వ్యాఖ్యానించింది.

## ట్రంప్ వాణిజ్య యుద్ధం అత్యంత ప్రమాదకరం -వారెన్ బఫెట్

**వాషింగ్టన్, మార్చి 4:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ మొదలుపెట్టిన వాణిజ్య యుద్ధం ప్రమాదకరమైందని దిగ్గజ ఇన్వెస్టర్‌వారెన్ బఫెట్ అభిప్రాయపడ్డారు. నేటినుంచి కెనడా, చైనా, మెక్సికోపై భారీ ఎత్తున సుంకాల విధింపును అగ్రరాజ్యం మొదలుపెట్టిన విషయం తెలిసిందే. ఈ నిర్ణయంపై బఫెట్ స్పందిస్తూ అది దుందుడుకు చర్యఅని పేర్కొన్నారు. ప్రస్తుతం అమెరికా ఆర్థిక వ్యవస్థపై తాను కామెంట్ చేయనని వెల్లడించారు. ఆర్థిక వ్యవస్థలో ఎప్పుడూ అడగాల్సిన ప్రశ్నేంటంటే ఆ తర్వాతఏంటి?మీరుఎప్పుడూ ఈమాట అంటుండాలి. మంచిది.. ప్రస్తుతం అదే ప్రపంచంలో అత్యంత ఆసక్తికరమైన అంశం. నేను దాని గురించి మాట్లాడను. కష్టం నిజంగానే మాట్లాడను అని నర్మగర్భ వ్యాఖ్యలు చేశారు. 94 ఏళ్ల బఫెట్‌ను ప్రపంచం ఓ దిగ్గజ ఇన్వెస్టర్‌లా భావిస్తుంది.

ఆయన ఇచ్చే టిప్స్, అంచనాల కోసం ఏటా కోట్ల మంది ఎదురుచూస్తుంటారు. ఆయన నేతృత్వంలోని బెర్క్‌షైర్ హాత్‌వే అమెరికా ప్రభుత్వానికి గత 60 ఏళ్లలో 101 బిలియన్ డాలర్లపై పన్ను రూపంలో చెల్లించింది. కెనడా, మెక్సికో, చైనాపై ట్రంప్ విధించిన అదనపు సుంకాలు నేటి నుంచి అమల్లోకి వచ్చాయి. దీంతో కెనడా కూడా ప్రతి సుంకాలను విధిస్తున్నట్లు ప్రకటించింది.

అమెరికా నుంచి దిగుమతి అయ్యే 155 బిలియన్ డాలర్ల వస్తువులపై 25 శాతం సుంకాలు వసూలుచేస్తామని వెల్లడించింది. మరోవైపు చైనా తాము కూడా ధీటుగా ప్రతిస్పందిస్తామని హెచ్చరించింది.

# మహారాష్ట్ర మంత్రి ముండే రాజీనామా



## సర్పంచ్ హత్యకేసులో మంత్రి అనుచరులు

### తక్షణమే ఆమోదించిన సిఎం ఫడ్నవిస్

**ముంబయి, మార్చి 4:** బీడ్‌జిల్లాలో ఒక సర్పంచ్ సంతోష్‌దేశ్‌ముఖ్‌ను కిడ్నాప్‌చేసి రెండురోజుల పాటుహింసించి హత్యచేసినముఠాతో ప్రమేయం ఉందన్న ఆరోపణలపై మహారాష్ట్ర పౌరసరఫరాల మంత్రి ధనుంజయ్‌ముండే రాజీనామాచేసారు. ఆయన రాజీనామాను ఆమోదించినట్లు కూడా సిఎం ఫడ్నవిస్ తెలిపారు. ఆతడిని కిడ్నాప్‌చేసి గుర్తుతెలీని ప్రాంతానికి తరలించి గ్యాస్ పైపులు, రాడ్‌లు, పదునైన ఆయుధాలతో హింసించినట్లు తెలిపారు. అంతేకాకుండా ఆతడిపై మూత్రంపోసి మరీ హింసించినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది.

అయితే ఒక పారిశ్రామిక వేత్తను సొమ్ములు డిమాండ్‌చేసిన సంఘటనను సంతోష్ దేశ్‌ముఖ్ అడ్డుకున్నారన్న నెపంతోనే సర్పంచ్‌ను ఘోరంగా హింసించినట్లు తేలింది. పవన విద్యుత్ సంస్థ యజమానినుంచి రెండుకోట్లు డిమాండ్ చేసినట్లు తేలింది. ఈ హత్యకేసులో వాల్మికి కరద్‌మంత్రి ధనుంజయ్‌ముండే ప్రధాన అనుచరుడుగా గుర్తించారు.

ముంబయి కేంద్రంగా ఉన్న గ్రీన్ ఎనర్జీ కంపెనీ అవాడా భీడ్‌లోని మసాజోగ్ ప్రాంతంలో పవన విద్యుత్ ఉత్పత్తి వ్యవస్థ ఏర్పాటు చేస్తోంది. భీడ్‌తోపాటు పరిసర జిల్లాల్లో పవన విద్యుత్‌తో పాటు ఆర్థికంగా కొంత బూస్ట్ ఇచ్చినట్లవుతుందని ప్రభుత్వంప్రోత్సహిస్తోంది. అయితే స్థానిక నేరగాల్లు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలనిభావించి సొమ్ములు గుంజాలని నిర్ణయించారు. దేశ్‌ముఖ్ హత్యకు ముందే సుదర్శన్ గులే అనే నేరమాఫియా కింగ్ అవాడా ప్రాజెక్టు అధికారి సునీల్‌షిండేను కిడ్నాప్‌చేసాడు. ఆ తర్వాత పోలీసులు కేసు కూడా నమోదుచేసారు. ముండే అనుయాయుల తరపున విష్ణుఛాటే అవాడా సిబ్బందిని పిలిపించాడు. స్థానికంగా రాజకీయంగా శక్తిమంతుడైన వాల్మీక్‌కరద్ రెండు కోట్లు డిమాండ్‌చేసాడు.

ఆసమయంలో స్థానిక సర్పంచ్ సంతోష్ దేశ్ ముఖ్ జోక్యం చేసుకుని ఇలాంటి బెదిరింపులు వస్తే ఇక మసాజోగ్‌లో ఎవ్వరూ పరిశ్రమల స్థాపనకు రారని భావించాడు. దీనితోస్థానికుల జీవనోపాధి దెబ్బతింటుందని ఘులేను సంప్రదించాడు. ఆతర్వాత అవాడా ఉద్యోగులు కొందరిని ఈ నేరమాఫియా తీవ్రంగా కొట్టి హింసించారు. సంతోష్‌దేశ్‌ముఖ్ మరికొందరు ఆస్పాట్‌కువెళ్లి అడ్డగించారు. తమకు సర్పంచ్ అడ్డుతగులుతున్నాడని భావించి వాల్మిక్ కరద్ ఆధ్వర్యంలో హత్యకు కుట్రలు వేసారు. దేశ్‌ముఖ్‌ను అనేక సార్లు బెదిరించారు. అయినా లొంగకపోవడంతో గత ఏడాది డిసెంబరు 9వ తేదీ హత్యచేసారు జఘులే, కరద్, విష్ణుఛాతేలు హత్యజరిగిన తర్వాతకూడా ఒకరినొకరు టచ్‌లోనే ఉన్నట్లు పోలీసులు దర్యాప్తులో గుర్తించారు. ఈ సర్పంచ్ హత్యకేసులో కీలక నింది తుడు వాల్మీక్ కరద్ ఎన్సీపీ నాయకుడు అప్పటి మంత్రి ధనుంజయ్ ముండేకు ప్రధాన అనుచరుడు. అందువల్లనే ముండేను రాజీనామా చేయాలని హైకమాండ్ ఆదేశించింది. అప్పటి ఎన్సీపినుంచి బిజెపిలోచేరి మంత్రి పదవిని పొందిన ముండే రాజీనామాను కూడా సిఎం ఆమోదించారు. సిఐడి ఈకేసులో 1200 పేజీల ఛార్జిషీటును దాఖలుచేసింది.

ఈకేసులో ముండే ప్రమేయం ఉందన్న ఆరోపణలపైనే ఆయన రాజీనామాచేయాలని ఆదేశించడం ఆమోదించడం జరిగింది. రాజీనామా తర్వాత ముండే మాట్లాడుతూ కీలక నిందితుడు వాల్మీక్ కదర్‌కు కఠినమైన శిక్ష విధించాలని కోరుతున్నట్లు తెలిపారు. ఈ సర్పంచ్‌కేసు ఇపుడు మహారాష్ట్రలో కులరాజకీయాలకు ఆజ్యంపోసింది. మరాట్వాడా రీజియన్ పరిధిలోనికే భీడ్‌జిల్లా వస్తుంది. మరాఠాలు, ఒబిసి వంజరిల మధ్య కులయుద్ధం కొనసాగుతూనే ఉంటుంది.

ఈ హత్యకేసులో నిందితులు అందరూ అంటే కరద్, ఘులే, ఛాతేలు వంజరి కులస్తులు కావడంతో ఇపుడు మరాఠ్వాడా, వంజరిలమధ్య కులపోరాటానికి బీజం వేసింది. దీనివల్లనే బిజెపి మరాఠా నేత సురేష్‌దేశం ముందు దనంజయ్‌ముండే రాజీనామాచేయాలని డిమాండ్‌చేసారు. మొత్తంగాచెప్పాలంటే ఒక మరాఠా సర్పంచ్ హత్యకేసు అనుకోకుండా ధనుంజయ్ ముండేమెడకు చుట్టుకుని ఆయన మంత్రిపదవి నుంచి దిగిపోవాల్సిన పరిస్థితిని తెచ్చిపెట్టింది.

# మీనాయననను సిఎంను చేసింది నేనే!



## బీహార్ సిఎం, జెడియు చీఫ్ నితీశ్‌కుమార్

**పాట్నా, మార్చి 4:** బీహార్ అసెంబ్లీలో ముఖ్యమంత్రి, మాజీ డిప్యూటిసిఎం ఆర్జేడి పక్షనేత తేజస్వియాదవ్‌లమధ్యతీవ్రస్థాయిలో వాగ్యుద్ధం జరిగింది. కుమార్ తన హయాంలో జరిగినఅభివృద్ధిని ఏకరువుపెడుతున్న తరుణంలో తేజస్విజోక్యంచేసుకుని ఆయన ప్రసంగానికి అడ్డుతగిలారు. అంతకుముందు బీహార్‌లో ఏముంది. మీ తండ్రికి ఎంతమేలుచేసానో నీకు తెలుసా. అందువల్లనే ఆయన ముఖ్యమంత్రి అయ్యారు. నీకులం వాళ్లే ఎందుకు ఇలాచేస్తున్నావని కూడా ప్రశ్నించారు. అయినా కూడా నేను ఇప్పటికీ ఆయన్నే సమర్థిస్తున్నా అంటూ ముఖ్యమంత్రి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. దీనితో విపక్షంనుంచి తీవ్రస్థాయిలో నిరసన ఎదురయింది. అయినా కూడా నితీష్ కుమార్ మాట్లాడుతూ నీకు ఏమీ తెలియదు. అత్యంత వెనుకబడిన తరగతులు, వెనుకబడిన తరగతులుగా బీహార్‌లో విభజనచేస్తుంటే తాను మీ తండ్రితో కలిసి వ్యతిరేకించానని అది తప్పు అని ఆరోజే విభేదించామని గుర్తుచేసారు. అంతకుముందు తేజస్వి యాదవ్‌మాట్లాడుతూ తన తండ్రి హయాంలో బీహార్ పాలన చూడాలని, తన మాజీ మిత్రుడు ఎన్డీయే సిఎం నితీష్‌కుమార్ హయాంలో పాలన చూడాలంటూ ఎద్దేవాచేసారు. ఆర్జేడి నేత తేజస్వి నితీశ్‌కుమార్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై విమర్శలు చేయడంనుంచి ఈ వాగ్వాదానికి బీజం పడింది. బడ్జెట్ అంతా అంకెల గారడీయేనని అబద్ధాలను సిరాతో ముంచి రూపొందిచిన బడ్జెట్ అని అన్నారు. ఎలాంటి రాబడులు లేకపోగా బడ్జెట్ సైజు మాత్రం పెరుగుతున్నదని 3.71 లక్షల కోట్లు అనేది భారీగా అంకెల గారడీని సూచిస్తోందన్నారు. బహుశా సిరాతో ముంచిన అబద్ధాలతో తయారుచేసారని, వాళ్లు తలచుకుంటే ఐదులక్షల కోట్లు కూడా మార్చేస్తారని తేజస్వి సెటైర్లు వేసారు. 2024నుంచి ఆర్జేడి, జెడియులమధ్య సంబంధాలు తెగిపోయినప్పటినుంచి తేజస్వియాదవ్ సిఎం నితీశ్‌కుమార్‌పై విమర్శల దాడులు చేస్తూనే ఉన్నారు. ముందురోజే కూడా 15 ఏళ్ల కాలం చెల్లిన వాహనాలను ఎలా తొలగిస్తున్నామో బీహార్‌లో ప్రస్తుత ప్రభుత్వాన్ని కూడా తొలగించే సమయం వచ్చిందని సైటైర్లువేసారు. 20 ఏళ్ల ఎన్డీయే ప్రభుత్వం బీహార్‌లో కాలంచెల్లిన వాహనంగా మారిపోయిందని బీహార్‌లో ఈప్రభుత్వాన్ని తక్షణమే తొలగించాల్సిన అవసరం ఉందన్నారు. 2013లో బిజెపితో తన సంబంధాలను తెంచేసుకున్న జెడియుచీఫ్ నాలుగేళ్లతర్వాత ఆర్జేడీతో 2015, 2017, 2022లో కలిసి ప్రభుత్వం ఏర్పాటుచేసారు. మళ్లీ ఆ తర్వాత మహాఘటబంధన్‌తో తెగతెంపులుచేసుకుని ఎన్డీయేతో జతకట్టిన సంగతి తెలిసిందే.

# ప్రైవేటులో యుద్ధవిమానాల తయారీ




## తేజస్ ఉత్పత్తిని వేగవంతం చేసేందుకే: డిఫెన్స్ ప్యానెల్

**న్యూఢిల్లీ, మార్చి 4:** భారత్‌లో యుద్ధ విమానాల తయారీలోకి ప్రైవేట్ రంగం కూడా అడుగుపెట్టేందుకు మార్గం మరింత సుగమం అయింది. తాజాగా ఇందుకు సంబంధించి డిఫెన్స్ ఎంపవర్‌మెంట్ కమిటీ ఈ మేరకు పలు సూచనలు చేసింది. తేలికపాటి యుద్ధ విమానం తేజస్ ఉత్పత్తిని వేగవంతం చేసేందుకు అయిదుగురు సభ్యుల కమిటీని ఇటీవల నియమించిన విషయం తెలిసిందే. ఇది తాజాగా రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు నివేదిక సమర్పించింది. తాజాగా ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న వ్యక్తులు మాట్లాడుతూ రక్షణ మంత్రి ఈ సూచనల అమలును దశలవారీగా చేపట్టాలని తెలిపారు.

వాయుసేన చీఫ్ అమర్‌ప్రీత్‌సింగ్ కొన్ని నెలల నుంచి భారత్‌లో తేజస్ ఉత్పత్తి, డెలివరీల్లో జాప్యంపై బహిరంగంగానే విమర్శలు చేస్తున్నారు. ఓ పక్క వాయుసేన ఆపరేషనల్ స్క్వాడ్రన్ల సంఖ్య పడిపోతుండటంపై కూడా ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

ఈ కమిటీకి రక్షణశాఖ కార్యదర్శి రాజేశ్‌కుమార్‌సింగ్ అధ్యక్షత వహించారు. తాజాగా ఇది స్వల్పకాల, మధ్యకాల, దీర్ఘకాలంలో తీసుకోవాల్సిన చర్యలతో తేజస్ తయారీల్లోని సమస్యలను అధిగమించవచ్చని పేర్కొంది. ముఖ్యంగా ప్రైవట్ రంగాన్ని భాగస్వామిని చేయడంతో ఈ సమస్యలను అధిగమించవచ్చని పేర్కొంది. వాయుసేన వచ్చే 20 ఏళ్లలో వివిధ వేరియంట్లకు చెందిన దాదాపు 350 తేజస్ విమానాలను వినియోగించాలని భావిస్తోంది. కానీ, అమెరికా నుంచి ఇంజిన్ల రాకలో జాప్యం, మందకొడి ఉత్పత్తి వంటి కారణాలతో ప్రణాళిక అమల్లో తీవ్ర జాప్యం చోటుచేసుకొంది.



## హింసాత్మక సూడాన్‌లో 200మందిపై అత్యాచారం

### మిలిటరీ, ప్రత్యర్థులు కూడా లైంగిక దురాగతాలు

**కైరో, మార్చి 4:** హింసప్రజ్వరిల్లుతున్న సూడాన్‌లో ఈఏడాదిప్రారంభంనుంచి ఇప్పటివరకూ 200 మందికిపైగా చిన్నారులు అత్యాచారానికి గురయ్యారని ఐక్యరాజ్యసమితి బాలల విభాగం వెల్లడించింది. మొత్తం 61,800 మంది చిన్నపిల్లలు ఇక్కడ యుద్ధం ప్రారంభం అయినప్పటి నుంచి అదృశ్యం అయ్యారని యునిసెఫ్ వెల్లడించింది. యుద్ధంలో ఇదొక జిమ్మిక్కుకింద చిన్నారులపై విచ్చలవిడిగా విజృంభించి అత్యాచారాలు చేసారని వెల్లడించింది. 221 మందిచిన్నపిల్లలు వీరిలో బాలురిని కూడా ఆర్మీ సిబ్బంది అత్యాచారాలుచేసారని ఉత్తర ఆఫ్రికా దేశంలో లింగవివక్ష ఆధారంగా హింస జరుగుతోందని యునిసెఫ్ వివరించింది. గత ఏడాది ఏప్రిల్ నుంచే సూడాన్‌లో యుద్ధం మొదలయింది. మిలిటరీ, ప్రత్యర్థి పారామిలిటరీ ర్యాపిడ్ సపోర్ట్ ఫోర్సెస్ మద్య హింస ప్రజ్వరిల్లింది. ఖర్టూన్‌తో పాటు దేశం చుట్టూకూడా హింస ప్రజ్వరిల్లింది. 20వేలమంది చనిపోయారని ఈ సంఖ్య మరింతగా పెరిగి ఉండవచ్చని యునిసెఫ్ వెల్లడించింది. సుమారు 14 మిలియన్ల ప్రజలు నిరాశ్రయులయ్యారని, దేశం దుర్భిక్షంలోకి నెట్టివేయబడిందని ప్రపంచ సంస్థ వెల్లడించింది. లైంగిక హింస, బలవంతపు బాల్యవివాహాలు, అత్యాచారాలుహింస దౌర్జన్యం పెరిగినట్లు తెలిపారు.

యునిసెఫ్ నివేదికల ప్రకారం 61,800 మంది చిన్నారులు నిరాశ్రయులయ్యారని యునిసెఫ్ తన నివేదికలో వివరించింది. చిన్నారులపై లైంగిక హింస కేసుల్లో 30శాతం మంది బాలురిపైనే జరిగాయి. ఐదేళ్లలోపు, నాలుగేళ్లలోపు పసికందులనుకూడా విడిచిపెట్టలేదన్నారు. గెడారెఫ్, కస్సాలా, గెజీరా, ఖర్టూన్, రివర్‌నైల్; నార్తరన్ స్టేట్; సౌత్ కోర్డోఫాన్, నార్త్ దార్‌ఫర్, వెస్ట్ దర్‌ఫర్‌ప్రాంతాల్లోనే ఎక్కువ చోటుచేసుకున్నాయి. 221 మంది చిన్నారులను రేప్‌చేసారని, 73 కేసులు ఈ ప్రభుత్వ హింసలో ఉంటే 71 కేసులు అత్యాచారాలుగానే నమోదయ్యాయి. పండ్లు కోసుకోడానికి వెళ్లిన చిన్నారులే లక్ష్యంగా మిలిటరీ సిబ్బంది ఈ అకృత్యాలకు పాల్పడినట్లు యునిసెఫ్ గుర్తించింది.

## బీహార్ బిజెపి చీఫ్‌గా మళ్లీ దిలీప్‌కుమార్ జైస్వాల్



**పాట్నా, మార్చి 4:** బీహార్ మాజీ మంత్రి సీనియర్ బిజెపి నాయకుడు దిలీప్‌కుమార్‌జైస్వాల్‌ను భారతీయ జనతాపార్టీ రాష్ట్రబిజెపి అధ్యక్షుడుగా మళ్లీ నియమించింది. ఈ ఏడాది అక్టోబరు నవంబరునెలల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న క్రమంలో బిజెపి సంస్థాగత పటిష్టతను కూడా చేపట్టింది. రాష్ట్ర రెవెన్యూ, భూసంస్కరణల విభాగంమంత్రిగా కేబినెట్ విస్తరణకు ముందే రాజీనామాచేసారు. మంగళవారం రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో జైస్వాల్‌ను రాష్ట్రబిజెపిచీఫ్‌గా ఎన్నుకున్నారు. సోమవారం జైస్వాల్ తన నామినేషన్‌ను ఎన్నికల అధికారి బిజెపి రాష్ట్ర కార్యదర్శి రాజేశ్‌శర్మకు అందచేసారు. పార్టీ కేంద్రనాయకత్వం మంత్రివర్గంనుంచి రాజీనామా చేయాలని దిలీప్‌ను ఆదేశించింది. వన్‌పర్సన్ వన్‌పోస్టు సూత్రావళి ఆధారంగా ఆయన్ను కేబినెట్‌కు రాజీనామాచేయాలని ఆదేశించి అనంతరం జరిగిన మీట్‌లో ఆయన్ను రాష్ట్ర చీఫ్‌గా ఎంపికచేసింది. పార్టీ హైకమాండ్‌తనకు గొప్ప బాధ్యతను అప్పగించిందని, అధినాయకత్వం తనపైఉంచిన విశ్వాసానికి అనుగుణంగా శక్తివంచలేకుండా పనిచేస్తానని దిలీప్ జైస్వాల్ అన్నారు. మూడేళ్లపాటు ఆయన బిజెపి రాష్ట్ర చీఫ్‌గా కొనసాగుతారు. కేంద్ర ఇందనశాఖమంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌ను ఈ ఎన్నికకోసం ముఖ్య పరిశీలకుడినగా పంపించారు. ఆయనతోపాటు బీహార్ బిజెపి ఇన్‌ఛార్జి వినోద్ తావ్డే, సహ ఇన్చార్జి దీపక్‌ప్రకాష్, బీహార్, కేంద్రమంత్రులు వచ్చారు. జిల్లా అధ్యక్షులు, బ్లాక్ అధ్యక్షులు ఇతర సీనియర్ నాయకులు అందరూ కూడా బిజెపి మండలి సమావేశానికి వచ్చారు.

మొత్తం 6వేలమందికిపైగా హాజరయిన ఈ సమావేశంలో రానున్న అసెంబ్లీ ఎన్నికలకు పార్టీ అనుసరించాల్సిన వ్యూహాన్ని చర్చించారు. కేబినెట్ విస్తరణ వెనువెంటనే బిజెపి రాష్ట్ర సమావేశం జరగడం గమనార్హం. గతంలో రాష్ట్రపార్టీ అద్యక్షుడుగాను, నితీశ్ కేబినెట్‌లో మంత్రిగాను రెండుపదవుల్లోకొనసాగారు. బిజెపి చీఫ్‌గా ఉన్న సామ్రాట్‌చౌదరిస్థానంలో ఆయన వచ్చారు. సామ్రాట్‌చౌదరికి డిప్యూటి సీఎంగా రావడంతో ఆయన రాజీనామాచేసారు. ఎన్డీయే కూటమిని సమన్వయంచేసుకుంటూ ఎన్నికల్లో తన వ్యూహాపటిమను నిరూపించాల్సిన అవసరం జైస్వాల్‌కు వెన్నంటి ఉంటుందని పార్టీ సీనియర్లు చెపుతున్నారు.

## అసెంబ్లీలో పాన్ ఉమ్మిన ఎమ్మెల్యే..

### పిలిచి వార్నింగ్ ఇచ్చిన స్పీకర్!

### సిబ్బందితో కలిసి శుభ్రంచేసిన సభాపతి



**లక్నో, మార్చి 4:** ఉత్తరప్రదేశ్ అసెంబ్లీలో బడ్జెట్ సమావేశాలు జరుగుతున్న సందర్భంగా మంగళవారం ఒక సంఘటనపైస్పీకర్ సీరియస్ అయ్యారు. ఓ ఎమ్మెల్యే సమావేశాలు జరుగుతుండగానే పాన్‌మసాలా నమిలి హాలులోనే ఉమ్మేశాడు. లంచ్ విరామంలో అది గమనించిన స్పీకర్ సతీష్‌మహానా సిబ్బందితోకలిసి శుభ్రం చేసారు. లంచ్ తర్వాత సెషన్‌ప్రారంభంకాగానే ఉమ్మివేసిన ఘటనపై సీరియస్‌గా స్పందించారు. సభ్యులు సభాప్రాంగణాన్ని మరింత పరిశుభ్రంగా ఉంచాలనికోరారు. అసెంబ్లీ హాలులో ఉమ్మివేసిన ఎమ్మెల్యే ఎవరో తనకు తెలుసనని విడియోలో చూసానన్నారు. ఆ ఎమ్మెల్యే తనకు తానుగా తన దగ్గరుకువచ్చి వివరణ ఇవ్వాలని లేదంటే తాను తనఛాంబర్‌కు పిలవాల్సి ఉంటుందని హెచ్చరించారు. సభలో మరోసారి ఇలా జరక్కూడదని అందరూ బాధ్యతగా ఉండాలని కోరారు. విధాన సభ హాల్‌లో ఈ ఉదయం జరిగిన ఓఘటన మీకు చెప్పాలి. సభ్యుల్లో ఒకరు పాన్‌మసాలా నమిలి అక్కడే ఉమ్మేశారు. విషయం తెలియగానే నేను స్వయంగా వెళ్లి సిబ్బందితోకలిసిశుభ్రంచేసాను. అక్కడ ఉమ్మేసిన ఎమ్మెల్యే ఎవరో నేను విడియోలోచూసాను. ఆయన తనంతట తానుగా నాదగ్గరకు వచ్చి వివరణ ఇవ్వాలి. లేదంటే నేనే పిలవాల్సి వస్తుందని స్పీకర్ అన్నారు. ఇకనుంచి ఎవరైనా అలాచేయడంగమనిస్తే వెంటనేఅడ్డుకోవాలని, అసెంబ్లీని శుభ్రంగాఉంచడం మనందరి భాధ్యత అన్నారు.

## మద్యం మత్తులో దూషించాడని డ్రైవర్‌కు దేహశుద్ధి చేసిన అసోం మాజీ సిఎం కుమార్తె

**గౌహతి, మార్చి 4:** మద్యం మత్తులో తనను దూషించిన డ్రైవర్‌కు అస్సాం మాజీ సిఎం కుమార్తె దేహశుద్ధి చేసిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. తమ డ్రైవర్ మద్యం మత్తులో తనను దూషించాడని ఆరోపస్తూ అస్సాం మాజీ సిఎం ప్రఫుల్లకుమార్ మహంత కుమార్తె డ్రైవర్‌పై తీవ్రంగా విరుచుకుపడుతూ చెప్పుతోకొట్టారు. ప్రభుత్వ ఎమ్మెల్యే క్వార్టర్లలో ఆమె అతడిని కొడుతున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. దీనిపై ఆమె మాట్లాడుతూ ఆ డ్రైవర్ తమ వద్ద చాలా కాలంగా పనిచేస్తున్నాడని పేర్కొన్నారు. అతను ఎప్పుడూ మద్యం మత్తులో ఉండి తనను దుర్భాషలాడుతూ, వేధిస్తుంటాడని అన్నారు. అయినా కూడా అతడికి ఉన్న సమస్యల వల్ల అలా ప్రవరిస్తాడని తాము సహనంతో ఉంటామని, అలా ప్రవర్తించవద్దని ఎన్నిసార్లు చెప్పినా అతడిలో ఎటువంటి మార్పు రాలేదని అసహనం వ్యక్తం చేశారు. తను ఇంట్లో ఇండగా తలుపును గట్టిగా బాదుతూ బయటకు రావాలని దూషించాడని తెలిపారు. అందువల్లే అతడికి తగిన బుద్ధి చెప్పానని అన్నారు. అయితే డ్రైవర్ ప్రభుత్వ ఉద్యోగినా లేదా వ్యక్తిగతంగా ఏర్పాటుచేసుకున్న వ్యక్తా అనే విషయంపై స్పష్టత లేదు. అస్సాం గణపరిషత్ మాజీ అధ్యక్షుడు ప్రఫుల్లకుమార్ మహంత రెండుసార్లు అస్సాం ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు. ప్రస్తుతం ఆయన శాసనసభ్యుడు కాకపోయినా వారి కుటుంబం ప్రభుత్వానికి సంబంధించిన ఎమ్మెల్యే క్వార్టర్లలో నివాసం ఉండటానికి ప్రభుత్వం అనుమతి ఇచ్చింది.

# యాదాద్రిలో వైభవంగా సాగుతున్న బ్రహ్మోత్సవాలు



మంగళవారం స్వామి వారికి కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు చేస్తున్న హర్యానా గవర్నర్ దత్తాత్రేయ

## మల్లన్నను దర్శించిన హర్యానా గవర్నర్ దత్తాత్రేయ

**కొమురవెల్లి, మార్చి 4, ప్రభాతవార్త :** సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండల కేంద్రంలోని కొమురవెల్లి మల్లికార్జునస్వామిని దర్శించుకోవడానికి హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ మంగళవారం కుటుంబ సమేతంగా విచ్చేశారు. ఈ సందర్భంగా జిల్లాకలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి, సీపీ డాక్టర్ అనురాధ, ఆలయ ఈవో రామాంజనేయులు స్వాగతం పలికి పుష్పగుచ్చాలు అందజేశారు. ఆలయ అధికారులు స్వాగతం పలికి అనంతరం స్వామివారి వేద మంత్రాలతో పూర్ణకుంభమ్మతో స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు గర్భాలయంలో ప్రత్యేక పూజు చేసి అశీర్వాదం అందించి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా దత్తాత్రేయ కుటుంబ సమేతంగా స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఒగ్గు పూజారులచే పట్నం వేసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం గుట్టపై ఉన్న ఎలమ్మను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆయన వెంట మెదక్ ఎంపి రఘునందన్‌రావు, పార్టీశ్రేణులు, ప్రత్యేక అధికారి రామకృష్ణ, ప్రధానఅర్చకులు మహాదేవుని మల్లికార్జున్, ఒగ్గు పూజారులు తదితరులు పాల్గొన్నారు.

**కొండపోచమ్మకు మొక్కులు చెల్లించుకున్న దత్తాత్రేయ**

**జగదేవ్‌పూర్, మార్చి 4 ప్రభాతవార్త:** హర్యానా రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయ కుటుంబ సమేతంగా మంగళవారం జగదేవ్‌పూర్ మండల పరిధిలోని తీగుల్ నర్సాపూర్ గ్రామసమీపాన వెలసిన శ్రీ కొండపోచమ్మ అమ్మవారిని మెదక్ ఎంపి రఘునందన్‌రావుతో కలిసి దర్శించుకొని బోనం, పట్టువస్త్రాలను అమ్మవారికి సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అంతకు ముందు ఆలయ ఈఓ రవికుమార్, సిబ్బంది పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. కొండపోచమ్మ వద్ద ఫంక్షన్‌హాల్ ఏర్పాటుకు కృషి కొండపోచమ్మ ఆలయం వద్ద భక్తుల సౌకర్యార్థం ఫంక్షన్‌హాల్ ఏర్పాటు చేసేందుకు తగిన నిధులను మంజూరు చేసేవిధంగా కృషి చేస్తానని మెదక్ పార్లమెంట్ సభ్యుడు రఘునందన్‌రావు అన్నారు.

### వటపత్రశాయి అలంకారంలో కనుల విందుగా స్వామి

### ఉత్సవాలలో ప్రత్యేక ఆకర్షణగా సాంస్కృతిక కార్యక్రమాలు

**యాదగిరిగుట్ట, మార్చి 4 ప్రభాతవార్త:** ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో స్వామి వారి వార్షిక బ్రహ్మోత్స వాలు అత్యంత వైభవముగా జరుగుతున్నాయి. ఈ బ్రహ్మోత్స వములలో భాగంగా మంగళవారం ఉదయం స్వామి వారి ఆల యములో నిత్యారాధనల అనంతరము ఉదయం గం.900లకు స్వామి వారు వటపత్రశాయి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు స్వామి వారిని వటపత్రశాయి అలంకారంలో అలంకరించి ఆలయ ప్రధానార్చకులు ఉప ప్రధానార్చకులు, యజ్ఞాచార్యులు, వేద పండితులు, అర్చక బృందము, పారాయణీకులు మేళ తాళాలు మంగళ వాయిద్యాలు వేద పారాయణ నడుమ ఆలయ మాడవీధులలో ఊరేగింపు సేవ నిర్వహించి ఆలయ తూర్పు రాజగోపురం ముందు స్వామి వారిని వేంచేపు చేసి ఆలయ ప్రధాన అర్చకులు నల్లందిగల్ లక్ష్మీనరసింహ ఆచార్యులు ఉప ప్రధానార్చకులు అర్చకులు స్వామివారి వైభవాన్ని వటపత్రశాయి అలంకార విశేషాలు భక్తులకు వివరించారు భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో స్వామివారిని సేవిస్తూ తరించారు. **వటపత్రశాయి అలంకార శేవ ప్రత్యేకత :** భక్తులను సంరక్షించడానికి స్వామివారు వివిధ అవతారములలో ఈ లోకములో అవతరించి భక్త కోటిని రక్షిస్తారని భక్తుల విశ్వసనీయమైన నమ్మకం వటపత్రశాయి. అనగా మట్టి ఆకుపై పవళించిన పరమాత్మ యొక్క బాలముకుంద స్వరూపం. **సాయంకాల కార్యక్రమములు :** హంస వాహన శేవలో భక్తులకు దర్శనం ఇచ్చిన స్వామివారుసాయంకాలము 700 గంటలకు స్వామి వారిని హంస వాహన శేవ లో అలంకరించి తిరుమాడ వీధులలో ఆలయ ప్రధానార్చకులు, ఉప ప్రధానార్చకులు, యజ్ఞాచార్యులు, వేదపండితులు, అర్చక బృందం, పారాయణీకులు అత్యంత వైభవముగా ఊరేగింపు వేడుక నిర్వహించారు. స్వామి వారి బ్రహ్మోత్స వములలో నిర్వహించు సాంస్కృతి కార్యక్రమములలో భాగంగా మంగళవారం శ్రీరామభక్త భజన మండలి, రాయగిరి వారిచే భజన నిర్వహించారు సాయిబాబా సేవా సమితి, రామంతాపూర్ వారిచే భజన నిర్వహించారు. ఆలయ ఆస్థానం విద్వాంసులు చే మంగళవాద్యం నిర్వహించారు. ఆలయ ఆస్థానం విద్వాంసులు చే వైదిక ప్రార్థన నిర్వహించారు విజయకుమారాచార్య స్వామి, హైదరాబాద్ వారిచే నృసింహ అవతార వైభవము వాహన సేవల గూర్చి ప్రవచనము ఉపన్యాసం నిర్వహించారు శ్రీమతి వేదవతి భాగవతారిణి, ఒంగోలు వారిచే సితారామ కళ్యాణము హరికథా గానము నిర్వహించారు. భువనగిరి నుండి సిరి కూచిపూడి నృత్యాలయం నిర్వహించారు, సి.హెచ్.రఘునందన్, వేములవాడ వారిచే భక్తి సంగీతం నిర్వహించారు సాయంకాలము గం.600ల నుండి రాత్రి గం.900ల వరకు ప్రముఖ సినీ సంగీత దర్శకులు మాధవ పెద్ది సురేష్ మరియు వారి బృందం ప్రముఖ సినీ నేపథ్య గాయకులచే భక్తి సంగీత విభావరి నిర్వహించారు. ఈ వేడుకలలో ఆలయ అనువంశిక ధర్మకర్త బి.నరసింహమూర్తి, ఆలయ కార్యనిర్వహణా ధికారి ఎ.భాస్కరరావు, డిప్యూటీ ఈవో దోర్బల భాస్కర్ శర్మ, ఏఈవోలు గజవెల్లి రఘు, రమేష్ బాబు.ఆలయ అధికారులు ఆలయ సిబ్బంది,భక్తులు పాల్గొని స్వామి వారిని దర్శించుకుని సేవించుకున్నారు.





మంగళవారం వటపత్రశాయి అలంకారంలో మాడమీధులలో విహరిస్తున్న లక్ష్మీ నరసింహస్వామి, ఊరేగింపులో సాంస్కృతిక కార్యక్రమాలు



మంగళవారం ప్రజావాణీలో దరఖాస్తులను స్వీకరిస్తున్న డా.చిన్నారెడ్డి.

## ప్రజావాణికి 401దరఖాస్తులు

**హైదరాబాద్ (బేగంపేట), మార్చి 4,ప్రభాతవార్త :** మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్‌లో మంగళవారం నిర్వహించిన ప్రజావాణీ కార్యక్రమంలో మొత్తం 401దరఖాస్తులు అందాయి.వీటిలో పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖకు సంబంధించి 60దరఖాస్తులు, విద్యుత్‌శాఖకు సంబంధించి 38దరఖాస్తులు, రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 40దరఖాస్తులు, ఇందిరమ్మ ఇండ్ల పథకం కోసం 216 దరఖాస్తులు వచ్చాయి. ఇతర శాఖలకు సంబంధించి 47దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలియజేసారు. ప్రజావాణీ ఇంచార్జి, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ ఛైర్మన్ డా.జి.చిన్నారెడ్డి దరఖాస్తులు స్వీకరించి ప్రజల సమస్యలు విని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్యలను వెంటనే పరిష్కరించారు.

### డబ్బులు రాకపోవడంతో ఎటిఎంకు నిప్పు

## కాలి బూడిదైన 7 లక్షల నగదు

**అత్తాపూర్ మార్చి4,ప్రభాతవార్త :** ఏటీఎంలో డబ్బుల చోరీకి విఫలయత్నం చేసిన దుండగులు నగదు రాకపోవడంతో ఏటీఎం మిషన్‌కు నిప్పు పెట్టడంతో ఏడు లక్షలనగదు కాలి బూడిద అయింది. ఈ సంఘటన మైలార్ దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని మధుబన్‌కాలనీలో ఆలస్యంగా మంగళవారం వెలుగు చూసింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మధుబన్ కాలనీ వద్ద ఉన్న ఎస్బిఐ ఏటీఎంలోకి ఆదివారం రాత్రి చొరబడిన దొంగలముఠా నగదు చోరీకి విఫలయత్నం చేసింది. దీంతో ఏటీఎం మిషన్ పగలగొట్టడానికి ప్రయత్నించి విఫలమయ్యారు. అనంతరం దుండగులు పెట్రోల్ పోసి మిషన్‌కు నిప్పంటించారు. మంటల్లో మిషన్, 7 లక్షల కరెన్సీ నోట్లు కాలి బూడిద అయ్యాయి. నిర్వాహకులు ఆలస్యంగా ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు మంగళవారం ఇన్‌స్పెక్టర్ నరేందర్ పేర్కొన్నారు. ఎస్ఓటి పోలీసులు సీసీ కెమెరాలు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు.



కాలిపోయిన ఎటిఎం



మంగళవారం గాంధీ ఆసుపత్రి వార్డులలో తనిఖీ జరుపుతున్న మంత్రి దామోదర రాజనరసింహ

## గాంధీ ఆస్పత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన ఆరోగ్య మంత్రి

### వార్డులలో రోగులతో మాట్లాడి వివరాలు సేకరణ

### రోగుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదన్న మంత్రి

**సికింద్రాబాద్, మార్చి 4 ప్రభాతవార్త:** పేద రోగులకు వైద్య సేవలు అందించే డాక్టర్లు, సిబ్బంది విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. మంగళవారం గాంధీ ఆసుపత్రిని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కె.రాజేష్ రెడ్డి, డీఎంఈ డాక్టర్ నరేంద్ర కుమార్, గాంధీ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజకుమారిలతో కలిసి ఆయన ఆస్పత్రిలోని ఓపి విభాగంలో ఫార్మసీ, డయాగ్నొస్టిక్స్, ఎక్స్ రే, స్కానింగ్ కేంద్రాలను పరిశీలించారు. అనంతరం మాతా, శిశు సంరక్షణ భవనంలోని ఐవిఎఫ్ కేంద్రం సందర్శించారు. వార్డులలోకి వెళ్లి రోగులతో మాట్లాడి, వైద్య సేవలు ఎలా ఉన్నాయి అని అడిగి తెలుసుకున్నారు. సంతాన సాఫల్యత కోసం వచ్చే తల్లిదండ్రులకు అందిస్తున్న సేవలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పిల్లలు లేని దంపతులకు ఐవీఎఫ్ కేంద్రం ఒక వరం లాంటిదని ఆయన అన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఎంతో నమ్మకంతో సర్కారు దవాఖానకు పేద రోగులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులకు, సిబ్బందికి సూచించారు.

దవఖానాలో మౌలిక సదు పాయాలను మెరుగుపరిచేందుకు అన్ని విధాల సహకరి స్తున్నామని అన్నారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యాన్ని సహించబోమని, అలాంటి వారికి షోకాజ్ నోటీసు జారీ చేసి శాఖపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉత్తర తెలంగాణలో బిజెపి గెలవడం ఒక చరిత్ర

### రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మార్చి4:** కరీంనగర్-మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి గెలవడం ఒక చరిత్ర అని ఆ పార్టీ కీలక నేత, రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె.లక్ష్మణ్ అన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ మల్క కొమురయ్య గెలుపుతో ఉత్తర తెలంగాణలో బిజెపి చరిత్ర సృష్టించిందని అన్నారు. ఎవరికీ అవకాశం లేకుండా మొదటి ప్రాధాన్యత ఓట్లతోనే తాము గెలిచామని అన్నారు. టిచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో గతంలో బిజెపి గెలవలేదని, ఈ గెలుపుతో చరిత్ర తిరగ రాశామని అన్నారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లు తీవ్రంగా కృషి చేస్తున్నారని తెలిపారు. కిషన్‌రెడ్డి,బండి సంజయ్‌ను విమర్శించే వారంతా ముందు రాష్ట్ర అభివృద్ధికి వారేం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీలు అమలు చేయలేక చేతులెత్తేసి ప్రజల దృష్టిని మరల్చడానికి కిషన్‌రెడ్డిపై విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. పాలన చేతకాక అయోమయం, గందరగోళంతో రాష్ట్రాన్ని కాంగ్రెస్ సర్కార్ అధోగతి పాలు చేస్తోందని దుయ్యబట్టారు. రీజినల్ రింగ్ రోడ్డు ప్రాజెక్ట్ ముసుగులో గత ప్రభుత్వం లోని బీఆర్ఎస్ నేతలు లబ్ధి పొందారని, ఆ ప్రాజెక్ట్ ఉత్తర భాగం రైతులకు నష్టం చేశారని పేర్కొన్నారు. ఇక కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆ రైతులకు న్యాయం చేస్తామని ప్రియాంక గాంధీతో చెప్పించారని, ఇప్పటి వరకు న్యాయం చేయలేదని అన్నారు. ఉత్తర భాగం రైతులు అలైన్మెంట్ మార్చాలని అడిగితే పట్టించుకోని ముఖ్యమంత్రి దక్షిణ భాగంలో మాత్రం మార్చారన్నారు. దీనిలో ఆంతర్యం ఏంటి, రియల్ ఎస్టేట్ వ్యాపారంగా మార్చాలని అనుకుంటున్నారా అని ఆయన ప్రశ్నించారు. రిజనల్ రింగ్‌రోడ్డ్ ప్రాజెక్ట్ డీపీఆర్ లోపభూయిష్టంగా ఉంది అని ఆరోపించారు. కేసీఆర్ చేసిన తప్పిదాలే రేంత్‌రెడ్డి చేస్తున్నారని, కేసీఆర్‌కు పట్టినగతే రేవంత్‌కు పడుతుందన్నారు. ముందు వరంగల్ వేదికగా ప్రతిష్ఠాత్మకంగా ప్రకటించిన రైతుడిక్లరేషన్‌ను సమగ్రంగా అమలు చేసి చూపించాలని సవాల్ చేశారు. కాంగ్రెస్ నేతల్లో ఎవరికీ పరిపాలనపై అవగాహన లేదని విమర్శించారు. అంతా రేవంత్‌రెడ్డి సీటు ఎప్పుడు ఖాళీ అవుతుందా?ఎప్పుడు లాక్కుందామా? అనే చూస్తున్నారన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితం కాంగ్రెస్ ప్రభుత్వ పతనానికి నాంది కాబోతుంది అనివిమర్శించారు.

కాగా, అంతకు ముందు టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన మల్క కొమురయ్యకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ శుభాకాంక్షలు తెలియ జేశారు. తెలంగాణ బిజెపి చేస్తున్న అవిశ్రాంత పోరాటాన్నిఉపాధ్యాయులుగుర్తించి ఆదరిం చారని సంజయ్ అన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్‌లకు ఈ గెలుపు గుణపాఠం అని పేర్కొన్నారు.



మంగళవారం మీడియాతో మాట్లాడుతున్న రాజ్యసభసభ్యుడు కె.లక్ష్మణ్

# నీట్-2025 పరీక్ష ఏర్పాట్లపై సిఎస్ సమీక్ష

### మే 4న దేశవ్యాప్తంగా జరగనున్న పరీక్ష

**హైదరాబాద్, మార్చి 4, ప్రభాతవార్త:** ఆరాష్ట్రంలో దేశంలోని ప్రభుత్వ, ప్రైవేటు మెడికల్ కాలేజీల్లో ఎంబిబిఎస్ సీట్ల భర్తీ కోసం జాతీయ స్థాయిలో నిర్వహించనున్న నేషనల్ ఎలిజిబిలిటి కమ్ ఎంట్రన్స్ ఎగ్జామ్(నీట్)-2025పై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మంగళవారం సమీక్ష నిర్వహించారు. మే 4న జరగనున్న నీట్ పరీక్షకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. సమావేశంలో మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి దానకిషోర్, లా అండ్ ఆర్డర్ ఏడీజీపీ మహేశ్ భగవత్, ఆరోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టినా జెడ్ చొంగ్తు, ఆరోగ్య శాఖ కమిషనర్ ఆర్‌వి కర్ణన్, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి, స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ ఈవీ నరసింహారెడ్డి, మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ నరేందర్ ఇతర అధికారులు టెలికాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. పరీక్షల నిర్వహణలో రాష్ట్రానికి మంచి ట్రాక్ రికార్డు ఉందని, మౌలిక సదుపాయాలు, తగిన భద్రతా ఏర్పాట్లు ఉన్న ప్రభుత్వ భవనాలను గుర్తించి పరీక్ష నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సచివాలయం నుండి నీట్ పరీక్ష ఏర్పాట్ల పై జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, సీపీలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. కేంద్రీయ విద్యాలయాలు, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల వంటి ప్రభుత్వ భవనాలను వెంటనే గుర్తించి పరీక్ష నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. భూ క్రమబద్ధీకరణ పథకం(ఎల్ఆర్ఎస్) పురోగతిని కూడా సీఎస్ సమీక్షించారు. ఇప్పటి వరకు అందిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్లను ఆదేశించారు. ఈ నెల 31 వరకు క్రమబద్ధీకరణ రుసుము చెల్లించిన దరఖాస్తులకు రిబేట్ (రాయితీ)పై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. గతంలో నామ మాత్రపు ఫీజులు చెల్లించిన దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి ఆ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. జిల్లా కలెక్టర్లు ఎప్పటికప్పుడు టెలికాన్ఫరెన్స్ నిర్వహించి పురోగతిని కూడా పర్యవేక్షించాలని సీఎస్ సూచించారు.



## సిఏ ఇంటర్, ఫౌండేషన్ ఫలితాల్లో తెలుగు విద్యార్థుల హవా

### హైదరాబాద్‌కి చెందిన దీపాన్షి అగర్వాల్ ఆల్ ఇండియా టాపర్

### ఏపీకి చెందిన సోమనాథ్ శేషాద్రి నాయుడు ఆల్ ఇండియా 2వ ర్యాంక్

**హైదరాబాద్, మార్చి 4, ప్రభాతవార్త:** ఇనిస్టిట్యూట్ ఆఫ్ చార్టెర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా (ఐసిఏఐ) సిఏ ఇంటర్, ఫౌండేషన్ పరీక్ష ఫలితాలు మంగళవారం వెలువడ్డాయి. ఫలితాల్లో తెలుగు రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు తమ సత్తా చాటారు. హైదరాబాద్‌కి చెందిన అమ్మాయి దీపాన్షి అగర్వాల్ ఆల్ ఇండియా ఫస్ట్ ర్యాంక్ సొంతం చేసుకుంది. విజయవాడకు చెందిన తోట సోమనాథ్ శేషాద్రినాయుడు ఆల్ ఇండియా 2వ ర్యాంక్‌ను సాధించాడు. అలాగే తెలంగాణలోని హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రానికి చెందిన చేరాల సిరి సహస్ర సీఏ ఫలితాల్లో 35వ ర్యాంకు సాధించింది. ఉత్తరప్రదేశ్‌లోని హథ్రాస్‌కు చెందిన సర్థాక్ అగర్వాల్ మూడో ర్యాంక్ సాధించాడు. దేశ వ్యాప్తంగా 48,261మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 6781 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. జనవరి నెలలో ఈ పరీక్షలు నిర్వహించగా ఫలితాలను మంగళవారం ప్రకటించారు. దేశవ్యాప్తంగా కేవలం 14.05 శాతం మంది మాత్రమే ఉత్తీర్ణత సాధించారు.

## పంటలకు సరిపడా నీరు అందించండి: సిఎస్ శాంతికుమారి

**హైదరాబాద్, మార్చి 4, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో యాసంగి పంటలకు సరిపడా సాగు నీరు అందించాలని జిల్లా కలెక్టర్లను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఆదేశించారు. సచివాలయం నుండి అన్ని జిల్లాల కలె క్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ యాసంగి పంటలకు నీటి నిర్వహణ సమర్థవంతంగా జరిగేలా కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలన్నారు. గతేడాదితో పోలిస్తే నికర సాగు విస్తీర్ణం పెరిగినప్పటికీ నీటి లభ్యత సౌకర్యంగా ఉందన్నారు. రాబోయే పది రోజులలో విద్యుత్, నీటి సరఫరాను జాగ్రత్తగా సమన్వయం చేయాలన్నారు. జిల్లాల్లో స్థానిక సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించేందుకు మండల స్థాయి బృందాలను ఏర్పాటు చేయాలన్నారు. క్షేత్ర స్థాయిలో సమర్థవంతమైన నిర్వహణ ఉండేలా కలెక్టర్లు పర్యవేక్షి ంచాలన్నారు. అలాగే రాష్ట్రంలో నీటి నిల్వలు, విద్యుత్ సరఫరా తగినంత పరిమాణంలో ఉన్నాయని, వాటిపై రైతులకు అవగాహన కల్పించాలని సీఎస్ సూచించారు. హాస్టళ్లలో విద్యార్థులకు మెరుగైన సదుపాయాలను కల్పించేందుకు ఉత్తమ పద్ధతులను ఎంచుకోవాలన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిర్మూలనపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు కార్యాచరణ రూపొందించాలని కోరారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్‌రావు, వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపి, ఇతర శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఎంబిఎస్ ఎండి సుఖేష్ గుప్తా సహా నలుగురిపై ఛార్జిషీట్ దాఖలు చేసిన ఇడి

**హైదరాబాద్, మార్చి 4, ప్రభాతవార్త:** తప్పుడు పత్రాలతో బంగారం కొనుగోలు కోసం రుణం పొంది, ఆనక దానిని ఎగ్గొట్టిన నేరంపై అరెస్టయిన ఎంబిఎస్ అధినేత సుఖేష్ గుప్తాతో పాటు ముసద్దీలాల్ జ్వెవల్లర్స్ సంస్థకు చెందిన మరో ముగ్గురిపై కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఈడీ) కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేసింది. వీరి వద్ద నుంచి ఇప్పటికే వంద కోట్ల రూపాయలకు పైగా బంగారం నగలను ఈడీ జప్తు చేయడం తెలిసిందే.

వీరంతా నేరం చేసినట్లు ఆధారాలు సేకరించిన ఈ డీ తాజాగా వీటిని కోర్టుకు ఛార్జిషీట్ ద్వారా అందించింది. అభియోగాలు మోపబడిన వారిలో సుఖేష్ గుప్తాతో పాటు కర్రి రవి ప్రసాద్, వల్లూరి మోహన్ కుమార్ కూడా వున్నారు.

## ఎల్ఆర్ఎస్ స్కీమును సద్వినియోగం చేసుకోండి

### శంషాబాద్ మున్సిపల్ కమిషనర్ సుమన్ రావు

**శంషాబాద్. మార్చి 4, ప్రభాతవార్త :** 2025లో లే అవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్ (ఎంఆర్ఎస్)ను అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకోవాలని శంషాబాద్ మున్సిపల్ కమిషనర్ సుమన్ రావు సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ స్కీంను పునరుద్ధరించిందని ఆయన తెలిపారు. అనధికార లేఅవుట్‌లను చట్టబద్ధం చేయడానికి. భూ యజమానుల కోసం అనేక ప్రయోజనాలను అందించడానికి ఈ పథకాన్ని ప్రభుత్వం రూపొందించబడిందని వివరించారు.

**ఎల్ఆర్ఎస్ 2025 ప్రయోజనాలు:** చట్టబద్ధమైన యాజమాన్యం ఎల్ఆర్ఎస్ ద్వారా, భూ యజమానులు తమ స్థలాలకు చట్టబద్ధమైన హక్కులను పొందవచ్చు. ఇది భవిష్యత్ లావా దేవీలు. నిర్మాణ అనుమతులకు మార్గం సుగమం చేస్తుందని స్పష్టం చేశారు.

**నిర్మాణ అనుమతులు :** చట్టబద్ధమైనస్థలాలు నిర్మాణ అనుమతులను సులభంగా పొందగలవు, ఇది భవన నిర్మాణాలను వేగవంతం చేస్తుందన్నారు.

**బ్యాంకు రుణ సదుపాయాలు:** చట్టబద్ధమైన స్థలాలు బ్యాంకు రుణాలను పొందడంలో సులభతరం చేస్తాయి, ఇది భవన నిర్మాణం లేదా ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు ఆర్థిక సహాయం అందిస్తుంది.

**రిజిస్ట్రేషన్ ఛార్జీలపై 25 రాయితీ:** 2025 మార్చి 31వరకు, రిజిస్ట్రేషన్ ఛార్జీలపై 25 రాయితీని ప్రభుత్వం అందిస్తోంది, ఇది భూ యజమానులపై ఆర్థిక భారం తగ్గిస్తుందని సుమన్ రావు వివరించారు.

**సులభతరమైన రెగ్యులరైజేషన్ ప్రక్రియ:** కనీసం 10 రిజిస్ట్రేషన్‌చేసిన ప్లాట్లు ఉన్న లేఅవుట్‌లు ఇప్పుడు రెగ్యులరైజేషన్‌కు అర్హత కలిగి ఉం టాయన్నారు. ఇది అనేకమందిభూ యజమానులకు లాభదాయకంగాఉంటుందని తెలిపారు.శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని శాతం రాయి రెవిన్యూ పరిధిలో ఇది వర్తిస్తుందని అన్నారు.



ప్రెస్‌క్లబ్‌లో అభివాదం చేస్తున్న సాంస్కృతిక కళాకారులు

## ఇచ్చిన హామీని ప్రభుత్వం నిలబెట్టుకోవాలి

### లేదంటే అసెంబ్లీని ముట్టడిస్తాం : నిరుద్యోగ కళాకారుల సంఘం

**హైదరాబాద్, మార్చి 4,ప్రభాతవార్త:** తెలంగాణ ఉద్యమాన్ని ఉర్రూతాలూగించిన నిరుద్యోగ కళాకారులకు రాష్ట్ర సాంస్కృతిక సారథిలో ఉద్యోగాలిస్తామన్న హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకోవాలని. లేనిపక్షంలో త్వరలోనే అసెంబ్లీని ముట్టడిస్తామని తెలంగాణ నిరుద్యోగ కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు అనువోజు వెంకటేశం డిమాండ్ చేశారు. మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణ కళావేదిక రాష్ట్ర అధ్యక్షులు నకిరేకంటి కిరణ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి గజవెల్లి ప్రతాప్ మీడియాతో మాట్లాడారు. గత కెసిఆర్ ప్రభుత్వం కళాకారులను పట్టించుకొన్న పాపానపోలేదన్నారు. నాటి పిసిసి అధ్యక్షుడు, ప్రస్తుత సిఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ అధికారంలో కొచ్చిన వెంటనే 1500 మంది నిరుద్యోగ కళాకారులకు సాంస్కృతిక సారథి లో ఉద్యోగాలిస్తామని హామీనివ్వడమేకాక, మేనిఫెస్టోలో ఈ అంశాన్ని పొందుపరిచారని తెలిపారు. ఈ విషయమై సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, సాంస్కృతికశాఖ సారథి ఛైర్ పర్సన్ గుమ్మడి వెన్నెలకు విన్నవించుకోగా, త్వరలోనే కమిటీ వేస్తాం, నిరుద్యోగ కళాకారులను ఆదుకొంటామని చెప్తూ కాలయాపనతో జాప్యం చేయడం సరికాదన్నారు. కావున ప్రభుత్వం వెంటనే కళాకారులందరికీ ఉద్యోగాలిచ్చి వారి కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. ఈ సమావేశంలో కళావేదిక గ్రేటర్ హైదరాబాద్ ఇన్చార్జి ప్రవీణ్‌కుమార్, పాట మహేశ్ పాలాటిరాజు, మోతేరమేశ్ రాజోజు మధు ఎండిసలీం. శారద పాల్గొన్నారు.

# వరిసాగులో 50శాతం యూరియా వాడకం తగ్గే అవకాశం

## ఇరి డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ అజయ్ కోహ్లీ వెల్లడి



సమావేశంలో మాట్లాడుతున్న ఇరి డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ అజయ్ కోహ్లీ

**హైదరాబాద్ (అత్తాపూర్) మార్చి4,ప్రభాతవార్త :** ఫిలిప్పైన్స్‌లోని అంతర్జాతీయ వరి పరిశోధనా సంస్థ(ఇరి)లో పనిచేస్తున్న ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త మరియు ఆ సంస్థ పరిశోధన విభాగం డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ అజయ్ కోహ్లీ రాజేంద్రనగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం నిర్వహించిన "భవిష్యత్తు బాగు కోసం వరి పరిశోధన" అనే అంశంపై ఏర్పాటుచేసిన ప్రత్యేక సదస్సులో ముఖ్య వక్త గా పాల్గొన్నారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య ఆహ్వానం మేరకు ఫిలిప్పైన్స్ నుండి వచ్చిన ఆయన మంగళవారం వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు, పరిశోధనా విద్యార్థులను ఉద్దేశించి డాక్టర్ అజయ్ కోహ్లీ ప్రసంగించారు. ప్రస్తుతం వరిలో వాడుతున్న నత్రజనిని సగానికి సగం తగ్గించి దిగుబడులలో ఏమాత్రం తేడా రాకుండా పరిశోధనల ద్వారా ఈ నూతన వరి రకాలు అందుబాటులోకి వస్తే వరిలో యూరియా వినియోగం తగ్గడంతోపాటు భూమినాణ్యత మెరుగు పడి, మానవుని ఆరోగ్యం కూడా మెరుగుపడబోతున్నదన్నారు. ఈ సందర్భంగా వరల్డ్ ఫుడ్ ప్రైజ్ అవార్డు గ్రహీత డాక్టర్ సమరెండు మహంతి మాట్లాడుతూ ఆగ్నేయ ఆసియా దేశం అవసరాలకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్రంలో వరి రకాల సాగును ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ వరి పరిశోధనా సంస్థ సంచాలకులు డాక్టర్ మీనాక్షి సుందరం, వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిశోధన సంచాలకులు డాక్టర్ బలరాం, వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉన్నతాధికారులు, శాస్త్రవేత్తలు,పరిశోధనా విద్యార్థులు పాల్గొన్నారు.

## కెసిఆర్ అసెంబ్లీకి రాకపోవడంపై హైకోర్టులో పిటిషన్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మార్చి4:** బీఆర్ఎస్ అధినేత,ఎమ్మెల్యే కెసిఆర్ అసెంబ్లీకి రావట్లేదంటూ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. విజయ్ పాల్‌రెడ్డి వేసిన ఈ ప్రజా ప్రయోజన పిటిషన్‌పై కోర్టులో విచారణ జరిగింది. ప్రతిపక్షనేతగా ఉన్న కెసిఆర్, అసెంబ్లీ వేదికగా ప్రజా సమస్యలను లేవనెత్తాల్సిన బాధ్యత ఆయనపై ఉందని పిటిషనర్ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. కొన్ని నెలలుగా ఆయన అసెంబ్లీ సమావేశాల్లో పాల్గొనడం లేదని, ఇలా సమావేశాలకు హాజరు కాకుంటే పక్షంలో ప్రభుత్వం అనర్హుడిగా ప్రకటించవచ్చన్నారు. ఈ మేరకు అసెంబ్లీ కార్యదర్శికి ఆదేశాలు జారీ చేయాలని ధర్మాసనం ముందు వాదనలు వినిపించారు. కాగా, ఈ వ్యాజ్యంలో జోక్యం చేసుకోవడానికి కోర్టు పరిధి ఏంటని ధర్మాసనం ప్రశ్నించింది. ఈ పిటిషన్ అర్హత లేదని అసెంబ్లీ వ్యవహారాల తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. అయితే, కోర్టులు జోక్యం చేసుకోవచ్చని ఈ మేరకు వాదనలు వినిపించడానికి గడువు కావాలని పిటిషనర్ తరఫు న్యాయవాది కోరడంతో హైకోర్టు తదుపరి విచారణను ఏప్రిల్ 9కి వాయిదా వేసింది.

# నంబర్ ప్లేట్ లేకుండా తిరుగుతున్నా, దమ్ముంటే పట్టుకోండి

## ట్రాఫిక్ పోలీసులకు ద్విచక్ర వాహనదారుడి సవాల్

## నీ పాపం పండే రోజు వస్తుంది..ఎక్స్ వేదికగా వెల్లడించిన ట్రాఫిక్ పోలీసులు



**హైదరాబాద్, మార్చి 4, ప్రభాతవార్త:** జంట నగరాలలో రాంగ్ రూట్ డ్రైవింగ్, తప్పుడు నంబర్ ప్లేట్లు, నంబర్ ప్లేట్లు లేకుండా వెళ్లే వాహనాలు, ట్యాంపరింగ్ నంబ ర్ ప్లేట్ల వాహనాలపై ట్రాఫిక్ పోలీసులు చేబట్టిన స్పెషల్ డ్రైవ్ ఓవైపు కొనసాతుండగానే ఎస్ఆర్ నగర్‌కు చెందిన ఓ ద్విచక్ర వాహనదారుడు పోలీసులకు ట్విటర్ వేదిక గా సవాల్ విసిరాడు. తాను పది నెలలుగా నంబర్ ప్లేట్ లేని ద్విచక్ర వాహనంపై సంజీవరెడ్డి నగర్ పరిధిలో నిత్యం తిరుగుతూనే వున్నానని, ఇప్పటి వరకు తనను ఎవరూ పట్టుకోలేదని చెప్పడంతో పాటు దమ్ముంటే పట్టుకోవాలని కోరాడు. తనపేరు మిట్ వికెట్‌గా అతగాడు చెప్పుకోవడంతో పాటు తన వాహనాన్ని కూడా ఆ పోస్టులో వుంచాడు. దీనిపై ఎస్ఆర్ నగర్ ట్రాఫిక్ పోలీసులు కూడా తమదైన శైలిలో అతగాడికి ఘాటుగా సమాధానం ఇచ్చారు. అన్ని రోజులు నీవి కావు డియర్ మిడ్ వి కెట్, నీ పాపం పండే రోజు కూడా వస్తుంది, అప్పుడు దొరికిపోవడం ఖాయం అంటూ ఎక్స్ వేదికగా ఎస్ఆర్ నగర్ ట్రాఫిక్ పోలీసులు సమాధానం ఇచ్చారు. ఇదే సమయంలో నెటిజన్లు కూడా వాహన దారుడి పొగరుపై తీవ్రంగాస్పందించారు. ట్రాఫిక్ పోలీసులను సవాల్ చేస్తున్న సదరు వాహనదారుడిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

# నా ప్రశ్నకు సమాధానాలు ఇచ్చేలా ఆదేశించండి

## స్పీకర్‌కు హరీశ్‌రావు లేఖ

**హైదరాబాద్, మార్చి 4 ,ప్రభాతవార్త :** తాను అసెంబ్లీలో అడిగిన ప్రశ్నలకు వెంటనే సమాధానాలు ఇచ్చేలాసంబంధిత అధికారులను ఆదేశించాలని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు లేఖ రాశారు. గత అసెంబ్లీ సమావేశాల్లో తాను అడిగిన ప్రశ్నకు సమాధానం రాలేదన్నారు. నక్షత్రం గుర్తులేని ప్రశ్నలకు (అన్ స్టార్డ్ క్వశ్చన్స్) సమాధానాలు రాకపోవడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. అసెంబ్లీ బిజినెస్ రూల్స్ 52(1) ప్రకారం శాసనసభ్యులు అడిగిన నక్షత్రం గుర్తు లేని ప్రశ్నలకు రాతపూర్వక సమాధానాలను సభా టేబుల్ పై అందుబాటులో ఉంచాల్సి ఉంటుందని లేఖలో గుర్తుచేశారు. రాష్ట్ర, నియోజకవర్గం ప్రయోజనాల కోసం అసెంబ్లీలో ప్రశ్నలు అడగటం, సకాలంలో వాటికి సమాధానాలు పొందడం శాసనసభ సభ్యుల హక్కు అన్నారు. అందువల్ల తాను అడిగిన ప్రశ్నలకు వెంటనే సమాధానాలు ఇచ్చేలా సంబంధింత అధికారులను ఆదేశించాలని లేఖలో స్పీకర్‌ను కోరారు.

# సమ్మక్కసారలమ్మ జాతర, గోదావరి పుష్కరాలు ఘనంగా నిర్వహించాలి

## పురాతన దేవాలయాలను కాపాడాలి: ప్రీ బడ్జెట్ సమావేశంలో డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క



**హైదరాబాద్, మార్చి 4 ,ప్రభాతవార్త :** సమ్మక్క, సారలమ్మ జాతర, గోదావరి పుష్కరాలు ఘనంగా నిర్వహించాలని,పురాతన దేవాలయాలు పునరుద్ధరించాలి డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు.మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో ప్రీ బడ్జెట్ సమావేశంలో భాగంగా మంత్రి కొండా సురేఖతో కలిసి దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వందల కోట్ల రూపాయలతో చేపడుతున్న పనులు భవిష్యత్తులోనూ ఉపయోగపడేలా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. శాశ్వత ప్రాతిపదికన పనులు చేపట్టాలంటే ఇప్పటినుంచే అధికారులు అందుకు సంబంధించిన కసరత్తు ప్రారంభించాలని తెలిపారు.రాష్ట్రంలో టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతాలు ఉన్నందున దేశవ్యాప్తంగా పర్యాటకులను ఆకర్షించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని డిప్యూటి సిఎం మంత్రి సురేఖ అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో అర్బన్ పార్క్ లను అభివృద్ధి చేయడం ద్వారా ఐటీ ఉద్యోగులు వారాంతాల్లో సేద తీరేందుకు ఉప కరిస్తాయని తెలిపారు. టైగర్ రిజర్వ్ ప్రాంతాలు, అర్బన్ పార్కులు అభివృద్ధి చేసుకోవడం ద్వారా శాఖలకు ఆలయం సమకూరుతుందని తెలిపారు. పురాతన దేవాలయాలను పునరుద్ధరించే పనులను ఆర్కియాలజీ డిపార్ట్‌మెంట్ ఆయన సూచించారు. అటవీ హక్కు చట్టం ద్వారా గిరిజనులు సాగు చేసుకుంటున్న పోడు భూములకు పట్టాలు ఇచ్చాం వారు సాగు చేసుకుంటున్నా నేపథ్యంలో అటవీ శాఖ తో సమన్వయం లేకపోవడం మూలంగా కొన్ని ఇబ్బందులు తలెత్తుతున్నట్టు గుర్తించినట్లు చెప్పారు. గిరిజన రైతుల ఇబ్బందులను పరిష్కరించేందుకు, వివిధ పంటల సాగుతో అటవీ విస్తీర్ణాన్ని పెంచుకోవడం,సోలార్ విద్యుత్ ద్వారా గిరిజన రైతులు పంపుసెట్ల వినియోగం వంటి కార్యక్రమాల పై చర్చించేందుకు కొద్దిరోజుల్లోనే అటవీ, గిరిజన, ఉద్యాన, వ్యవసాయ, ఇంధన శాఖల అధికారులతో ఒక సమావేశం నిర్వహిస్తామన్నారు.ఉపాధి హామీ పథకాన్ని వినియోగించుకొని చెక్ డ్యాములు, ఇతర పనులు చేపట్టాలని డిప్యూటీ సిఎం సూచించారు. హైదరాబాద్ మహానగరం తో పాటు పరిసరాల్లో 59 అర్బన్ పార్కులు ఉన్నాయి, ఒత్తిడిలో జీవించే నగర ప్రజలు ఉపశమనం పొందేందుకు వీటిని అభివృద్ధి చేయాలని, అర్బన్ పార్క్ ల ద్వారా ఆదాయాన్ని పెంచుకునే మార్గాలను అన్వేషించాలని మంత్రులు సంబంధిత అధికారులను ఆదేశించారు. వన మహోత్సవం కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించి దీనిలో విద్యార్థులకు భాగస్వామ్యం కల్పించాలని సూచించారు. చిన్న చిన్న మొక్కలు కాకుండా రెండున్నర అడుగుల ఎత్తుకు తగ్గకుండా ఉన్న మొక్కలను నాటడం ద్వారా ఎక్కువ సంఖ్యలో బతికే అవకాశం ఉంటుందన్నారు. తెలిపారు. సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, అటవీశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ అహ్మద్ నదీం, దేవదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రమా అయ్యర్, అటవీశాఖ చీఫ్ కన్జర్వేటర్ డోబ్రియాల్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో 3 కోట్ల కోతులు.. హైకోర్టులో పిటిషన్ దాఖలు

## వాటిపై తీసుకున్న చర్యలపై సర్కార్‌కు హైకోర్టు ప్రశ్న

**హైదరాబాద్, మార్చి 4, ప్రభాతవార్త:** అడవుల్లో ఉండాల్సిన కోతులు ఈ మధ్య జనావాసాల్లో విచ్చల విడిగా సంచరిస్తున్నాయి. గుంపులు గుంపులుగా గ్రామాల్లో తిరుగుతూ ప్రజలను బెంబేలెత్తిస్తున్నాయి. ప్రధానంగా పంట పొలాలను ధ్వసం చేస్తున్నాయి. వాటిని తరిమిందేకు ప్రయత్నించిన వారిపై దాడులకు తెగబడుతున్నాయి. ఈ నేపథ్యంలో కోతుల బెడద నివారణకు తీసుకున్న చర్యలేంటో చెప్పాలని తెలంగాణ హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. కోతుల కారణంగా పంటలకు నష్టం వాటిల్లుతోందని.. మనుషులపై దాడులకు తెగబడుతున్నాయని తెలంగాణ రైతు సమస్యల సాధన సమితి అధ్యక్షుడు ఎం.మల్లన్న హైకోర్టుకు లేఖ రాయగా, ఈ ప్రజా ప్రయోజన వాజ్యంపై తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి సుజోయ్ పాల్, న్యాయమూర్తి రేణుక యారాలతో కూడిన డివిజన్ బెంచ్ మంగళశారం విచారణ చేపట్టి ఆదేశాలు జారీ చేసింది. నాలుగు వారాల్లోగా తీసుకున్న చర్యలపై వివరణ ఇవ్వాలని రేవంత్ సర్కార్‌ను ప్రభుత్వం ఆదేశించింది. కాగా రాష్ట్రంలో సుమారుగా 3 కోట్ల కోతులు ఉన్నాయని వాటి వల్ల గ్రామాల్లో నివసించే ప్రజలు, ముఖ్యంగా రైతులు మానసికంగా, ఆర్థికంగా చాలా సమస్యలను ఎదుర్కొంటున్నారని మల్లన్న తన లేఖలో వెల్లడించారు. గ్రామాల్లో సమస్య మరింత తీవ్రం అవుతోందని, పిల్లలు, మహిళలు కోతుల కారణంగా బయటకు వెళ్లటానికి భయపడుతున్నారన్నారు. కోతులు గుంపులు గుంపులుగా ఇళ్లలోకి చొరబడి మనుషులపై దాడులకు తెగబడుతున్నాయన్నారు. వేలాది ఎకరాల కూరగాయలు, పప్పుధాన్యాలు, మొక్క జొన్న, వేరుశనగ వంటి పంటలను నాశనం చేస్తున్నాయన్నారు. కోతుల ముప్పును పరిష్కరించడానికి అవసరమైన చర్యలు తీసుకునేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలని లేఖలో హైకోర్టును కోరారు. ప్రభుత్వం తరపున జీపీ పుర్ణచంద్రరావు వాదనలు వినిపిస్తూ గతంలో ఇదే అంశంపై పిల్ దాఖలైందన్నారు. ఆ పిల్‌లో పూర్తి వివరాలతో కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేసినట్లు చెప్పారు. వాదనలు విన్న ధర్మాసనం ప్రస్తుత ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని గతంలోని పిల్‌తో జతచేయాలని రిజిస్ట్రీని ఆదేశించింది. అనంతరం విచారణను హైకోర్టు ధర్మాసనం వాయిదా వేసింది.

# ధర, నాణ్యత, సరఫరాను సమతుల్యంలో శ్రద్ధ వహించాలి

## విద్యుత్ రాష్ట్ర సలహా కమిటీ ఛైర్మన్ నాగార్జున

## మిగులు విద్యుత్ ఉన్నా కొనుగోలు చేయడం సరికాదన్న సభ్యులు

**హైదరాబాద్, మార్చి 4, ప్రభాతవార్త:** వివిధ రంగాల వినియోగదారులకు సరసమైన ధరకు నాణ్యమైన, నిరంతరాయ సరఫరా సమతుల్యం చేయడంలో శ్రద్ధ వహించాల్సిన అవసరం ఉందని విద్యుత్ రాష్ట్ర సలహా కమిటీ ఛైర్మన్ డాక్టర్ జస్టిస్ డి.నాగార్జున్ తెలిపారు. హైదరాబాద్‌లో మంగళవారం జరిగిన కమిటీ సమావేశంలో మాట్లాడుతూ విద్యుత్ అనేది చాలా సంక్లిష్టమైన అంశమన్నారు. పునరుత్పాదక వనరుల నుండి వచ్చే విద్యుత్ వైపు వెళ్లాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఇది గ్రిడ్ స్థిరత్వం మరియు గ్రిడ్ ఇంటిగ్రేషన్ విషయంలో కూడా ఉపయోగపడుతుందని తెలిపారు. అలాగే పంప్డ్ స్టోరేజ్ మోడ్, బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్‌లను ఉపయోగించి విద్యుత్ నిల్వ అవసరాలను తెరపైకి తెస్తుందని, ఈ రెండింటికీ గణనీయమైన పెట్టుబడి మరియు అభివృద్ధి అవసరమని పేర్కొన్నారు. అంతకు ముందు ప్రతిపాదిత టారిఫ్‌లపై యుటిలిటీల ప్రతినిధులు ప్రదర్శనలు ఇచ్చారు, వీటిలో టారిఫ్‌లో ఎటువంటి పెరుగుదల లేదు. సబ్సిడీ రూపంలో ప్రభుత్వ మద్దతు కూడా ప్రతిపాదించబడింది. కాగా స్టాండ్‌బై ఛార్జీలు, అదనపు సర్‌ఛార్జీలు, వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కారం వంటి వివిధ అంశాలపై తమ అభిప్రాయాన్ని మరియు సూచనలను అందించారు.

మిగులు విద్యుత్ ఉన్నప్పటికీ, డిస్కామ్‌లు విద్యుత్‌ను కొనుగోలు చేస్తున్నాయని, దీనివల్ల అధిక భారం పడుతోందని కొందరు సభ్యులు ఛైర్మన్ దృష్టికి తెచ్చారు. దీనిపై స్పందిస్తూ కొన్ని సమయాల్లో, విద్యుత్ అధికంగా ఉండటం మరియు పీక్ అవర్స్ సమయంలో సరఫరా తక్కువగా ఉంటుందని, ఇది విద్యుత్ ఎక్స్చేంజీల నుండి స్వల్పకాలిక కొనుగోళ్ల ద్వారా తీర్చబడుతుందని పంపిణీ సంస్థల అధికారులు అన్నారు. కొనుగోలు ఆర్థిక ధరకు వివేకవంతమైన ప్రాతిపదికన జరిగిందని నిర్ధారించుకోవడానికి ప్రతి ప్రయత్నం జరుగుతోందన్నారు. రాష్ట్రంలో విద్యుత్ పరిస్థితి బాగుందని, అయితే వినియోగదారుల స్థాయిలో సేవల నాణ్యతను మరింత మెరుగుపరచాల్సిన అవసరం ఉందని మరియు నష్టాలను తగ్గించాల్సిన అవసరం ఉందని మరి కొందరు సభ్యులు సూచించారు. ప్రభుత్వం నుండి బకాయిలను వీలైనంత త్వరగా వసూలు చేయాలని పేర్కొన్నారు. సమస్యలను పరిష్కరించడానికి మరియు ఈ రంగం మరింత అభివృద్ధి చెందడానికి ఇలాంటి మరిన్ని సమా వేశాలు నిర్వహించాలని వారు సూచించారు.

# రాష్ట్రానికి కరెంట్ టెర్రర్: రికార్డు స్థాయిలో డిమాండ్

## 17500 మెగావాట్లు దాటే అవకాశం

## విద్యుత్ డిస్కంలకు భారీ ఆర్థిక భారం

**హైదరాబాద్, మార్చి 4, ప్రభాతవార్త:** తెలం గాణలో పెరుగుతున్న ఎండల తీవ్రత దృష్ట్యా విద్యుత్తు డిమాండ్ ఎక్కువవుతుంది. రోజురోజుకూ విద్యుత్తు వినియోగం పెరిగిపోతుంది. ఫ్యాన్లు, ఏసీలు ఆన్‌లో ఉండటంతో ఒక్కసారిగా విద్యుత్తు డిమాండ్ పెరిగింది. దీంతో ఇప్పటికే రికార్డు స్థాయిలో విద్యుత్ నమోదు అవుతుండగా, ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో రాబోయే రోజుల్లో ఇది పీక్ స్టేజ్‌కు చేరుకునే అవకాశాలు కన్పిస్తున్నాయి. రాష్ట్రంలో ప్రస్తుతం 38 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. గత ఏడాదే రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు చూసిన రాష్ట్ర ప్రజలు ఈ ఏడాది అంతకుమించి ఎండలు ఉంటాయన్న వాతావరణ కేంద్రం ప్రకటనతో ఆందోళన నెలకొంది. గత 100, 125 ఏళ్లలో సగటు ఉష్ణోగ్రతల కంటే ఈ సమ్మర్ లో ఎక్కువ ఎండలు చూస్తారని ప్రజల్ని అలర్ట్ చేశారు. ఈ పరిస్థితుల్లో ఈ సీజన్‌లో విద్యుత్ డిమాండ్ క్రమంగా పెరుగుతుండడంతో, వేసవిలో గరిష్ఠ డిమాండ్ 17,500 మెగావాట్లను దాటే అవకాశం ఉందని విద్యుత్ శాఖ అంచనా వేసింది. గత నెల 26న అత్యధిక గరిష్ఠ డిమాండ్ 16,601 మెగావాట్లు నమోదైంది. గతేడాది మార్చి 8న అత్యధిక గరిష్ఠ డిమాండు 15,623 మెగావాట్లు ఉండగా, ఫిబవరి 26నే 16,601 మెగావాట్లు నమోదు కావడం విశేషం. రాష్ట్రంలో విద్యుత్ వినియోగం 2023-24తో పోలిస్తే ఈ 2024-25లో సగటున 17 పెరిగింది. పరిశ్రమ (హెచ్‌టీ)ల్లో 24 శాతం, ఇళ్లలో 18 శాతం, సేద్యంలో 10 శాతం మేర వినియోగం పెరిగిందనేది విద్యుత్ శాఖ అధికారవర్గాలు వెల్లడిస్తున్నాయి. వచ్చే ఏడాది రాష్ట్రానికి మొత్తం 98,319 మిలియన్ యూనిట్ల (మి.యూ.) కరెంటు అవసరం ఉంటుందని పంపిణీ సంస్థలు అంచనా వేస్తుండగా, 1.23 లక్షల మిలియన్ యూనిట్లు అందుబాటులో ఉండనున్నాయి. మొత్తం 98,319 మి.యూ. కరెంటు కొనుగోలుకు రూ.50,572 కోట్లు అవసరం. అంటే ఒక్కో యూనిట్ కొనుగోలుకు సగటు వ్యయం రూ.5.54 అవుతుంది. కొనుగోలుకే కాకుండా సరఫరా, పంపిణీ, ఇతర వ్యయాలకు మరో రూ.15,277 కోట్లు అవసరం. వీటితో కలిపి వచ్చే ఏడాది మొత్తం రూ.65,849 కోట్ల ఖర్చవుతుంది. అప్పుడు ఒక యూనిట్ కరెంటు సరఫరాకు సగటు వ్యయం (ఏసీఎస్) రూ.7.54 అవుతుంది.

ఈ నేపథ్యంలో విద్యుత్ పంపిణీ సంస్థలకు 2023-24లో రూ.6,350.71 కోట్ల నష్టాలను మూటగట్టుకున్నాయి. ఈ పరిస్థితుల్లో ఈ వేసవిలో విద్యుత్ డిమాండ్ భారీగా పెరుగుతుండటంతో, అందుకు సరిపడా కొనుగోలు చేసేందుకు పంపిణీ సంస్థలు మరింత భారీగా ఖర్చు చేయడం తప్పనిసరికానుంది.



మంగళవారం స్టేడియంలో ఏర్పాట్లు పరిశీలిస్తున్న హెచ్‌సిఏ ప్రెసిడెంట్ జగన్మోహన్‌రావు, సన్‌రైజర్స్ ప్రతినిధులు

# ఐపిఎల్‌కు ఉప్పల్ స్టేడియం ముస్తాబు

## అభిమానులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు

## టిక్కెట్ల విక్రయంలో పారదర్శకత పాటించాలి

## హెచ్‌సీఏ అధ్యక్షుడు అర్శనపల్లి జగన్ మోహన్ రావు

**హైదరాబాద్,మార్చి 4,ప్రభాతవార్త:** ఐపీఎల్18వ సీజనకు ఏర్పాట్లు శరవేగంగా జరుగుతున్నాయని హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) అధ్యక్షుడు అర్శనపల్లి జగన్ మోహన్‌రావు వెల్లడించారు. మంగళవారం ఉప్పల్ స్టేడియంలో సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్ఆర్‌హెచ్) యాజమాన్యంతో హెచ్‌సీఏ అపెక్స్ కౌన్సిల్ సభ్యులు ఐపీఎల్ ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జగన్ మోహన్ రావు మాట్లాడుతూ ఐపీఎల్ పాలకమండలి నిబంధనల ప్రకారం అభిమా నులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలని ఎస్ఆర్‌హెచ్ సిబ్బందిని ఆదేశించారు. గత ఏడాది కార్పొరేట్ బాక్సుల్లోని ఏసీలు, వాష్‌రూమ్స్ వల్ల కొన్ని చోట్ల తలెత్తిన సమస్యలు ఈసారి పునరావృతం కావద్దని సూచించారు. టిక్కెట్ల విక్రయం పూర్తి పారదర్శకంగా జరగాలని, స్టేడియంలో విక్రయించే ఆహార పదర్థాలు నాణ్యత బాగుండాలని, అధిక రేట్లకు విక్రయించవద్దని చెప్పారు. అనంతరం డ్రెసింగ్ రూమ్స్, కార్పొరేట్ బాక్సుల్లో జరుగుతున్న పనులను ఉపాధ్యక్షుడు దల్జిత సింగ్, సహాయ కార్యదర్శి బసవరాజు, కోశాధికారి సీజే శ్రీనివాస్, కౌన్సిలర్ సునీల్ కుమార్ తో కలిసి జగన్ మోహన్ రావు పర్యవేక్షించారు. ఈ సమావేశంలో బీసీసీఐ నుంచి వైభవ్, యువరాజ్, హెచ్‌సీఏ సీఈఓ సునీల్, ఎస్ఆర్‌హెచ్ నుంచి శరవణన్, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

# ఖర్గేతో డికెఎస్ భేటీ: కర్ణాటక రాజకీయాల్లో కొత్తపరిణామాలు!



**బెంగళూరు, మార్చి 4:** ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గేతో కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్ భేటీకావడం కర్ణాటక రాజకీయాల్లో ప్రాధాన్య తసంతరించుకుంది. రాష్ట్రంలో నాయకత్వ మార్పుపై ప్రచారం జరుగు తున్నవేళ వీరిద్దరి భేటీ చర్చనీయాంశంగా మారింది. అయితే ఖర్గేతో తన సమావేశం ప్రొటోకాల్‌కు సంబందించిన అంశమని శివకుమార్ తెలిపారు. ఆయన మా పార్టీ అధ్యక్షుడు,మా నాయకుడు ప్రొటోకాల్‌ప్రకారంఆయనను నేను రిసీవ్‌చేసుకోవాల్సి ఉంది అందుకే ఖర్గేను కలిసానని అన్నారు. బెం గళూరులో పార్టీ కొత్త కార్యాలయం శంకుస్థాపనకోసం ఆయనను ఆహ్వానిం చామని ఈ సందర్భంగా ఆయనతో ఎన్నో అంశాలపై చర్చించా అని డికె వెల్లడించారు. కర్ణాటక సీఎంగా డికె బాధ్యతలు స్వీకరిస్తారంటూ చాలా రోజు లుగా ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అందుకు ఆయన పార్టీ మారను న్నారంటూ వార్తలు వచ్చాయి. ఈక్రమంలోనే కాంగ్రెస్‌సీనియర్ నాయకుడు మాజీ సీఎం వీరప్పమొయిలీ కీలక వ్యాఖ్యలుచేసారు. డికె సీఎం కావడం ఖాయమని దీన్ని ఎవరూ అడ్డుకోలేరని అన్నారు. ఆయన సీఎం పదవి చేపట్టడం అనేది కాలపరిమితితో కూడుకున్నదని అయితే అది కచ్చితంగా జరు గుతుందని అన్నారు. వీరప్ప వ్యాఖ్యలపై సహాయక మంత్రి కెఎన్ రాజన్న స్పందించారు. ఇదికేవలం మొయిలీ వ్యక్తిగత అభిప్రాయం మాత్రమేనని దీనిపై అధిష్ఠానం నిర్ణయం తీసుకుంటుందన్నారు. ఇదే విషయమై డికె మాట్లాడారు. ఈ ప్రకటనలు ఆయన వ్యక్తిగతమని ఖర్గే నిర్ణయానికి తాను కట్టుబడి ఉన్నట్లు స్పష్టంచేసారు. అయినా వీరప్ప చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంవంగా మారాయి. ఇది జరిగిన కొన్ని గంటల వ్యవధిలోనే ఖర్గేతో డికె భేటీకావడంతో ఊహాగానాలు మరింత జోరందుకున్నాయి. త్వరలో ఆయన సీఎం పీఠంపై కూర్చోవడం ఖాయం అంటూ ప్రచారం జరుగుతోంది.

## ఆదాయపు పన్ను ఆఫీసర్లకు మరిన్ని అధికారాలు!



**న్యూఢిల్లీ, మార్చి 4:** ఆదాయపు పన్ను విభాగం అధికారులకు కొత్త అధికారాలు దఖలుపడనున్నాయి. ఇకపై వ్యక్తుల సోషల్‌మీడియా ఖాతాలు, ఈమెయిల్స్, ఆన్‌లైన్‌లోచేసిన పెట్టుబడులు, ట్రేడింగ్ ఖాతాల వివరాలనుసైతం వారు కోం ^వచ్చు. పన్ను ఎగవేతకు పాల్పడటం లేదా ఆదాయినికి మించి ఆస్తులు, నగదు బంగారం కలిగిఉన్నట్లు గుర్తిస్తే మీ ఖాతాలన్నింటినీ వారు తనిఖీచేయొచ్చు. కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొస్తున్న ఆదాయపు పన్ను బిల్లులో దీనికి సంబందించిన నిబంధనలను పొందుపరిచారు. ఆయానిబంధనలు ఐటి అధికారులకు కొత్త అధికారాలు తెచ్చాయి. ప్రస్తుతం అమలులో ఉన్న ఆదాయపు పన్ను చట్టం 1961 ప్రకారం ఇన్‌కమ్‌ట్యాక్స్ అధికారులకు కొన్ని పరిమితి అధికారాలుమాత్రమే ఉన్నాయి.


తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం
పురపాలక సంఘం ఆర్మూర్, జిల్లా : నిజామాబాద్
కొటేషన్ నోటీస్
E1/15/Quotation Notice/2025, తేది: 04.03.2025
ఆర్మూర్ పట్టణ పరిధిలో రోడ్లకు ఇరువైపుల మరియు డివైడర్లలో నాటిన మొక్కల కొమ్మలు రోడ్డు రవాణాకి అడ్డంకి అవుతున్నందున ఇట్టి రోడ్డు వైపుకు వచ్చిన కొమ్మలను కటింగ్ చేయుటకు కొటేషన్లు కోరుచున్నాము, కార్యాలయ ఆవరణలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయుటకు, రంజాన్ పండుగ సందర్భముగా ఎల్.ఇ.డి లైట్ల అద్దె రేటు కొరకు, టెంట్లు, కుర్చీలు, టేబుళ్ళు మరియు ఇతర టెంట్‌హౌస్ సామాగ్రి రేట్ల కొరకు, వేసవి కాలం నందు పట్టణములో వివిధ ప్రదేశములలో చలివేంద్రములు ఏర్పాటు చేయుటకు, స్వచ్ఛ సర్వేక్షన్ మరియు వివిధ ప్రభుత్వ కార్యక్రమాలపై కరపత్రాలు ప్రింటింగ్ చేయుటకు, వివిధ సైజుల ఫ్లెక్సీలు ఏర్పాటు చేయుటకు, నీటి సరఫరా విభాగము నందు 2025-26 ఆర్థిక సం॥నకుగాను యస్.యస్.ఆర్‌లో లేనివి అలమ్, క్లోరిన్‌గ్యాస్, పాలి అల్యూమినియం క్లోరైడ్, బ్లీచింగ్ పౌడర్, లైమ్ పౌడర్, లీకేజి మెటీరియల్స్, అన్ని రకాల మోటార్ల మరమ్మతులు, రివైండింగ్, ప్యానల్ బోర్డుల మరమ్మతులు, స్లూస్ వాల్వ్‌ల మరమ్మతులు, డబ్ల్యు.టి.పిలో వివిధ మరమ్మతు పనులు, మైనర్ రిపేర్లకు మరియు ఇతర వాటి రేట్ల కొరకు వివిధ సంస్థలు/కాంట్రాక్టర్ల నుండి కొటేషన్లు ఆహ్వానిస్తున్నాము. ఇట్టి కొటేషన్లు తేది: 07.03.2025 మ.3.00గం.లలోపు సమర్పించగలరు. తదుపరి వివరాల కొరకు కమీషనర్/మున్సిపల్ ఇంజనీర్ వారిని సంప్రదించగలరు.
సం/-. కమిషనర్, పురపాలక సంఘం, ఆర్మూర్.
DIPR.NO. 10838-PP/CL/ADVT/1/2024-25 తేది: 04.03.2025



CORTEVA agriscience NOTICE

Corteva Agriscience India Private Ltd brings to you an Imported 100% Water Soluble Mixture Fertilizer Grades in the brand names mentioned below in the state of Telangana. All the mentioned grades of Imported 100% Water Soluble Mixture Fertilizer grades are as per FCO notification No. S.O.2900E dated 24th Oct 2015 and its amendment dated 30th Dec 2017 issued by the Department of Agriculture Cooperation and Farmers Welfare, Ministry of Agriculture and Farmers Welfare, Govt. of India, New Delhi.

Grades:
1. Harvest More (N:P:K) 10:44:10
2. Harvest More (N:P:K) 11:05:41
3. Harvest More (N:P:K) 10:55:10
4. Harvest More (N:P:K) 05:05:45
5. Harvest More (N:P:K) 19:19:19

Salient Features of above grades:
1. Imported 100% Water Soluble Mixture Fertilizer
2. Improves Quality and Yield of the produce.
3. Suitable to use through Drip Irrigation method & Foliar application.

Available Packings: 1 Kg, 5 Kg, 10Kg, & 25 Kg.

Note: The supply and Sales of above mentioned Imported 100% Water Soluble Mixture Fertilizer grades will commence after 30 days of this advertisement.


# కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలలో ఆగని ఎటిఎంల దోపిడీలు

## ఉత్తరాది రాష్ట్రాల నేరగాళ్లపై తెలంగాణ, కర్ణాటక పోలీసుల జాయింట్ ఆపరేషన్

**హైదరాబాద్, మార్చి 4, ప్రభాతవార్త:** దక్షిణాది రాష్ట్రాలు కర్నాటక, తెలంగాణలో ఎటిఎంల దోపిడీలు ఆగడం లేదు. గత జనవరి నెలలో కర్నాటకలో గంటల వ్యవధిలో రెండు చోట్ల ఎటిఎంలను దోచుకుని అడ్డు వచ్చిన ఒక గార్డును కాల్చి చంపిన ముఠా అనంతరం బిహార్‌కు పారిపోతూ హైదరాబాద్‌లోనూ కాల్పులకు దిగడం తెలి సిందే. ఈ ఘటనలపై పోలీసు విచారణ నెలన్నర కావస్తున్నా ఇంతవరకు ఓ కొలిక్కిరాకముందే తాజాగా కర్నాటకలో మరో ఎటిఎంను దోచుకున్న అంతరాష్ట్ర నేరగాళ్ల ముఠా వెనువెంటనే రంగారెడ్డి జిల్లా మహేశ్వరంలో ఇంకో ఎటిఎంను లూటీ చేసింది. రెండు ఘటనల్లో 60 లక్షల రూపాయలను నేరగాళ్లు దోచుకోగా దీని తరువాత సోమవారం రాత్రి మైలార్‌దేవుపల్లిలో మరో ఎటిఎంను దోచుకునేందుకు యత్నించారు. కాగా ఎటిఎంల వరుస దోపిడీపై కర్నాటక, తెలంగాణ పోలీసు విభాగాలు సంయుక్తంగా విచారణ చేబట్టాయి. కర్నాటకలోని బీదర్ జిల్లాలో గత జనవరి నెల 17వ తేదీన రెండు చోట్ల ఎటిఎంలను దోచుకున్న మధ్యప్రదేశ్ రాష్ట్ర నేరగాళ్లు 60 లక్షల రూపాయలకు పైగా అపహరించి అడ్డువచ్చిన గార్డును కాల్చి చంపడం తెలిసిందే. అనంతరం అదే రోజు సాయంత్రం హైదరాబాద్‌లోని అఫ్జల్‌గంజ్‌లో ప్రైవేటు బస్సు ఆపరేటర్‌పైనా ఈ నేరగాళ్లు కాల్పులు జరిపి పారిపోయారు. ఈ నేర గాళ్లు మొదట బిహార్‌కు చెందిన వారుగా భావించగా ఆ తరువాత మధ్యప్రదేశ్‌కు చెందిన వారుగా నిర్ధారించినా ఇప్పటి వరకు పట్టుబ డలేదు. వీరి కోసం తెలంగాణ, కర్నాటకతో పాటు మధ్యప్రదేశ్, తెలంగాణ పోలీసులు గాలించినా ఎలాంటి ప్రయోజనం కలగలేదు. ఈ దోపిడీలు ఇంకా ఒక కొలి క్కి రాకముందే తాజాగా మహేశ్వరంలోని రావిర్యాలలో పాత తరహా భద్రత వ్యవస్థ కలిగిన ఎస్‌బిఐ ఎటిఎంను నలుగురు దుండగులు కారులో వచ్చి నాలుగు నిమిషా ల వ్యవధిలో దోచుకున్నారు. ఈ సందర్భంగా సిసి కెమెరాలపై నల్లటి స్ప్రే చల్లి, కరెంటు తీగలను కట్ చేశారు. ఈ సందర్భంగా 30 లక్షల రూపాయలు లూటీ అయ్యాయి. ఈ ఘటనకు ఒకరోజు ముందు కర్నాటకలోని హోస్‌కోటె సులిబెలిలో ఇదే తరహా భద్రత వ్యవస్థ కలిగిన మరో ఎస్‌బిఐ ఎటిఎంను కూడా దుండగులు ఇదే తర హాలో దోచుకుని అందులోని 30 లక్షల రూపాయలను అపహరించారు. కాగా కర్నాటకలో జరిగిన ఎటిఎం దోపిడికి వాడిన కారుకు ఎపి నంబర్ ప్లేట్ వుండగా మహేశ్వరంలో ఇంకో నంబర్ వుంది. ఈ లెక్కన నేరగాళ్లు తమ నేరాలు బయటపడకుండా వుండేందుకు కారు నంబర్ ప్లేట్లను మారుస్తున్నారని పోలీసులు నిర్ధారణకు వ చ్చారు. ఈ రెండు ఘటన తరువాత తాజాగా శివార్లలోని మైలార్‌దేవుపల్లిలో మధుబన్ కాలనిలో ఇంకో ఎస్‌బిఐ ఎటిఎంను దుండగులు టార్గెట్ చేశారు. అయితే ఈ ఎటిఎంను లూటీ చేసే క్రమంలో దుండగులు కట్టర్‌ను వాడగా కరంట్ షార్ట్ సర్క్యూట్ కావడంతో మంటలు చెలరేగాయి. దీంతో దుండగులు ఎటిఎంను వదిలి పారి పోయారు. ఈ నేరాన్ని పరిశీలించిన పోలీసులు కర్నాటకతో పాటు మహేశ్వరంలో ఎటిఎంలను దోచుకున్నది ఒకటే ముఠాగా భావిస్తున్నారు. ఈ ముఠా హిరియాణా కు చెందినదిగా అనుమానిస్తున్నారు. హరియాణా రాష్ట్రానికి చెందిన అంతరాష్ట్ర నేరగాళ్ల ఫోటోలతో కర్నాటక, తెలంగాణ పోలీసులు సంయుక్తంగా విచారణ చేబట్టారు.ఇటీవల కాలంలో కర్నాటకతో పాటు తెలంగాణలో వరుసగా ఎటిఎంల దోపిడీలు జరుగుతున్నాయి. ఈ రాష్ట్రాలతో నగదు చలామణి ఎక్కువగా వుండడం ఎటిఎంల దోపిడీ, లూటీలకు ప్రధాన కారణంగా పోలీసులు భావిస్తున్నారు. ఎటిఎంలను దుండగులు పక్కా పథకంతో దోచుకుంటున్న తీరు పోలీసులను సైతం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఎటిఎంలపై జరుగుతున్న దాడులు, దోపిడీల ఉదంతాలు అక్కడ వున్న భద్రత డొల్లగా వుందని తేటతెల్లం చేస్తోంది. ఎటిఎంల వద్ద సిసి కెమెరాల వ్యవస్థ వున్నా అవి దోపిడీలను నివారించలేక పోతున్నాయి. ఎటిఎంల వద్ద పాత భద్రతా వ్యవస్థకు బదులు కొత్త వ్యవస్థను ఏర్పాటు చేయాలని పోలీసులు చాలా కాలంగా చెబుతున్నా ఇది ఇంకా అందుబాటులోకి రాకపోవడం నేరగాళ్లకు వరంగా మారింది.

# 'రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్' సక్సెస్ మీట్

దక్షిణ భారత చలనచిత్ర పరిశ్రమలో ప్రముఖ నిర్మాణ సంస్థల్లో ఒకటైన ఎజిఎస్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్ మీద ప్రదీప్ రంగనాథన్ హీరోగా అశ్వత్ మారిముత్తు తెరకెక్కించిన చిత్రం 'రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్'. ఈ సినిమాలో అనుపమ పరమేశ్వరన్, కయాదు లోహార్ హీరోయిన్లుగా నటించారు. ఈ చిత్రాన్ని కల్పాతి ఎస్. అఘోరం, కల్పాతి ఎస్. గణేష్, కల్పాతి ఎస్. సురేష్ నిర్మించారు. ఫిబ్రవరి 21న వచ్చిన ఈ చిత్రం వంద కోట్ల క్లబ్బులో జాయిన్ అయింది. సినిమా బ్లాక్ బస్టర్ హిట్ అవ్వడంతో యూనిట్ అంతా కలిసి సక్సెస్ మీట్‌ను నిర్వహించింది. నిర్వహించిన ఈ సక్సెస్ మీట్‌లో ప్రదీప్ రంగనాథన్ మాట్లాడుతూ, 'ఓ ఫ్రెండ్‌కు మంచి సినిమా ఇవ్వాలని అశ్వత్ ఈ కథను మొదలు పెట్టారు. ప్రయత్నిస్తే కచ్చితంగా జరుగుతుంది అనే పాయింట్‌తో ఈ సినిమాను స్టార్ట్ చేశాం. మంచి సినిమాను చేయాలనే ఉద్దేశంతోనే మా నిర్మాత అర్చనా మేడం ఈ ప్రాజెక్ట్‌ను ప్రారంభించారు. ఈ సినిమాకు వచ్చిన రెస్పాన్స్‌ను థియేటర్లో చూసి అశ్వత్ ఎమోషనల్ అయ్యారు. తెలుగు ఆడియెన్స్ చూపించిన ప్రేమకు మేం ముగ్ధులం అయ్యాం. లియోన్ జేమ్స్ మంచి సంగీతాన్ని ఇచ్చారు. మాకు ఇంత పెద్ద హిట్ ఇచ్చిన తెలుగు ఆడియెన్స్‌కు థాంక్స్. అనుపమ పాత్రకు మంచి రెస్పాన్స్ వస్తోంది. అడాప్టెడ్ సన్ అంటూ నా మీద మీమ్స్ వేస్తున్నారు. నన్ను మీలో ఒకడిగా చేర్చుకున్నందుకు థాంక్స్. తెలుగు ఆడియెన్స్‌కి ఎప్పుడూ రుణపడి ఉంటాను' అని అన్నారు. అశ్వత్ మారిముత్తు మాట్లాడుతూ, 'రాజమౌళి నాకు స్ఫూర్తి. సినిమాలో ఎమోషన్ కనెక్ట్ అయితే అన్ని ప్రాంతాల వారికి కనెక్ట్ అవుతుందని ఆయన నిరూపించారు. ప్రేమ, స్నేహం, తల్లిదండ్రులు అనేది యూనివర్సల్ కాన్సెప్ట్. ఈ మూడు కూడా మా సినిమాలో ఉన్నాయి. అందుకే మా చిత్రాన్ని ఆడియెన్స్ ఇంత పెద్ద హిట్ చేశారు. నా టీం, హీరోతో ఉన్న స్నేహం వల్లే మా చిత్రం ఇంత బాగా వచ్చింది. మహేష్ బాబు ఓ మై కడవలే సినిమా గురించి ట్వీట్ వేయడంతో బాగా రీచ్ వచ్చింది. తెలుగు ఆడియెన్స్ అంతా ఆ సినిమాను చూశారు.



# నా కెరీర్‌లో గుర్తుపెట్టుకునే క్యారెక్టర్ 'రాబిన్‌హుడ్'

హీరో నితిన్ హైలీ యాంటిసిపేటెడ్ హీస్ట్ కామెడీ ఎంటర్ ట్రైనర్ రాబిన్‌హుడ్. శ్రీలీల కథానాయికగానటించింది. ఈ సినిమా మార్చి 28న థియేటర్లలో విడుదలకు సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో నట కిరీటి రాజేంద్రప్రసాద్ విలేకరుల సమావేశంలో రాబిన్‌హుడ్ విశేషాలు పంచుకున్నారు.



**రాబిన్‌హుడ్ జర్నీ ఎలా అనిపించింది?** సినిమా ఇండస్ట్రీకి వచ్చి 48 ఏళ్ళు అయ్యింది. రాబిన్‌హుడ్ చేశాక యాక్టర్‌గా నామీద నాకు కాన్ఫిడెన్స్ లెవల్ పెరిగింది. రాబిన్‌హుడ్ చూసాక నేను హీరోగా చేసిన ఎంటర్‌ట్రైనింగ్ సినిమాలు, ఆనాటి రోజులు ఆడియన్స్‌కి గుర్తుకు వస్తాయి. నేను హీరోగా నటించిన పాత రోజులు మళ్ళీ గుర్తుకు వచ్చాయి. ఈ సినిమా, క్యారెక్టర్ పట్ల చాలా హ్యాపీగా వుంది.

**రాబిన్‌హుడ్‌లో మీకు, నితిన్‌కి మధ్య కెమిస్ట్రీ ఎలా వుంటుంది?** ఇందులో ఇండియాలోనే హయ్యస్ట్ సెక్యూరిటీ ఏజెన్సీ నాది. నా ఏజెన్సీలో పని చేయడానికి హీరో వస్తాడు. ఇంతకంటే కథ చెప్పకూడదు (నవ్వుతూ) ఈ కాంబినేషన్‌లో చాలా అద్భుతంగా వుంటుంది.

**డైరెక్టర్ వెంకీ కుడుముల గురించి?** వెంకీ కుడుముల చాలా బిగ్ డైరెక్టర్ అవుతారు. ఈ మధ్య కాలంలో వన్ అఫ్ ది బెస్ట్ క్యారెక్టర్ రాబిన్‌హుడ్‌లో చేశాను. డైరెక్టర్ వెంకీ స్పెషల్‌గా ఈ క్యారెక్టర్‌ని నా గురించి రాసుకున్నారు. వర్క్ చేస్తున్నప్పుడే చాలా ఎంజాయ్ చేస్తూ చేసిన సినిమా ఇది. వెంకీ, త్రివిక్రమ్ దగ్గర అసిస్టెంట్‌గా చేశారు. ఆయన లక్షణాలు అన్నీ వచ్చాయి. డైలాగ్‌లో మంచి పంచ్ వుంటుంది. తను కథ చెప్పినప్పుడు చాలా ఎంజాయ్ చేశాను.

**రాబిన్‌హుడ్‌లో శ్రీలీల క్యారెక్టర్ ఎలా ఉండబోతోంది?** శ్రీలీల చాలా మంచి సినిమాలు చేస్తోంది. చాలా మెచ్యూర్ యాక్టర్‌గా కనిపించింది. ఇందులో ఆమె బిహేవియర్ నాకు చాలా నచ్చింది. ఇందులో ఫారిన్ నుంచి వచ్చిన తనకి సెక్యూరిటీ ఇచ్చే బాధ్యత మాది. చాలా సరదాగా వుంటుంది.

**మైత్రి మూవీ మేకర్స్ గురించి?** శ్రీమంతుడు సినిమా నుంచి వారితో నాకు మంచి అనుబంధం వుంది. సినిమా అంటే చాలా పాషన్ వున్న నిర్మాతలు.

**కొత్త దర్శకులకు మీతో వర్క్ చేయడం ఎలా వుంటుంది?** నాకు కొత్త పాత అని వుండవు, కొత్త దర్శకులు నాతో వర్క్ చేయడానికి చాలా ఇష్టపడతారు. అందరికంటేముందు నేనేసెట్స్‌లో అల్లరి చేస్తాను.



సాక్షి మాలిక్ నయా లుక్

# 'కింగ్‌స్టన్' ప్రి రిలీజ్ ఈవెంట్

కోలీవుడ్ ఇండస్ట్రీలో మ్యూజిక్ డైరెక్టర్‌గా, నటుడిగా, నిర్మాతగా రాణిస్తున్న యంగ్ హీరో జీవీ ప్రకాష్ కుమార్. విభిన్నమైన కథలతో ప్రేక్షకులను అలరిస్తున్న ఆయన తాజాగా కింగ్‌స్టన్ మూవీతో థియేటర్లలోకి రావడానికి సిద్ధమవుతున్నారు. ఫస్ట్ సీ అడ్వెంచర్ ఫ్యాంటసీ మూవీగా రూపొందుతున్న ఈ మూవీలో బ్యాచిలర్ తరువాత మరోసారి దివ్యభారతి, జీవీ ప్రకాష్ జంటగా కనిపించబోతున్నారు. ఈ మూవీకి కమల్ ప్రకాష్ దర్శకత్వం వహించగా, జీవీ ప్రకాష్ కుమార్ మ్యూజిక్ డైరెక్టర్‌గా, నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. జీ స్టూడియోస్‌తో పాటు జీవీ ప్రకాష్ కుమార్ తన సొంత బ్యానర్ ప్యారలల్ యూనివర్స్ పిక్చర్స్‌పై ఈ మూవీని నిర్మిస్తున్నారు. ఇప్పటికే సినిమా నుంచి రిలీజ్ అయిన ట్రైలర్ సినిమా అంచనాలను అమాంతం పెంచింది. తమిళ, తెలుగు భాషల్లో మార్చ్ 7న రిలీజ్ చేయబోతున్నారు. గంగ ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత మహేశ్వర్ రెడ్డి తెలుగులో సినిమాను విడుదల చేస్తున్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్లో కింగ్‌స్టన్ ప్రి రిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ వేడుకకు హీరో నితిన్, డైరెక్టర్ వెంకీ కుడుముల, మరో డైరెక్టర్ వెంకీ అట్లూరి, మైత్రి మూవీ మేకర్స్



రవిశంకర్ గెస్ట్‌లుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హీరో నితిన్ మాట్లాడుతూ, కింగ్‌స్టన్ ట్రైలర్ స్టన్నింగ్‌గా ఉంది. విజువల్స్ ఫెంటాస్టిక్‌గా ఉన్నాయి. ఇలాంటి స్పెక్టాకులర్ విజువల్స్ అందించినందుకు డైరెక్టర్ కమల్‌కు అభినందనలు. ట్రైలరే ఇలా ఉంటే, ఇంకా సినిమా ఎలా ఉంటుందో అనే ఆతృత పెరిగింది. నేను ఈ మూవీ కోసం ఈగర్‌గా వెయిట్ చేస్తున్నాను. కింగ్‌స్టన్ మూవీ మార్చ్ 7న రిలీజ్ కాబోతోంది. ఈ సినిమా ఖచ్చితంగా ప్రేక్షకులకు విజువల్ ఫీస్ట్ ఇస్తుందని నమ్ముతున్నాను. ఇది ఫస్ట్ సీ ఫాంటసీ అడ్వెంచర్ థ్రిల్లర్. సినిమా ఖచ్చితంగా బాగుండాలని, బాగా ఆడాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. దివ్య మీరు తెలుగు చాలా బాగా మాట్లాడారు. అందులో బ్లాక్ బస్టర్ సాంగ్స్, అవార్డులు వస్తూ ఉంటాయి. నువ్వు ఎలా మేనేజ్ చేస్తున్నావు? నీ సీక్రెట్ ఏంటి నాకు చెప్తే, నేను వెంకీ నేర్చుకుంటాము అన్నారు నితిన్. జీవీ ప్రకాష్ కుమార్ స్పందిస్తూ ఎలాంటి సీక్రెట్స్ లేవు సార్. నేను రోజు పని చేస్తాను అని చెప్పుకొచ్చాడు. అంటే మేము పని చేయమా అని సెటైర్ వేశారు నితిన్. మీరు యాక్టింగ్ ప్రిఫర్ చేస్తారా లేదంటే మ్యూజిక్ నా? అనే నితిన్ ప్రశ్నకు, మీరు నన్ను ప్రిఫర్ చేసినప్పుడు మ్యూజిక్, షూటింగ్ ఉన్నప్పుడు యాక్టింగ్ అన్నారు జీవీ ప్రకాష్ కుమార్. రాబిన్ హుడ్ బాగుందా? కింగ్‌స్టన్ బాగుందా? అనే ప్రశ్నకు, మీరంతా ఉన్నప్పుడు రాబిన్ హుడ్ బావుంది. మీరు వెళ్లిపోయాక కింగ్‌స్టన్ బాగుంది అని సరదాగా సమాధానం చెప్పారు. రాబిన్ హుడ్ మూవీకి మ్యూజిక్ బాగుందా? కింగ్‌స్టన్‌కు బాగుందా? నీ మూవీకి బాగా కొట్టుకున్నావా? అని నితిన్ అడగ్గా, రాబిన్ హుడ్ మూవీ మ్యూజిక్కే స్పెషల్. కామెడీ యాక్షన్ పోర్షన్ అద్భుతంగా ఉంది. నేను ఇప్పటికే సినిమా చూశాను.

# '8 వసంతాలు' లవ్ మెలోడీ సాంగ్


పాన్ ఇండియా నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ నిర్మించిన 8 వసంతాలు ఫణీంద్ర నర్సెట్టి దర్శకత్వం వహించిన కాన్సెప్ట్‌సెంట్రిక్ మూవీ. అనంతిక సనీల్‌కుమార్ లీడ్ రోల్ పోషించారు. ఇప్పటికే రిలీజైన ఫస్ట్ టీజర్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది. తాజాగా మేకర్స్ ఫస్ట్ సింగిల్ అందమా అందమాను విడుదల చేసి మ్యూజిక్ జర్నీ ప్రారంభించారు. సోల్ ఫుల్ నెంబర్స్‌కి పాపులరైన హేషమ్ అబ్దుల్ వహాబ్ ఒక అందమైన లవ్ మెలోడీని స్వరపరిచారు, ఇది ఒక యువకుడి మనసుని దోచుకున్న అమ్మాయి పట్ల అతని అనురాగాన్ని ప్రజెంట్ చేస్తోంది. విన్నవెంటనే కనెక్ట్ అయ్యే ఈ పాట ఆడియన్స్‌ని కట్టిపడేసింది. మెలోడిక్ అకౌస్టిక్ గిటార్ సోల్ ఫుల్ టచ్ తీసు



కొచ్చింది. ప్రతి వాయిద్యం లవ్ ఎమోషన్ డెప్త్ ప్రజెంట్ చేస్తోంది. వనమాలి రాసిన సాహిత్యం కవితాత్మకంగా వుంది. హేషమ్ అబ్దుల్ వహాబ్, ఆవాని మల్హర్‌తో కలసి మెస్మరైజింగ్‌గా ఈ పాటని ఆలపించారు. హను రెడ్డి, అనంతిక బ్యూటీఫుల్ కెమిస్ట్రీ షేర్ చేసుకున్నారు. విజువల్స్ పాటలానే ఆకట్టుకున్నాయి. నవీన్ యెర్నేని,వై రవిశంకర్ నిర్మించిన 8 వసంతాలు సోల్ ఫుల్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ ఇవ్వబోతోంది. అరవింద్ ములే ప్రొడక్షన్ డిజైన్‌ను, శశాంక్ మాలి ఎడిటింగ్‌ను పర్యవేక్షిస్తున్నారు. బాబాసాయి కుమార్ మామిడిపల్లి ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా వ్యవహరిస్తున్న ఈ చిత్రం ప్రేక్షకులను అద్భుతమైన కథనంతో ఆకట్టుకుంటుంది. నిర్మాతలు త్వరలో సినిమా విడుదల తేదీని అనౌన్స్ చేస్తారు. తారాగణం: అనంతిక సనిల్‌కుమార్, హను రెడ్డి, రవితేజ దుగ్గిరాల, సంజన, కన్నా, స్వరాజ్ రెబ్బాప్రగడ, సమీరా కిషోర్, సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: ఫణీంద్ర నర్సెట్టి, నిర్మాతలు: నవీన్ యెర్నేని, వై రవిశంకర్, బ్యానర్: మైత్రీ మూవీ మేకర్స్, సిఇఒ: చెర్రీ, సంగీతం: హేషమ్ అబ్దుల్ వహాబ్, డీఓపీ: విశ్వనాథ్ రెడ్డి, ప్రొడక్షన్ డిజైనర్: అరవింద్ మ్యూల్, ఎడిటర్: శశాంక్ మాలి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: బాబాసాయి కుమార్ మామిడిపల్లి
యాక్షన్ కొరియోగ్రఫీ: వింగ్ చున్ అంజి
పీఆర్వో: వంశీ శేఖర్
మార్కెటింగ్: ఫస్ట్ షో.

# 'పెళ్లి కాని ప్రసాద్' హిలేరియస్ టీజర్

సప్తగిరి అప్ కమింగ్ అవుట్‌అండ్‌అవుట్ ఎంటర్టైనర్ పెళ్లి కాని ప్రసాద్. ఈ చిత్రానికి అభిలాష్ రెడ్డి గోపిడి దర్శకత్వం వహిస్తున్నారు. విజన్ గ్రూప్‌కు చెందిన కె.వై. బాబు, థామ మీడియా ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్‌పై భాను ప్రకాష్ గౌడ్, సుక్కా వెంకటేశ్వర్ గౌడ్, వైభవ్ రెడ్డి ముత్యాల కలిసి నిర్మిస్తున్న ఈ చిత్రం మార్చి 21న థియేటర్లలో విడుదలకు సిద్ధమవుతోంది. చాగంటి సినిమాటిక్ వరల్డ్ ఈ చిత్రాన్ని సమర్పిస్తోంది. ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థ దిల్ రాజు శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ (ఎస్‌విసి) విడుదల చేస్తుంది. ఈ రోజు రెబల్ స్టార్ ప్రభాస్ ఈ సినిమా టీజర్‌ని లాంచ్ చేశారు.



"ప్రసాద్ అనే నేను.. కట్నం శాసనాల గ్రంథంలో ఉన్న రూల్స్ అండ్ రెగ్యులేషన్స్‌కు గౌరవం ఇస్తూ తరతరాలుగా కట్నం విషయంలో మా తాతముత్తాతలు ఫాలో అవుతున్న షరతులకు కట్టుబడి ఉంటానని మా తాతముత్తాతల మీద ప్రమాణం చేస్తున్నా" అంటూ సప్తగిరి చెప్పే డైలాగ్స్‌తో ప్రారంభమైన టీజర్ ఆద్యంతం నవ్వులు పూయించేలా సాగింది. శాసనాల గ్రంథం ప్రకారం అతను పెళ్లి చేసుకోవ డానికి కనీసం 2 కోట్ల రూపాయలు కట్నం తీసుకోవాలి. అంతకన్నా తక్కువ అయితే కుదరదు. మరో సవాల్ ఏమిటంటే, కట్నం నగదు రూపంలో చెల్లించాలి. ఇంత కఠినమైన పరిస్థితులలో సప్తగిరి పెళ్లి కాని ప్రసాద్ (శాశ్వత బ్రహ్మచారి)గా ఎప్పటికీ ఉంటాడా? పెళ్లి అవుతుందా? అనేది చాలా హిలేరియస్‌గా ప్రజెంట్ చేశారు. సప్తగిరి తన అద్భుతమైన కామెడీ టైమింగ్‌తో ఆకట్టుకున్నారు. ప్రియాంక శర్మ హీరోయిన్ పాత్రలో నటిస్తుండగా, మురళీధర్ గౌడ్, లక్ష్మణ్ కీలక పాత్రల్లో అలరించారు. సుజాత సిద్ధార్థ్ సినిమాటోగ్రఫీ రిచ్‌గా వుంది. శేఖర్ చంద్ర నేపథ్య సంగీతం ఫన్‌ని మరింత ఎలివేట్ చేసింది. మధు ఎడిటర్. హ్యూమర్, సోషల్ కామెంటరీతో అలరించిన ఈ టీజర్ సినిమాపై అంచనాలని పెంచింది. తారాగణం: సప్తగిరి, ప్రియాంక శర్మ, మురళీధర్ గౌడ్, లక్ష్మణ్, అన్నపూర్ణమ్మ, ప్రమోదిని, బాషా, శ్రీనివాస్, ప్రభావతి, రోహిణి, రాంప్రసాద్, సాంకేతిక సిబ్బంది: స్క్రీన్ ప్లే అండ్ దర్శకత్వం: అభిలాష్ రెడ్డి గోపిడి, నిర్మాతలు: కెవై.బాబు (విజన్ గ్రూప్), భాను ప్రకాష్ గౌడ్, సుక్కా వెంకటేశ్వర్ గౌడ్, వైభవ్ రెడ్డి ముత్యాల.

# 7న 'రా రాజు'

మొహాలు చూపించకుండా సినిమాను తీయడం అనేది మామూలు సాహసం కాదు. ఆర్టిస్టుల్ని చూపించకుండా కేవలం కథ, కథనాల మీదే నడిచే సినిమా ఇది. శ్రీమతి పద్మ సమర్పణలో శ్రీ పద్మిణి సినిమాస్ బ్యానర్ మీద బి.శివ ప్రసాద్ తెరకెక్కించిన చిత్రం 'రా రాజా'. ఇలాంటి అద్భుతమైన ప్రయోగం చేసి మెప్పించేందుకు రెడీ అయింది 'రా రాజా' టీం. ఈ చిత్రానికి బూర్లే హరి ప్రసాద్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా, కిట్టు లైన్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రాన్ని మార్చి 7న భారీ ఎత్తున రిలీజ్ చేయబోతోన్నారు. ఈ క్రమంలో చిత్ర యూనిట్ మీడియా ముందుకు వచ్చింది. ఈ కార్యక్రమంలో దర్శకుడు బి. శివ ప్రసాద్ మాట్లాడుతూ, 'నిర్మాతగా సినిమాలు చేస్తున్న టైంలో నా మైండ్‌లోకి వచ్చిన పాయింట్‌ను కథగా మార్చాను. అలా అనుకోకుండానే నేను దర్శకుడిగా మారిపోయాను. ఈ సినిమా చాలా బాగా వచ్చింది. ఇప్పటి వరకు చూసిన వారంతా మెచ్చుకున్నారు. ఈ చిత్రం మార్చి 7న రాబోతోంది.అందరూ చూసి ఆదరించాలని కోరుకుంటున్నాను' అని అన్నారు. మ్యూజిక్ డైరెక్టర్ శేఖర్ చంద్ర మాట్లాడుతూ, 'రా రాజా చిత్రానికి మంచి మ్యూజిక్ ఇచ్చే స్కోప్ దక్కింది. శివ ప్రసాద్ నాకు నిర్మాతగా ఎప్పటి నుంచో తెలుసు. రా రాజా కథ గురించి ఆయన చెప్పారు. కానీ అప్పుడు నిర్మాతగా చెబుతున్నారని అనుకున్నా.. కానీ దర్శకుడిగా కథ చెబుతున్నారని తరువాత అర్థమైంది. కథ చాలా బాగుంది. సినిమా బాగా వచ్చింది. మీడియా, ఆడియెన్స్ అందరూ సినిమాకు సపోర్ట్ అందించాలని కోరుకుంటున్నాను' అని అన్నారు. కెమెరామెన్ రాహుల్ శ్రీ వాత్సవ్ మాట్లాడుతూ, 'రా రాజా సినిమాకు పని చేయడం ఆనందంగా ఉంది. నాకు ఇంత మంచి అవకాశం ఇచ్చిన దర్శక, నిర్మాతలకు థాంక్స్. ఈ చిత్రం చాలా బాగా వచ్చింది. అందరూ చూసిసక్సెస్ చేయండి' అని అన్నారు.



# 'టుక్ టుక్' టీజర్ లాంచ్


వైవిధ్యమైన సినిమాలకు, న్యూ కాన్సెప్ట్‌లకు, ప్రేక్షకులకు కొత్త అనుభూతిని పంచే చిత్రాలకు తెలుగులో ఎప్పుడూ ఆదరణ ఉంటుంది. అలాంటి చిత్రాలను చిన్న సినిమా, పెద్ద సినిమా అనే తేడా లేకుండా అఖండ విజయాన్ని అందిస్తుంటారు మన తెలుగు ప్రేక్షకులు. ఇప్పుడు ఈ కోవలోనే ఓ వైవిధ్యమైన కాన్సెప్ట్‌తో, ఫ్రెష్ కంటెంట్‌తో రాబోతున్న చిత్రం టుక్ టుక్. హర్ష రోషన్, కార్తికేయ దేవ్, స్టీవెన్ మధు,సాన్వీ మేఘన, నిహాల్ కోధాటి ముఖ్యతారలుగా రూపొందుతున్న ఈ చిత్రానికి సి.సుప్రీత్ కృష్ణ దర్శకుడు. చిత్రవాహిని మరియు ఆర్ వై జి సినిమాస్ పతాకంపై రాహుల్ రెడ్డి, లోక్కు శ్రీ వరుణ్, శ్రీరాముల రెడ్డి, సుప్రీత్ సి కృష్ణలు నిర్మిస్తున్నారు. చిత్రీకరణ పూర్తిచేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం నిర్మాణానంతర పనులను జరుపుకుంటోంది. కాగా ఈ చిత్రాన్ని మార్చి 21న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్నారు మేకర్స్. మంగళవారం ఈ చిత్రం టీజర్‌ను విడుదల చేసింది చిత్రబృందం. ఈ సందర్భంగా శాన్వీ మేఘన మాట్లాడుతూ, పుష్పక



విమానం తరువాత నేను చేసిన ఆటో ఎంటర్‌టైనర్ టుక్ టుక్. టీజర్ అందరికి నచ్చిందని అనుకుంటున్నాను. ఈ సినిమాలో సూపర్ నేచురల్, మ్యాజికల్ పవర్ ఎలిమెంట్స్ ఉన్నాయి. ఈ సినిమాలో ఉన్న చాలాసర్‌ప్రైజెస్ ఎంజాయ్ చేయడానికి అందరూ ఈ సినిమాను థియేటర్‌లో చూడాలి అన్నారు. రోషన్ మాట్లాడుతూ టీజర్ అందరికి నచ్చిందని అనుకుంటున్నాను. ముగ్గురు యువకుల ప్రయాణం. వాళ్ల జీవితంలో వచ్చిన మ్యాజికల్ ఎలిమెంట్స్‌ను ఎలా ఫేస్ చేశాడో ఈ సినిమా చూసి తెలుసుకోవాలి. తప్పకుండా ఈ సినిమా అందరి హృదయాలకు హత్తుకుంటుందనే నమ్మకం ఉంది అన్నారు. కార్తికేయ మాట్లాడుతూ, చాలా ఎంజాయ్ చేస్తూ ఈ సినిమా చేశాం. ఈ సినిమాలో ఎమోషన్, ఎంటర్‌టైన్‌మెంట్ అన్నీ ఉన్నాయి. అందరూ సినిమాను ఎంజాయ్ చేస్తారు. మంచి కిక్ ఇస్తుంది అన్నారు. దర్శకుడు సుప్రీత్ కృష్ణ మాట్లాడుతూ, థియేటర్‌లో ఎక్స్‌పీరియన్స్ చేయాల్సిన సినిమా ఇది. డిఫరెంట్ కాన్సెప్ట్. త్వరలో ఈ సినిమా గురించి ఓ బిగ్గెస్ట్ సర్‌ప్రైజ్ రాబోతుంది.

# 'మహారాణి' సీజన్ 4 టీజర్ విడుదల

మన ఓటీటీ మాధ్యమాల్లో అత్యంత ప్రేక్షకాదరణ పొందిన వెబ్ సిరీస్‌ల్లో ఒకటి 'మహారాణి'. అందరి మనసుల్లో ప్రత్యేకమైన స్థానాన్ని సంపాదించుకున్న ఈ సిరీస్ నుంచి నాలుగో సీజన్ త్వరలోనే స్ట్రీమింగ్ కానుంది. ప్రముఖ నటి హ్యూమా ఖురేషి ప్రధాన పాత్రలో నటించిన ఈ సిరీస్ సోనీ లివ్‌లో స్ట్రీమింగ్ కానుండటం మరింత ఆసక్తిని పెంచుతోంది. ఈ నేపథ్యంలో మేకర్స్ 'మహారాణి' సీజన్ 4కు సంబంధించిన టీజర్‌ను విడుదల చేశారు. చదువు రాని ఓ గృహిణి నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎదిగిన రాణి భారతి (హ్యూమా ఖురేషి) జీవిత ప్రయాణాన్ని తెలియజేసే సిరీస్ ఇది. ఈ వ్యవస్థలో ఆమెకు ఎదురైన సవాళ్లు, అధికారంలో ఉన్న ఇబ్బందులు, కుట్రలు, రాజకీయ వైరుధ్యాలు ఇందులో మనం చూడొచ్చు. ప్రేక్షకాదరణ పొందిన గత మూడు సీజన్స్ తరహాలోనే నాలుగో సీజన్ కూడా మరింత గ్రిప్పింగ్ ప్రేక్షకులను మెప్పించనుంది.



టీజర్‌ను గమనిస్తే ఎంతో ఆసక్తికరంగా ఉంది. ఎలాంటి భయం లేకుండా ఉండే ముఖ్యమంత్రి రాణి భారతిగా హ్యూమా ఖురేషి తన రాష్ట్ర ప్రజలను కాపాడుకోవటానికి ఎంత దూరమైనా వెళ్లే పవర్‌ఫుల్ పాత్రలో అలరించబోతున్నారు. టీజర్ చాలా గ్రిప్పింగ్‌గా ఉంటూ రానున్న సీజన్ 4పై అంచనాలను మరింతగా పెంచుతోంది. త్వరలో సోనీ లివ్‌లో ప్రసారం కానున్న 'మహారాణి' సీజన్ 4లో పవర్‌ఫుల్ రాణి భారతిని వీక్షించడానికి సిద్ధం కండి.

వేశ్యల జీవితాలు, సమాజంలో వాళ్లెదుర్కొనే కష్టాలే కథాంశంగా తెరకెక్కిన సినిమాలెన్నో! హాలీవుడ్ చిత్రం ఖిఅనోరాళి కూడా అలాంటి కథతో రూపొందించిన సినిమానే! తాజా ఆస్కార్ అవార్డుల్లో ఒకటి కాదు. రెండు కాదు.. ఏకంగా ఐదు విభాగాల్లో ఈ ప్రతిష్టాత్మక పురస్కారం గెలుచుకుంది చిత్రం. ఇందుకు ఈ చిత్ర కథానాయిక మైకీ మ్యాడిసన్ నటన కూడా ఓ కారణమే అంటున్నారు సినీ విశ్లేషకులు. ఈ సినిమాగాను తాజాగా 'ఉత్తమ నటి'గా ఆస్కార్ అందుకున్న మైకీకి ఇది తొలి అకాడమీ పురస్కారం. అంతేకాదు... పాతికేళ్లకే ఈ ప్రతిష్టాత్మక పురస్కారం అందుకొని.. ఈ ఘనత సాధించిన రెండో అతి పిన్న నటిగా చరిత్రకెక్కింది హాలీవుడ్ తార. దీంతో ఈ యువనటి పేరు ప్రస్తుతం ప్రపంచమంతా మార్మోగుతోంది.

**అమ్మ ప్రోత్సాహంతో...**
సినీ నేపథ్యం ఉన్న వారికే అంతంతమాత్రంగా ఉన్న ఈ రోజుల్లో సొంత ప్రతిభతో సినిమాల్లోకి రావాలనుకోవడం నిజంగా సాహసమనే చెప్పాలి. మైకీ అలాంటి సాహసమే చేసింది. లాస్ ఏంజెలిస్‌లో పుట్టిన ఆమెను చిన్నప్పట్నుంచే సినిమాలపై ఈ ముక్కుతోనే హాలీవుడ్‌లో అడుగుపెట్టాలనుకుందామె. కానీ ఒకానొక దశలో అది అందని ద్రాక్షే అని రియలైజైన మైకీకి ఆమె తల్లి ఈ దిశగా ప్రోత్స హించాలనుకుంది సినిమాల్లోకి రావాలని




# పాతికేళ్లకే ప్రతిష్టాత్మక పురస్కారం

కలలు కంటోన్న కూతురి మనసు తెలుసుకున్న ఆమె.. టీజీలో ఉన్నప్పుడే ఆమె యాక్టింగ్ స్కూల్లో చేర్పించింది. "మా అమ్మానాన్న ఇద్దరూ మానసిక వైద్య నిపుణులు చిన్నప్పట్నుంచీ గుర్రపు స్వారీపై పట్టు పెంచుకున్నా. అయితే ఈ క్రీడతో నాకు సంతృప్తి దక్కినా ఏదో ఓ మూల వెలితిగా అనిపించేది ప్రపంచంతో సంబంధం లేకుండా ఒంటరిగా గడుపుతున్నా నేమో అన్న భావన కలిగేది. దీన్ని దూరం చేసుకోవడానికి ఈ సమాజంతో మమేకమయ్యేలా ఏదైనా చేయాలనుకున్నా. ఈ ఆలోచనతోనే నాకెంతో ఇష్టమైన నటనపై దృష్టి పెట్టా. అమ్మ ప్రోత్సా హంతో యాక్టింగ్ స్కూల్లో చేరి నా నట ప్రతిభకు మెరుగులు దిద్దుకున్నా. అలా టీనేజ్‌లోనే నా సినీ ప్రయాణం ప్రారంభమైంది. అంటూ ఓ సందర్భంలో చెప్పుకొచ్చింది. మైకీ.

**బుల్లితెరపై తొలి అవకాశం...** తన నట ప్రతిభతో 2016లో బుల్లితెరపై తొలి అవకాశం అందుకుంది మైకీ.ఇందులో ఓ రెబల్ అమ్మాయిగా కనిపిస్తూనే అటు కామెడీ పండిస్తూ, ఇటు నవ్వులు పూయిస్తూ ఎంతోమందిని ఆకట్టుకుంది. అయితే వెండితెరపై మాత్రం తొలి చిత్రంతోనే సువర్ణావకాశం ట్రాన్స్ ఫట్, లియోనార్డో డికాప్రియో.. వంటి మేటి నటుల సరసన నటించే అవకాశం చక్కబెట్టుకుంది.ఇక ఆపై వెనుతిరిగి చూడలేదు మైకీ.

**పోల్ డ్యాన్స్ నేర్చుకున్నా..** సినిమాల్లో ఆయా పాత్రల కోసం వివిధ నైపుణ్యాలు నేర్చుకోవడం నటీనటులకు కొత్త కాదు. గతేడాది 'అనోరా' చిత్రంలో హీరోయిన్‌గా నటించే అవకాశాలు అందుకున్న మైకీ. అందులో వేశ్య పాత్ర కోసం విభిన్న నైపుణ్యాలు నేర్చుకుంటున్నాను. న్యూయార్క్ బ్రూక్లిన్ ప్రాంతంలో సంబంధించిన వేశ్య కథ ఇది. ఇందులో నా పాత్ర పేరు అనీ. ఈ పాత్ర కోసం నేను మూడు నెలల పాటు పోల్ డ్యాన్స్ నేర్చుకున్నా కొన్ని రకాల యాక్షన్ స్టంట్స్ సాధించాను. అంతేకాదు రష్యన్ భాష కూడా నేర్చుకున్నా. వేశ్యల జీవితాలు, సమాజంలో వాళ్లు ఎదుర్కొంటోన్న సమస్యల గురించి పలుమార్లు సెక్స్ క్లబ్స్‌కి కూడా వెళ్లాను. ఈ విధంగానే వాళ్ల బాధలు, సమాజం నుంచి వాళ్లెదుర్కొనే వివక్షలు ప్రత్యక్షంగా చూశాను. వాళ్లకూ సమాజంలో ఓ గుర్తింపు తీసుకురావాలనిపించింది... అందుకే ఈ సినిమాకు సంతకం చేశా. అంటూ ఆస్కార్ వేదికపై ఎమోషనల్ అయిన మైకీ.. ఈ ఏడాది బాఫ్టా అవార్డుల్లోనూ ఇదే చిత్రానికి 'ఉత్తమ నటి'గా అవార్డును గెలుచుకుంది. అయితే ఈ అవార్డును వేశ్యలకు అంకితం చేయాలంటూ ఆ సమయంలో ప్రకటించింది అందాల నాయిక ఇలా అని పాత్రలో ఒదిగిపోయి ఆమె నటించిన తీరుకు ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు కురుస్తున్నాయి. హాలీవుడ్ చిత్ర దర్శకనిర్మాత సీన్ బేకర్ రూపొందించిన ఈ సినిమాకు ఈ ఏడాది ఐదు విభాగాల్లో అస్కార్ అవార్డులు చక్కగా.. 'ఉత్తమ నటి'గా మైకీ ఈ పురస్కారం అందుకుంది. ఎంతోమంది మహామహులకు సైతం తీరని కలగా మిగిలిపోయే ఈ ప్రతిష్టాత్మక పురస్కారం పాతికేళ్లకే అందుకోవడం గర్వంగా ఉందంటోంది యువ నటి. ❐

# అవని.. జనని.. ప్రేరణి !

**అంతర్జాతీయ మహిళా వారోత్సవాల సందర్భంగా..**

**యుగయుగాలుగా తరతరాలుగా పరిఢవిల్లే స్త్రీ శక్తిని వర్ణించడం మాటలతో అసాధ్యం. సాధారణంగా మన సమాజం పురుషాధిక్యంతో ఉంటుందనుకుంటే ఆ** పురుషులను కన్నతల్లి కూడా అమ్మే. రాజాధి రాజైనా ఒక తల్లి బిడ్డే అవుతాడు. అవనిలో అమ్మలేదే ఏ జీవులకూ పుట్టుక ఉండదు. ఆమె పాత్రలు అనేకం అనుకుంటే ఒక జనని ఒక భార్య అక్క, వదిన, కోడలు, కూతురు మనుమరాళ్లు అన్నీ ఆమే. దేవతలందరూ ఒక వైపుంటే రెండో వైపు ప్రాధాన్యత స్త్రీలదే. ఒక వృద్ధి చెందాలంటే కారకురాలు ఆమే అవుతుంది. 'మదితలు నేర్పంగొరని విద్య కలదే ముద్దార నేర్పించినసే' అన్నట్లుగా ఆడది తలచుకోవాలే గాని ఆమె చేయలేని ఘనకార్యాలు ఉండవు. కలకంఠి కట కన్నీరొలికిన సరి ఇంట నిలవదు' ఆడపిల్లల తల్లిదండ్రులు మగబిడ్డలతో సమానంగా, విద్యా బుద్ధులు పనిపాటలు నేర్పిస్తే, వారికి ఏ రంగం లోనైనా విజయాలే గానీ అపజయాలు ఆమడ దూరంలో ఉండిపోతాయి. పురాణాల కాలంనుండీ, సీత, తార, అహల్య ద్రౌపతి, సావిత్రి, మండోదరి, వంటి పతి వ్రతలకు పేరొందిన పుణ్యభూమి మనది. ఏ శకానికైనా లేని అనాది కాలంలోనే ఎంతోమంది స్త్రీలు రచనలు చేశారు. మొల్లరామాయణం, సత్యభామ శ్రీకృష్ణుని ప్రియసతి, ఏ మాత్రం సంకో చించక కోపంతో వారిని కాలితో సత్కరించి, నరకాసుర వధలో ప్రధాన పాత్ర ధరించిన వీరనారి మీరాబాయిగాడు నా ఆనతి అని ఆదరము పురుషునికే సవాల్ చేసింది. ఝాన్సీలక్ష్మీబాయి ధైర్యానికే ఒక ఉదాహరణగా శత్రుసేనలకు వీర్పి చెందారని ధీరురాలు. ఇంకా రాణీ రుద్రమదేవిరెడ్డి నాగమ్మ మాంచాల పద్మినిల పోరుపానికి ప్రతీకలుగా చరిత్ర ప్రసిద్ధులు. ఉపదేశం చెప్పేవాడికి వినేవాడు లోకువ' అనటం నానుడి. అయితే, అది వింటున్నారు కదాని అనవసర ప్రస్తావన చేయటం, చాడీలు చెప్పడం లాంటి విషయాల గురించి మాత్రమే. నిజానికి ఉపదేశానికి అమితమైన శక్తి వుంటుంది. గర్భస్థ పిండదశలోనే అభిమన్యుడు పద్మవ్యూహాన్ని విని గుర్తుంచు కోవటాన్ని గమనిస్తే ఏకాగ్రతతో, స్థిరచిత్తంతో విన్నది ఎప్పటికీ మరచిపోవటం జరగదని అర్థమౌతుంది. అలాగే, వ్యక్తికి గానీ, సమాజానికి గానీ మేలు జరుగు తుందని తెలిసినపుడు అవతలి వారికి ఉచితమైన సలహాలు ఇవ్వటం ప్రయోజనంతో కూడుకున్నదని తెలుస్తుంది.ఆది గురువుగా అమ్మ బిడ్డకు ప్రత్యక్షం మంచి చెడుల గురించి అవగాహన కలిగిస్తుంది. తరువాత, గురువు విద్యార్థులకు వివిధ విద్యల్లో నిష్ణాతులయ్యేలా శిక్షణతో కూడిన ఉద్బోధ చేస్తాడు. వీరిద్దరి ఉపదేశాల్లోనూ నిస్వార్థ ప్రేమ, ఉన్నతిని కాంక్షించే తత్వమే గోచరిస్తుంది. వీరిద్దరి తరువాత నిజమైన స్నేహితులు, పెద్దలు హితవు చెప్పగలరు. ఎవరు చెప్పినా చెప్పే విషయంలోని ఉద్దేశ్యం, పరిణామాల గురించి తనలో తను తర్కించుకుని నిజమైన ఉపదేశాన్ని ఆచరణలోకి తీసుకోవలసిన బాధ్యత బుద్ధిజీవి అయిన మనిషి స్వయంగా తీసుకోవలసిన నిర్ణయం పైన ఆధారపడి ఉంటుంది. అందుకే సుమతీ శతకంలో 'వినదగు నెవ్వరు చెప్పిన వినినంతనె వేగపడక' అన్నారు.భాగవతంలో అర్జునుడు కూడా కురుక్షేత్ర సంగ్రామం లో తన సౌర్య పరాక్రమాల కన్నా, కర్తవ్య దీక్ష కన్నా ఆయోమయావస్థతో దుఃఖపూరితుడై మన్నించాలా? లేక బంధు ప్రీతిని వదిలి సమాజ హితవుకోరి దండించాలా? అన్న సందిగ్ధానికి లోనై చేష్టలుడక్కి వుండిపో వలసి వచ్చింది. ఆటువంటి సమ యంలో లోక కళ్యా ణార్థమే అవతరించిన శ్రీకృష్ణ భగవానుడు గీతో పదేశం కావించి గీతాచార్యుడై అర్జునునిలోని సందేహాలన్నీ పటాపంచలయ్యేలా సమాధానపరిచి, నిస్సంకోచంగా కార్యోన్ముఖుడై తనవల్ల జరగవలసిన విధిని నిర్వర్తించ గలిగే స్ఫూర్తినిచ్చాడు. కేవలం అర్జునునికే కాదు ప్రతి ఒక్కరికీ భగవద్గీత ఓ గొప్ప కర్తవ్యబోధామృతంగా ప్రసాదింప బడింది. ఎటు వంటి సమస్యలోనైనా కృంగిపోని మనసుతో ఆత్మ విశ్వాసాన్ని తిరిగి పొందే ఓ దివ్యౌషధం ఉపదేశం. జగద్గురువు కృష్ణావతారంలో మానవాళికి దిశా నిర్దేశం చేస్తూ అడగకనే ఇచ్చిన గొప్ప వరం. గీతా ధ్యయనం సర్వోత్తమ జీవన పరమార్థం. సర్వ దఃఖ హారం. కృష్ణం వందే జగద్గురుం. భారతదేశ ప్రతిష్ఠను పెంచి ఏలిన భరతుడు అలనాటి శకుంతల సంతానం కావడం భారతా నికే గర్వకారణం. దయా మయులుగా దీనుల సేవకు కంకణం కట్టుకున్న, సరోజినీ నాయుడు మదర్‌థెరీసా వంటి మహిళామణు మంచి పనులకు పూనుకున్న ఆదర్శప్రాయులు. ఇండియా ప్రధానిగా 18సం॥లు తిరులగులేని నాయకురాలుగా, మొండి ధైర్యంతో ఏలు బడి సాగించిన ఉక్కుమహిళగా పేరుగాంచి చివరకు దేశంకోసం ప్రానాలొడ్డిన ఏకైక పరిపాలకురాలు బడుగు వర్గాలకై పరితపించి, వారి ప్రగతికై పాటు పడిన దయా మయి. ఇంధిగాంధీగారు 'గరీబీ హటావో' నినాదంతో గర్జించి బడుగు బర్గాలకై శ్రమించిన భారత ప్రధాని ఇందిర ఇలా చెప్పుకుంటూ పోతే అబలసబలే కాదు దుర్భరురాలు కాదు అని విశదం అవుతుంది. దౌర్జన్యాలతో మహిళలను అణచి వేయాలనుకునేవారికి పుట్టగతులు ఉండవు.





**- యం.వి. రమణకుమారి**

# కార్టూన్లకు బానిసల్ని చేయొద్దు..

**కార్టూన్లు, రైమ్స్ ఛానెళ్ల పేరు వినపడిందంటే చాలు... పిల్లలు రయ్ రయ్ మంటూ వచ్చి టీవీలకూ, ఫోన్లకూ అతుక్కుపోతారు. నెలల పిల్లలిదీ ఇదే పరిస్థితి ఈ రకంగానైనా వాళ్ల అల్లరి తగ్గుతుందని తల్లిదండ్రులూ వదిలేస్తు న్నారు. కొందరైతే పిల్లల దృష్టి మరల్చ డానికీ, వాళ్ల పనులు పూర్తిచేసుకోవడానికి దీన్ని ఆయుధంలా వాడుతున్నారు. కానీ దీనివల్ల వచ్చే దుష్ప్రభావాలేంటో ఆలోచించారా?**

✦దీనిలో వేగంగా మారే దృశ్యాలూ, ప్రకాశవంతమైన రంగులూ పిల్లల్ని అతిగా ఆకర్షిస్తున్నాయి. పిల్లల మెదడుకు మితిమీరిన ఉత్తేజాన్ని ఇస్తున్నట్లు పలు అధ్యయ నాలు చెబుతున్నాయి.

✦ కార్టూన్లు, రైమ్స్ అధికంగా చూసే పిల్లల్లో మాటలు రావడం ఆలస్యం అవుతుందట. దీని ప్రభావం ఎక్కువై చాలామంది పిల్లలు సైగలకే పరిమితం అవుతు న్నారట. భాషాపరమైన వృద్ధి జరగక... వాళ్లని సాధారణ స్థితికి తీసుకురావడానికి ఏవేవో ప్రయ త్నాలు చేయాల్సి వస్తుందట.

✦సెకన్లలో మారిపోయే విజువల్స్, ఆడియో స్టిమ్యులేషన్ వల్ల పాఠశాల చదువుల్లో, పనుల్లో ఏకాగ్రత కోల్పోతున్నారు. వేగంగా మారే దృశ్యాలున్న కార్యక్రమాలు చూసే పిల్లల్లో ఏకాగ్రత లోపిస్తుందని, అమెరికన్ అకాడమీ ఆఫ్ చైల్డ్ అండ్ అడాల్‌సెంట్ సైకియాట్రి ఇదివరకే పలు అధ్యయనాల్లో వెల్లడించింది కూడా.



✦ యానిమేషన్, గ్రాఫిక్స్ ఉచ్చులో పడి స్క్రీన్ టైమ్‌కి అలవాటుపడుతున్న పిల్లల సంఖ్య నానాటికీ పెరుగుతోంది. దీనివల్ల శారీరక చురుకుదనం కలిగించే ఆటల మీద ఆసక్తిని కోల్పోతున్నారు. వీలైనంతమేర దీన్ని చూడటం తగ్గించ మని... సామాజిక మాధ్యమాల వేదికగా పీడియాట్రీషియన్లు వాళ్ల అనుభవాల్ని కేస్ స్టడీస్లో సహా పంచు కుంటున్నారు. పిల్ల లకు వీటిని చూపించొద్దంటూ సూచనలూ చేస్తున్నారు. అందుకే కార్టూన్లు, రైమ్స్ చూసే పిల్లల స్క్రీన్ సమయం తగ్గిం చండి. రోజుకి 20- 30 నిమిషాలకి మించకుండా జాగ్రత్త పడండి. ఆరు బయట ఆడుకోవడం, చదవడం, బొమ్మ లు గీయడం, రంగులు వేయడం, ఇంటి పనుల్లో యం చేయడం లాంటివి ప్రోత్స హించండి. నెలల పిల్లలు తినడం లేదనో, మీకేదో పనుందనో వాళ్లను ఫోన్లకూ, టివిలకూ బానిసల్ని చేయకండి. ❐

# సుగంధ స్నానంతో ఆరోగ్యం..



లేచింది మొదలు నిద్రపోయేవరకూ మహిళలు పనుల వెంట పరుగులు తీస్తూనే ఉంటారు. దాంతో ముప్పైల్లోనే ముఖంపై ముడతలు, వలభైల్లోనే ఒళ్లు నొప్పులు..! ఈ పరిస్థితిని అధిగమించాలంటే ఒత్తిడిని అదుపు చేసుకోవాలి. ఇందుకు సుగంధ స్నానం. సాయపడుతుంది.

అదేలాగంటారా?

❖. పూర్వం మహారాణులు చర్మ సంరక్షణకూ, సేద తీరడానికి ఇలా సుగంధ స్నానాలు చేసేవారు. ఇది శరీరాన్నే కాదు మనసునీ తేలికపరుస్తుంది. ముందుగా గోరువెచ్చని నువ్వుం/కొబ్బరి నూనెను తల, ఒంటికి రాసుకుని మర్దన చేయాలి. ఆపై పెసరపిండిలో, కొద్దిగా అరగదీసిన చందనం, రెండు చెంచాల తాజా గులాబీల పేస్టు, కాసిని పాలు కలిపి ఒంటికి రాసి ఆరనివ్వాలి. పావుగంటయ్యాక మృదువుగా రుద్దుతూ స్నానం చేస్తే సరి. చర్మం. నిగారించడంతోపాటు మనసూ హాయిగా ఉంటుంది.

❖ అలసటగా ఉన్నప్పుడు వేడినీళ్లతో స్నానం చేస్తే చాలనుకుంటాం కానీ, అది తాత్కాలికంగా అనిపించే భావనే తప్ప ఫలితం ఉండదు. బదులుగా గోరువెచ్చని నీళ్లను వాడండి. అందులో కప్పు ఎప్సం సాల్ట్, ఓ రెండు చుక్కల లావెండర్ నూనె కలపండి. ఈ సువాసనలు మిమ్మల్ని తేలికపరుస్తాయి. నొప్పుల్నీ, మనసులోని ఆందోళనల్ని అదుపు చేస్తున్నారు. చక్కటి నిద్ర పడుతుంది.

❖ గోరువెచ్చని నూనెతో మర్దన పూర్తయ్యాక... మూడు కప్పుల కొబ్బరి పాలల్లో కాస్త సెనగపిండి, చెంచా తేనె, రెండు చుక్కల గులాబీ నూనె కలిపి ఒంటికి పూత వేయండి. ఇది ఆరాక పంచదారను రాసి తడుపుతూ రుద్దేయండి. ఈ మిశ్రమంలో సువాసనలు ఒత్తిడిని తగిస్తాయి. పోషకాలు చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. ❐

# కివీతో ప్రయోజనాలెన్నో..

**ఇది విదేశీ పండు అయినా ఇప్పుడు మనదగ్గరా ఎక్కువగానే పండిస్తున్నారు. ఇందులో ఉండే విటమిన్లూ, ఖనిజాలు ఆరోగ్యానికి ఎతో మేలు అంటున్నారు నిపుణులు. అవేంటో చూసేద్దాం.**



✦. కివీలోని కాల్షియం, ఫాస్ఫరస్ ఎముకలను బలపరు స్తాయి. విటమిన్-ఎ కంటిచూపును మెరుగుపరుస్తుంది. ✦. కొంతమందిలో అలసట లేదా ఒత్తిడి కారణంగా నిద్రలేమి కనిపిస్తుంటుంది. కివీ తింటే సెరటోనిస్ హార్మోన్ ఉత్పత్తి పెరిగి ప్రశాంతమైన నిద్ర పడుతుంది. ✦. కివీలోని విటమిన్-సి, యాంటీ ఆక్సిడెంట్లు ఆస్తమా ఉన్నవారిలో శ్వాసకోశ సమస్యలను తగ్గిస్తాయి. ఇందులోని పొటాషియం రక్తపోటు స్థాయిలను తగ్గించడంలో సాయపడుతుంది. ❐

ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్, విటమిన్-బి 6 పుష్కలంగా ఉన్నాయి. వీటిని రోజూ అరటి, స్ట్రాబెర్రీ వంటి పండ్లతో కలిపి ఉదయం లేదా సాయంత్రం తినడంవల్ల శరీరంలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది.

✦. పండ్లు అంటేనే పిల్లలు తినడానికి ఇష్టపడరు. అందుకే వీటిని అనినన రకాల ఫ్రూట్స్‌తో కలిపి సలాడ్స్‌గా లేదా ఐస్‌క్రీమ్‌గా మార్చి వాళ్లకి ఇవ్వండి. ఇష్టపడి తింటారు. ఇది మెదడు చురుకుగా పనిచేసేలా చేస్తుంది.

✦ వయసు పైబడే కొద్దీ కొందరిలో ఎముకల పనితీరు, కంటి చూపు మందగిస్తుంది. కివీని రోజూ తీసు కోవడం వల్ల దీనిలో ఉండే

# చావల్ మురియా

**సాధారణంగా అన్నంతో ఈసారి కాస్త ప్రత్యేకంగా ఖిచావల్ మురియాఖి ప్రయత్నించి చూడండి ఇంట్లో అందరూ వారేనా అనడం తథ్యం**

బియ్యం కప్పు, పపిండి అర కప్పు అల్లం మిర్చి పేస్టు చెంచా, కరివేపాకు దెబ్బలు, ఉప్పు రుచికి తగినంత, పసుపు చిటికెడు, ఎండుమిర్చి2, నూనె ముంచేందుకు సరిపడ, జీలకర్ర అర చెంచా, నువ్వులు ఒకటిన్నర చెంచా, పచ్చిమిర్చి ముక్కలు చెంచా ఉల్లి తరుగు పావు కప్పు బియ్యం కడిగి నానబెట్టి అర గంట తర్వాత ఉడికించాలి. అందులో శనగపిండి, అల్లం మిర్చి పేస్టు తప్పు, పసుపు, ఎండు మిర్చి, కరివేపాకు వేసి కలపాలి. ఈ మిశ్రమాన్ని చిన్న ముద్దలు చేసి కుక్కర్లో సుమారుగా 20 నిమిషాలు ఉడికించాలి. కుక్కర్కు వెయిట్ పెట్టదాచను. చల్లారిన తర్వాత వాటిని చిన్న ముక్కలు గా కట్ చేసుకోవాలి. నాన్ స్టిక్ ప్యాన్‌లో నూనె వేడయ్యాక నువ్వులు, జీలకర్ర వేయాలి. అవి వేగాక ఉల్లి తరుగు, పచ్చిమిర్చి ముక్కలు రెండు నిమిషాలు వేగ నివ్వాలి అందులో మురియా వేసి.. బంగారు రంగు వచ్చే వరకు మేస్తే సరి పోతుంది. ఈ చావల్ మురియా ఏదైనా చట్నీ లేదా కూరతో సర్వ్ చేయొచ్చు. ❐



# సమయాన్ని ట్రాక్ చేస్తున్నారా?



ఇంటి నుంచి ఎవరైనా బయటకెళ్లిన ప్పుడు వాళ్లెక్కిన వాహనం సరైన మార్గంలో వెళుతుందో లేదో ట్రాక్ చేస్తాం. కొరియర్ చేసిన వస్తువు గమ్యాన్ని చేరిందో లేదో చెక్ చేస్తాం. ప్రతిదాన్నీ పరిశీలించే టప్పుడు, మరి మన సమయాన్ని ఎప్పుడైనా ట్రాక్ చేస్తున్నామా? రచయిత, క్రియేటర్ అంటార్ వారికి వంటి వాళ్లకు తను సమ యాన్ని ట్రాక్ చేసే అలవాటు ఉంది. అదెలాగో చూద్దాం. ఆఫీసులో టార్గెట్ చేరలేకపోయినా, అంతెందుకు ఇంటి పని అనుకున్నట్లుగా పూర్తికాకపోయినా... మన సమయం ఎక్కడో వృథా అవుతుందని అర్థం చేసుకోవాలి. దాన్ని మనం లెక్కించాలంటే వారం రోజులపాటు మన పూర్తి సమయాన్ని రికార్డు చేయాలి. ఉదయం నిద్ర లేచినప్పటి నుంచి ప్రతి గంటను ఎలా గడుపు తున్నాం. ఏం చేస్తున్నామన్నది ఒక పుస్తకంలో పొందుపరచాలి. ఆ తర్వాత ఆ వారంలో గంటల రాత్రి క్రోడీకరించాలి. వాటిలో అనుకున్న పని పూర్తికావడానికి ఎంత సమయం వెచ్చించాం. ఇతర ప్రయోజనాల కోసం వినియోగించినవీ లేదా వృదాగా గడిచినవీ అంటూ ఆయా గంటలను విడివిడిగా రాయాలి. ఆపై ఈ మూడింటిలో దేనికోసం ఎక్కువ సమయాన్ని వినియోగించామో గుర్తించాలి. ఇలా మన సమయాన్ని మనమే ట్రాక్ చేయొచ్చు. దీనికోసం పలురకాల యాప్స్ కూడా వస్తున్నాయి. వీటిద్వారానూ మన సమయం ఎలా గడుస్తుందో గుర్తించొచ్చు. దీనితో దేనికెంత సమయాన్ని వెచ్చించాలనేదానిపై అవగాహనతోపాటు సమయపాలనా వస్తుంది. ❐

# విద్యా దాత్రి సరస్వతి

విద్యా దాత్రి సరస్వతి దోర్భిర్యుక్తా చతుర్భిః స్ఫటికమణిని భైరక్షమాలాందధానా హస్తేనైకేన పద్మం. అన్నారు వీణాపాటణి నాలుగు చేతుల్లో ధరించే వీణ, పుస్తకం, అక్షమాల, పద్మం సైతం మనకు జ్ఞానబోధ చేయగలవు. సరస్వతి వీణ పేరు కచ్ఛపి. అది సృజనాత్మకత, కళలు భావాలు భావోద్వేగాలకు ప్రతీక పుస్తకాలు, నాలుగు వేదాలకు సంకేతం.

హంసవాహిని, స్వభావరీత్యా హంస నీటిని వేరుచేసి స్వచ్ఛమైన పాలను గ్రహిస్తుంది. అలాగే బుద్ధిమంతులు చుట్టూ ఉన్న విషయాల్లోంచి మంచిని మాత్రమే గ్రహించాలి. పవిత్రత మాఘ మాసంలో శుద్ధపంచమిన అమ్మ అవతరించిందని వేదోక్తి. అందుకే ఆ రోజు తెలుపు లేదా పసుపు దుస్తులు ధరించి పూజపీఠంపై పుస్తకాలనుంచాలి. వాటిని అమ్మగా భావించి జ్ఞానప్రాప్తికై షోడశోపచార పూజ చేయాలి. తెల్లటి పూలు, శ్రీగంధంతో అర్చించి క్షీరాన్నం, రేగుపళ్లు, చెరుకురసాలను నివేదించాలి. మేధ, ఆలోచన, ప్రతిభ ధారణ, ప్రజ్ఞ, స్ఫురణ శక్తుల స్వరూపమే వాగ్దేవి. అందుకే అమ్మ సన్నిధిలో అక్షరాభ్యాసం చేయిస్తారు. బెంగాల్లో సరస్వతీ పూజను ఘనంగా నిర్వహిస్తారు. ❐



అవి సార్వత్రిక, దైవిక, శాశ్వత, అనువర్తనీయ జాడాలను సూచిస్తూ అడుగడుగునా మార్గనిర్దేశం చేస్తాయి. అక్షమాల లేదా స్ఫటికమాల ధ్యానాన్ని సూచిస్తుంది. స్వీయ అంతర్దర్శనానికి దారితీసి తద్వారా విచక్షణ కలిగిస్తుంది. అమ్మ చేతిలోని పద్మం దైవత్వాన్ని సూచిస్తుంది. సమస్త విద్యలూ ప్రాప్తింపచేస్తుంది. అమ్మ

ఆధ్యాత్మికం

# మొటిమలా.. ఇవొద్దు !

**అందమైన ముఖానికి చిన్న మొటిమ చాలదూ.. కళతప్పడానికి?** పైగా నొప్పి. పోనీ వచ్చింది వచ్చినట్టు పోతుందా అంటే అదీ ఉండదు. మచ్చను మిగులుస్తుంది. వచ్చాక క్రీములు రాయడం కంటే రాకుండా చూసుకుంటే మంచిది.

డెయిరీ ఉత్పత్తులకు దూరంగా ఉండాలి. వీటిల్లోని ప్రొటీన్స్, ఫ్యాట్ యాక్నేకి కారణమవుతాయి.పాటు లేకుండా ఉండేలమనిపిస్తే సోయా, బాదం, ఓట్ మిల్క్, యోగర్ట్ వంటివి ప్రయత్నిస్తే మేలు.

❖ అమ్మాయిలు, తీపి పదార్థాలను విడదీయలేం కదూ! కానీ స్వీట్లు, పేస్ట్రీలతో అదనపు కొవ్వులు వచ్చి చేరతాయి. అంతేనా.. వీటిల్లో చక్కెర ఇన్‌ఫ్లమేషన్‌కు కారణమై మరిన్ని మొటిమలు వచ్చేలా చేయగలదు. కాబట్టి, తీపికి కళ్లెం వేయాలి. బదులుగా బెల్లంతో చేసినవి తీసుకోండి. కొద్ది మొత్తంలో డార్క్ చాక్లెట్ వరకూ తినొచ్చు.



❖ మాంసప్రియులా? దాన్నీ వీలైనంత తక్కువ తినాల్సిందే! మాంసంలో అమైనో యాసిడ్లు అధికంగా ఉంటాయి. ఇవీ మొటిమలకు కారణమయ్యేవే. కావాలంటే మష్రూమ్, చేపలు ఎక్కువ తీసుకోవచ్చు.

ఇంకా ఎ,సి,ఇ విటమిన్లు ఎక్కువగా లభించే యాపిల్, బొప్పాయి, సిట్రస్ ఫలాలకు అధికా ప్రాధాన్యమివ్వాలి. అలాగని జ్యూసులు కాదు, నేరుగా పండ్లనే తింటే మేలు. అలాగే స్ట్రాబెర్రీ, ఎండిన బెర్రీ ఫలాలను రోజువారీ ఆహారంలో చేర్చుకుంటే చర్మానికి కావాల్సిన యాంటీ ఆక్సిడెంట్లు అందుతాయి. ❐

# రోజంతా తాజాగా..



బడ్డాల తయారీలో పచ్చ కర్పూరాన్ని వాడటం మంచిది. దీనివల్ల ఆహార పదార్థాల రుచి, వాసన పెరుగుతుంది. ఇది సువాసనను మాత్రమే కాకుండా ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలనూ అందిస్తుంది. కీళ్లు, కండరాల నొప్పుల నివారణకు తోడ్పడుతుంది. కొబ్బరి నూనెను వేడిచేసి పచ్చ కర్పూరం కలిపి నొప్పి ఉన్నచోట రాస్తే ఉపశమనం లభిస్తుంది.!! స్నానం చేసే నీటిలో కాస్త పచ్చ కర్పూరం కలపడం వల్ల చర్మం తాజాగా ఉండటంతోపాటు సువాసనలు వెదజల్లుతుంది. !! పంటి నొప్పిని కూడా తగ్గించుకోవచ్చు. కొబ్బరినూనెలో కర్పూరాన్ని కరిగించి.. దూది ముంచి పంటినొప్పి ఉన్నచోట పెడితే ఫలితం ఉంటుందంటారు.!! గంధంలో పచ్చ కర్పూరం, కొన్ని నీళ్లా కలిపి ఆ మిశ్రమాన్ని నుదిటికి రాస్తే జ్వర తీవ్రత తగ్గుతుంది. .. దీని వాసనను పీల్చడం వల్ల శ్వాస సంబంధిత సమస్యల నుంచీ ఉపశమనం పొందొచ్చు. జీర్ణసంబంధిత ఇబ్బందులనూ ఇది నియంత్రిస్తుంది. ❐

# రిషబ్‌కు వరల్డ్ స్పోర్ట్స్ అవార్డు




**న్యూఢిల్లీ:** భారత క్రికెట్ జట్టు వికెట్ కీపర్‌బ్యాటర్ రిషబ్ పంత్ జీవితాన్ని మార్చిన ఘోర ప్రమాదం నుంచి తిరిగి నిలిచి మైదానంలో తన మునుపటి జోరును ప్రదర్శిన్నాడు. రిషబ్ పంత్ క్రికెట్‌లో అద్భుతమైన ప్రదర్శనతో లారెస్ వరల్డ్ స్పోర్ట్స్ అవార్డ్స్‌లో కమ్‌బ్యాక్ ఆఫ్ ది ఇయర్థ్ విభాగానికి నామినేట్ అయ్యాడు. ఈ ప్రతిష్టాత్మక అవార్డుల ప్రదానోత్సవం ఏప్రిల్ 21న స్పెయిన్ రాజధాని మాడ్రిడ్‌లో జరగనుంది. కాగా 2022 డిసెంబర్ 30న ఢిల్లీ నుండి తన స్వస్థలం రూర్కీకి కారులో వెళ్తూ రిషబ్ పంత్ ప్రమాదానికిగురైయాడు. భారత్ క్రికెట్ బోర్డు ప్రత్యేక ఏర్పాట్లతో ముంబైకి తరలించి, స్పెషలిస్ట్ కన్సల్టెంట్ల సహాయంతో చికిత్స అందించారు. కోలుకునే క్రమంలో ఫిజియోథెరపిస్టులు, ట్రైనింగ్ నిపుణులు, బిసిసిఐ వైద్య బృందం అతనికి అద్భుతమైన సహాయాన్ని అందించారు. ఫలితంగా సుదీర్ఘ విరామం అనంతరం రిషబ్ పంత్ ఐపీఎల్ 2024లో ఢిల్లీ క్యాపిటల్స్ తరఫున మైదానంలోకి అడుగుపెట్టాడు. ముల్లన్‌పూర్ వేదికగా పంజాబ్‌కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో అతను అద్భుతమైన బ్యాటింగ్ ప్రదర్శిం చాడు. ఐపీఎల్ విజయవంతంగా పూర్తి చేసిన పంత్, తొలి అంతర్జాతీయ మ్యాచ్‌గా బంగ్లాదే శ్‌తో జరిగిన టెస్ట్ మ్యాచ్‌లో ఆడాడు. తన మానసిక స్థిరత్వాన్నిరుజువుచేస్తూ ఆ మ్యాచ్ లో సెంచరీ సాధించాడు. భారతజట్టు 280 పరుగుల తేడాతో విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించింది. అంతర్జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మకంగా భావించే లారెస్ వరల్డ్ స్పోర్ట్స్ అవార్డులలో కమ్‌బ్యాక్ ఆఫ్ ది ఇయర్థ్ విభాగానికి ఎంపిక కావడం అతని శ్రమకు, పట్టుదలకూ ప్రతిఫలంగా నిలిచింది.

# మాస్టర్ లీగ్‌లో దక్షిణాఫ్రికా బోణి

## 7 వికెట్ల తేడాతో ఇంగ్లండ్ ఓటమి



**న్యూఢిల్లీ:** ఇంటర్నేషనల్ మాస్టర్స్ లీగ్ టీ20 టోర్నీలో దక్షిణాఫ్రికా మాస్టర్స్ ఎట్టకేలకు బోణీ కొట్టింది. వడోదర వేదికగా ఇంగ్లండ్ మాస్టర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 7 వికెట్ల తేడాతో సౌతాఫ్రికా ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 157 పరుగులు చేసింది. ఇంగ్లండ్ బ్యాటర్లలో టి అంబ్రోస్ (53) టాప్ స్కోరర్‌గా నిలవగా, కెప్టెన్ ఇయాన్ మోర్గాన్ (36), స్కోఫీల్డ్ (20) రాణించారు. ఓపెనర్లు మస్టర్డ్ (0), ఇయాన్ బెల్ నిరాశపరిచనప్పటికి మోర్గాన్, అంబ్రోస్ కీలక ఇన్నింగ్స్‌తో ఇంగ్లీష్ జట్టును ఆదుకున్నారు. ఆఖరిలో ట్రిమ్‌లెట్ (4 బంతుల్లో 19 పరుగులు) హ్యాట్రిక్ సిక్స్‌లు బాది జట్టుకు గౌరవప్రదమైన స్కోరును అందించాడు. ప్రోటీస్ బౌలర్లలో ఫిలాండర్, హెన్రీ డేవిడ్స్, సబాలాల, కుర్గర్ తలా వికెట్ సాధించారు. ఇక 158 పరుగుల లక్ష్యాన్ని సౌతాఫ్రికా కేవలం మూడు వికెట్లు మాత్రమే కోల్పోయి 18.1 ఓవర్లలో చేధించింది. సఫారీల కెప్టెన్ హాషీమ్ ఆమ్లా అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. ఇంగ్లండ్ బౌలర్లను ఊతికారేశాడు. కేవలం 55 బంతుల్లో 10 ఫోర్లు, 1 సిక్సర్‌తో 82 పరుగులు చేసి ఆజేయంగా నిలిచాడు. అతడితో పాటు, పీటర్సన్ (56) హాఫ్ సెంచరీతో మెరిశాడు. ఇంగ్లండ్ బౌలర్లలో స్టువర్ట్ మీకర్ రెండు, ర్యాన్ సైడ్‌బాటమ్ ఓ వికెట్ సాధించారు. సౌతాఫ్రికా జట్టు ప్రస్తుతం పాయింట్ల పట్టికలో నాలుగవ స్థానంలో ఉంది.

# మహిళల ప్రీమియర్ లీగ్‌లో..
# గుజరాత్ జెయింట్స్ విక్టరీ

## 81 పరుగుల తేడాతో యుపి వారియర్స్ ఓటమి

**న్యూఢిల్లీ:** ఉమెన్ ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్)లో గుజరాత్ జెయింట్స్ కీలక విజయాన్ని అందుకుంది. దీంతో గుజరాత్ ప్లే ఆఫ్ అవకాశాలను సజీవంగా ఉంచుకుంది. లక్నో వేదికగా యూపీ వారియర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 81 పరుగుల తేడాతో జెయింట్స్ ఘన విజయం సాధించింది. టాస్ గెలిచిన యూపీ ముందుగా బౌలింగ్ ఎంచుకుంది. బెత్ మూనీ యూపీ బౌలర్లను భయాందోళనకు గురిచేసింది. ముందుగా గుజరాత్ 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 186 పరుగులు సాధించింది. ఓపెనర్ బెత్ మూనీ (59 బంతుల్లో 96 నాటౌట్; 17 ఫోర్లు) త్రుటిలో సెంచరీ అవకాశం కోల్పోగా, హర్లీన్ డియోల్ (32 బంతుల్లో 45; 6 ఫోర్లు) రాణించింది. అనంతరం వారియర్స్ 17.1 ఓవర్లలో 105 పరుగులకే ఆలౌటైంది. షినెల్ హెన్రీ (14 బంతుల్లో 28; 3 ఫోర్లు, 2 సిక్సు),



గ్రేస్ హారిస్ (30 బంతుల్లో 25; 3 ఫోర్లు) మినహా అంతా విఫలమయ్యారు. గుజరాత్ బౌలర్లలో కాశ్వీ, తనూజ చెరో 3 వికెట్లు తీశారు. వాజ్పేయి ఇకానా స్టేడియంలో ఇదే తొలి డబ్ల్యూపీఎల్ మ్యాచ్ కాగా సొంత మైదానంలో యూపీ చిత్తుగా ఓడింది. తొలి ఓవర్లోనే హేమలత (2) వికెట్ కోల్పోయినా మూనీ, హర్లీన్ రెండో వికెట్‌కు68 బంతుల్లోనే101 పరుగులు జోడించి ఇన్నింగ్స్‌ను చక్కదిద్దారు. యూపీ బౌలర్లంతా సమష్టిగా విఫలం కాగా, ఈ సీజన్‌లో తొలి మ్యాచ్ ఆడే అవకాశం దక్కించుకున్న హైదరాబాదీ లెఫ్టార్మ్ స్పిన్నర్ గౌహర్ సుల్తానాకు ఒక్క ఓవర్ కూడా వేసే అవకాశం రాలేదు. ఇన్నింగ్స్ తొలి ఓవర్లోనే రెండు వికెట్లు తీసి డాటిన్ దెబ్బ కొట్టగా, పవర్‌ప్లే ముగిసే సరికి స్కోరు 4 వికెట్ల నష్టానికి 29 పరుగులకు చేరింది. ఆ తర్వాత ఏ దశలోనూ యూపీ కోలుకోలేకపోయింది. కాగా రెండు రోజుల విశ్రాంతి అనంతరం ఈ నెల 6వ తేదీన జరిగే మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్‌తో యూపీ వారియర్స్ తలపడనుంది.




# ఛాంపియన్స్ ట్రోఫీలో ఒక్కో రన్‌కు
# రూ.3 లక్షలు రాబడి

## మోస్ట్ ఎక్స్‌పెన్సివ్ ప్లేయర్‌గా ఉల్‌హాక్

## రోహిత్, కోహ్లీ రూ.వేలకే పరిమితం

**న్యూఢిల్లీ:** ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ-2025 ఊహించని ట్విస్టులు, అదిరిపోయే పర్ఫామెన్స్‌లతో క్రికెట్ ఫ్యాన్స్‌కు ఫుల్ ఎంటర్‌టైన్మెంట్ ఇస్తోంది. ఈ టోర్నీలో మరిన్ని విషయాలు హాట్‌టాపిక్‌గా మారుతున్నాయి. వాటిలో అత్యంత ఇంట్రెస్టింగ్ విషయం ఏంటంటే, మోస్ట్ ఎక్స్‌పెన్సివ్ ప్లేయర్ అని చెప్పవచ్చు. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్ కాకుండా మోస్ట్ ఎక్స్‌పెన్సివ్ ప్లేయర్‌గా పాకిస్థాన్ క్రికెటర్ ఇమామ్ ఉల్‌హాక్ రికార్డు సృష్టించాడు. అతని ఒక్కో రన్ సంపాదన అక్షరాలా రూ.3 లక్షలు. ఒక్క మ్యాచ్ ఆడినా, టాప్ ప్లేయర్లందరినీ దాటేసి మరీ సంపాదించడం విశేషం. కాస్ట్ పర్ రన్ చార్ట్‌లో టాప్‌లో ఉన్నాడు. ఒక్కో పరుగుకు రూ.3 లక్షలు సంపాదిస్తున్నాడు. గాయపడిన ఫఖర్ జమాన్ స్థానంలో జట్టులోకి వచ్చాడు, కానీ ఇండియాపై కేవలం 10 పరుగులే చేశాడు. పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ఆ ఒక్క మ్యాచ్‌కే అతనికి రూ.30 లక్షలు చెల్లించింది. దాంతో టోర్నీలోనే మోస్ట్ ఎక్స్‌పెన్సివ్ ప్లేయర్ పర్ రన్‌గా నిలిచాడు. ఇక పాకిస్థాన్ కెప్టెన్ బాబర్ ఆజమ్ రెండు మ్యాచ్‌ల్లో 87 రన్స్ చేశాడు. అతని ఒక్కో పరుగు సంపాదన రూ.1 లక్షకు పైనే ఉంది. పాక్ క్రికెట్ బోర్డు కాంట్రాక్ట్ ప్రకారం వన్డేలకు అతనికి 45 లక్షల పాకిస్తానీ రూపాయలు (పీకేఆర్) అందుతుంది. దాంతో పాకిస్థాన్‌లో అత్యధిక పారితోషికం తీసుకునే క్రికెటర్లలో ఒకడిగా ఉన్నాడు. కాగా ఇండియా కెప్టెన్ రోహిత్ శర్మ ఒక్కో పరుగుకు రూ.19,672 సంపాదించాడు. సెమీ ఫైనల్స్ కాకుండా రెండు మ్యాచ్‌ల్లో మొత్తం 61 రన్స్ చేశాడు. భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు ఒక్కో వన్డే మ్యాచ్‌కు రూ.6 లక్షలు ఫీజు ఇస్తుంది. దాంతో టోర్నీలో ఇప్పటివరకు మంగళవారం జరిగిన మ్యాచ్‌తో సహా అతని మొత్తం సంపాదన రూ.18 లక్షలు. అయితే తొడ కండరాల గాయం కారణంగా రోహిత్ న్యూజిలాండ్‌తో జరిగే తర్వాతి మ్యాచ్‌కు దూరం కావచ్చు అని రిపోర్ట్స్ చెప్తున్నాయి. అలాగే విరాట్ కోహ్లీ ఇండియా టాప్ పర్ఫార్మర్స్‌లో ఒకడు. రెండు మ్యాచ్‌ల్లో 122 రన్స్ చేశాడు. కానీ అతని ఒక్కో పరుగు సంపాదన రూ. 9,806 మాత్రమే. ఇది ఇమామ్ ఉల్ హాక్‌తో పోలిస్తే చాలా తక్కువ. రోహిత్ లాగే కోహ్లీ కూడా ఒక్కో మ్యాచ్‌కు రూ.6 లక్షలు సంపాదిస్తాడు. దాంతో టోర్నీలో అతని మొత్తం సంపాదన రూ.12 లక్షలు. మంగళవారం జరిగిన మ్యాచ్‌తో రూ.18 లక్షలకు చేరింది

# కెరీర్ బెస్ట్ ర్యాంకర్లుగా
# రిత్విక్, యూకీ

**న్యూఢిల్లీ:** అసోసియేషన్ ఆఫ్ టెన్నిస్ ప్రొఫెషనల్స్ (ఏటీపీ) డబుల్స్ ర్యాంకింగ్స్‌లో హైదరాబాద్ ప్లేయర్, భారత డేవిస్ కప్ జట్టు సభ్యుడు బొల్లిపల్లి రిత్విక్ తన కెరీర్ బెస్ట్ ర్యాంక్‌ను అందుకున్నాడు. తాజా ర్యాంకింగ్స్‌లో 24 ఏళ్ల రిత్విక్ తొమ్మిది స్థానాలు ఎగబాకి 65వ



ర్యాంక్‌కు చేరుకున్నాడు. సాంటియాగోలో జరిగిన చిలీ ఓపెన్ ఏటీపీ-250 టోర్నీలో కొలంబియాకు చెందిన నికోలస్ బరియెంతోస్‌తో కలిసి ఆడిన రిత్విక్ డబుల్స్ టైటిల్ గెలిచాడు. దాంతో అతని ర్యాంక్ మెరుగైంది. మరోవైపు భారత్‌కే చెందిన యూకీ బాంబ్రీకూడా తన కెరీర్ బెస్ట్ ర్యాంక్‌ను అందుకున్నాడు. అలెక్సీ పాపిరిన్ (ఆస్ట్రేలియా)తో కలిసి దుబాయ్ ఓపెన్ ఏటీపీ-500 టోర్నీలో యూకీ డబుల్స్ టైటిల్ గెలిచాడు. ఫలితంగా తాజా ర్యాంకింగ్స్‌లో యూకీ ఐదు స్థానాలు పురోగతి సాధించి 39వ ర్యాంక్లో నిలిచాడు. అలాగే భారత దిగ్గజం రోహన్ బోపన్న ఒక స్థానం మెరుగు పర్చుకొని 21వ ర్యాంక్‌లో ఉన్నాడు. మెక్సికోలో జరిగిన అకాపుల్కో ఓపెన్ ఏటీపీ-250 టోర్నీలో సెమీఫైనల్ చేరుకున్న భారత ప్లేయర్ శ్రీరామ్ బాలాజీ మరోసారికెరీర్ బెస్ట్ 61వ స్థానానికిచేరుకున్నాడు. భారత ఇతర ప్లేయర్లు అర్జున్ ఖడే87వ స్థానంలో, జీవన్ నెడుంజెళియన్ 93వ స్థానంలో ఉన్నారు.

# వాణిజ్యం

# సెబి మాజీ చీఫ్‌పై ఎఫ్ఐఆర్ నిలుపుదల

**ముంబై, మార్చి 4:** సెబి మాజీ చీఫ్ మాధవి పురి బచ్‌కు బాంబే హైకోర్టులో ఊరట లభించింది. తమపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలంటూ అవినీతి నిరోధక శాఖ (ఏసిబి) ప్రత్యేక న్యాయస్థానం జారీ చేసిన ఉత్తర్వులపై మాధవి పురి బచ్‌తో పాటు మరో అయిదుగురు ఉన్నతాధికారులు బాంబే హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై మంగళవారం విచారణ జరిగింది. నాలుగు వారాల పాటు కింది కోర్టు ఉత్తర్వులను నిలిపివేస్తూ తాజాగా హైకోర్టు ఆదేశాలు ఇచ్చింది. 'పూర్తి స్థాయి పరిశీలన లేకుండా కింది కోర్టు ఈ ఉత్తర్వులు ఇచ్చినట్లు కనిపిస్తోంది. ఇరు వర్గాల వాదనలు పరిశీలించిన తర్వాత వాటిని నిలిపి వేస్తున్నాం' అని ఉన్నత న్యాయస్థానం వెల్లడించింది. స్టాక్ ఎక్స్ఛేంజ్ లో కంపెనీలను లిస్ట్ చేయడంలో పెద్ద ఎత్తున ఆర్థిక మోసం, అవినీతి జరిగిందని ఆరోపిస్తూ థానేకుచెందిన జర్నలిస్ట్ సపన్ శ్రీవాత్సవ దాఖలు చేసిన పిటిషన్‌పై ప్రత్యేక న్యాయ మూర్తి ఇటీవల ఉత్తర్వులు జారీ చేసిన విషయం విదితమే. మాధవి పురి బచ్‌తో సహా ఐదుగురు ఉన్నతాధికారులపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని ఆదేశాలు ఇచ్చారు. గత కొన్ని నెలలుగా మాధవి పురి బచ్‌లు పలు వివాదాల్లో చిక్కుకున్నారు. అదానీ గ్రూప్‌నకు చెందిన ఆఫ్‌షోర్ కంపెనీల్లో మాధవి పెట్టుబడులు పెట్టారని గతేడాది ఆగస్టులో హిండెన్‌బర్గ్ చేసిన పోస్ట్ సంచలనంగా మారిన విషయం విదితమే. ఆ తర్వాత ఆమెపై మరిన్ని ఆరోపణలు వచ్చాయి. ఇందులో తన భర్త ధావల్



బచ్‌కు కూడా పెట్టుబడులు ఉన్నాయని పేర్కొనడం చర్చకు దారి తీసింది. అవన్నీ తప్పుడు ఆరోపణలే అంటూ బచ్ దంపతులు వివరణ ఇచ్చిన విషయం విదితమే.

## మస్క్‌కు హెవీ లాస్..రూ.7లక్షల కోట్లు నష్టం

వాషింగ్టన్, మార్చి 4: చైనా ఎఐ స్టార్టప్ డీప్ సీక్ కారణంగా ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ ఒక్క నెలలో తన సంపదలో ఏకంగా 90 బిలియన్ డాలర్లను కోల్పోయారు. టెక్ దిగ్గజాలకు 94 బిలియన్ డాలర్లు అంటే రూ.7.8లక్షల కోట్లు నష్టం కలిగించింది. చైనాకు చెందిన ఎఐ స్టార్టప్ డీప్‌సీక్ వేగంగా అభివృద్ధి చెందడం వల్ల టెస్లా సిఇఒ ఎలాన్ మస్క్, ఎన్విడియా సిఇఒ జెన్సెన్ హువాంగ్, మెటా సిఇఒ మార్క్ జుకర్‌బర్గ్ వంటి టెక్ ప్రపంచంలోని ప్రముఖులు భారీగా సంపదను కోల్పోయారు. డీప్ సీక్ ఊహించని విజయం టెక్ పరిశ్రమను దెబ్బతీయడమే కాకుండా ఈ ప్రభావవంతమైన టెక్ నాయకుల నికర విలువ నుంచి బిలియన్ల డాలర్లు అదృశ్యం కావడానికి దారితీసింది. ఫార్చ్యూన్ నివేదిక ప్రకారం, ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడైన ఎలాన్ మస్క్ సంపద ఈ సంవత్సరం 90 బిలియన్ డాలర్లు అంటే రూ.7.46 లక్షల కోట్లు తగ్గింది. ఫిబ్రవరి ప్రారంభంలో బ్లూమ్‌బెర్గ్ మస్క్ నికర విలువ దాదాపు యుఎస్‌డి 433 బిలియన్లు అంటే దాదాపు రూ.35.9 లక్షల కోట్లుగా అంచనావేసింది. కానీ నెలాఖరు నాటికి, అతని సంపద యుఎస్‌డి 349 బిలియన్లకు పడిపోయింది. ఈ నాటకీయ క్షీణత డీప్ సీక్ బ్రేక్‌అవుట్ ద్వారా దెబ్బతిన్న టెక్ బిలియనీర్ల జాబితాలో అతన్ని అగ్రస్థానంలో నిలిపింది. ఎన్విడియా సిఇఒ జెన్సెన్ హువాంగ్, మెటా సిఇఒ మార్క్ జుకర్‌బర్గ్ కూడా గణనీయమైన నష్టాలను చవిచూశారు. హువాంగ్ నికర విలువ 20 బిలియన్ డాలర్లు తగ్గగా, జుకర్ బర్గ్ నికర విలువ 11 బిలియన్ డాలర్లు తగ్గింది. ఫిబ్రవరి ప్రారంభంలో జుకర్ బర్గ్ సంపద 243 బిలియన్ డాలర్లుగా అంచనా వేసింది. కానీ నెలాఖరు నాటికి అది 232 బిలియన్ డాలర్లకు తగ్గింది. డీప్‌సీక్ ప్రభావం ప్రముఖ ఎఐ చిప్ తయారీ సంస్థ అయిన ఎన్విడియాపై తీవ్రంగా పడింది. ఈ చైనీస్ స్టార్టప్ విజయం ఎన్విడియా షేర్లలో గణనీయమైన అమ్మకాలకు దారితీసింది. దీని వల్ల కంపెనీ మార్కెట్ విలువ 600 బిలియన్ డాలర్లు పడిపోయింది. ఇది అమెరికా స్టాక్ మార్కెట్ల చరిత్రలో అతిపెద్ద పతనాలలో ఒకటి అని బ్లూమ్ బెర్గ్ పేర్కొంది.



# మెగా ఐపిఒకు టాటా గ్రూప్ రెడీ!


**ముంబై, మార్చి 4:** దేశంలో మరో పెద్ద ఐపిఒ సిద్ధమవుతోంది. టాటా గ్రూప్‌నకు చెందిన టాటా కేపిటల్ పబ్లిక్ ఇష్యూ ప్రణాళికలు మొదలుపెట్టింది. ఇటీవల ఐపిఒ కోసం బోర్డు నుంచి ఆమోదం పొందిన ఆ సంస్థ స్టాక్ మార్కెట్లో ఎంట్రీ కోసం సన్నాహాలు ప్రారంభించింది. ఈ నేపథ్యంలో కంపెనీ మార్కెట్ విలువ 11 బిలియన్ డాలర్లుగా లెక్క గట్టింది. టాటా కేపిటల్ పబ్లిక్ ఇష్యూ ద్వారా దాదాపు 2 బిలియన్ డాలర్ల వరకు సమీకరించొచ్చని సంబంధిత వర్గాలను ఉటంకిస్తూ కథనాలు వస్తున్నాయి. ఐపిఒలో భాగంగా 23 కోట్ల తాజా షేర్లను కంపెనీ ఇష్యూ చేయనుంది. ఆఫర్ ఫర్ సేల్ ద్వారా మరికొన్ని షేర్లు జారీ చేయనుంది. ఐపిఒకు సంబంధించిన పూర్తి వివరాలను కంపెనీ ఇంకా వెల్లడించలేదు. ప్రస్తుతం చర్చల దశలో ఉన్న నేపథ్యంలో త్వరలోనే పూర్తి వివరాల్ని ప్రకటించే అవకాశం ఉంది. టాటా టెక్నాలజీస్ బంపర్ లిస్టింగ్ తర్వాత ఈగ్రూప్ నుంచి రానున్న మరో అతిపెద్ద ఐపిఒ కావడంతో ఇన్వెస్టర్లలో ఆసక్తి నెలకొంది. టాటా కేపిటల్‌ను నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ సంస్థగా రిజర్వ్ బ్యాంకు




ఆఫ్ ఇండియా ప్రకటించింది. ఆర్‌బిఐ నిబంధనల ప్రకారం, ఎన్‌బిఎఫ్‌సిలుగా ఉన్న సంస్థ షేర్లు మూడేళ్లలోపు లిస్ట్ చేయడం తప్పనిసరి. అంటే 2025 సెప్టెంబరులోపు కంపెనీ షేర్లు మార్కెట్లో లిస్ట్ కావాల్సి ఉంది. దీంతో టాటా కేపిటల్ సంస్థ, ఐపిఒకు సన్నాహాలు మొదలుపెట్టింది. దాదాపు రెండు దశాబ్దాల తర్వాత టాటా గ్రూప్ నుంచి 2023లో టాటా టెక్నాలజీస్ ఐపిఒకు వచ్చింది. తర్వాత ఆ గ్రూప్ నుంచి వస్తున్న మరో సంస్థ ఇదే.

# ఎఎండి, సిస్కో, నోకియాతో జియో టైఅప్

**ముంబై, మార్చి 4:** రిలయన్స్ ఇండస్ట్రీస్ అనుబంధ జియో ప్లాట్‌ఫామ్ కోసం ప్రముఖ టెక్ కంపెనీలైన ఎఎండి, సిస్కో, నోకియాతో జట్టు కట్టింది. నెట్‌వర్క్ సెక్యూరిటీని, సామర్థ్యాన్ని పెంచడంతో పాటు టెక్నాలజీ ఖర్చును తగ్గించేందుకు టెలికం ఎఐ ప్లాట్‌ఫామ్ ను రూపొందించేందుకు భాగస్వామ్యం కుదుర్చుకుంది. బార్సిలోనా వేదికగా జరుగుతున్న మొబైల్ వరల్డ్ కాంగ్రెస్ వేదికగా ఈ ఒప్పందం కుదిరింది. ఈ మేరకు ఆయా సంస్థల సంయుక్త ప్రకటనను విడుదల చేశాయి. నెట్‌వర్క్ ఆపరేషన్స్‌లోని ప్రతీ విభాగంలోనూ ఎఐ, ఆటోమేషన్‌ను జోడించడం ఈ ఎఐ ప్లాట్‌ఫామ్ ముఖ్య ఉద్దేశమని రిలయన్స్ పేర్కొంది. ఓపెన్ టెలికం ఎఐ ప్లాట్‌ఫామ్ ను రూపొందించడం వల్ల యుజర్ ఎక్స్‌పీరియన్స్ మెరుగవుతుందని, డిజిటల్ ఎకోసిస్టమ్ లో కొత్త రెవెన్యూ అవకాశాలు అందిపుచ్చుకోవడం సాధ్యమవుతుందని రిలయన్స్ జియో సిఇఒ మాథ్యూ వూమెన్ తెలిపారు. ఎఐ ప్లాట్‌ఫామ్ లార్జ్ లాంగ్వేజ్ మోడల్‌తో రూపొందించనున్నట్లు పేర్కొన్నారు.



# షారుక్ ఖాన్ లాంటిదే నిఫ్టీ..రాధికా గుప్తా

**ముంబై, మార్చి 4:** అంతర్జాతీయ మార్కెట్లలో ప్రతికూల సంకేతాల మధ్య స్టాక్ మార్కెట్లు గత కొన్ని రోజులుగా వరుసగా నష్టాల్లోకి జారుకుంటున్నాయి. దీంతో ఇన్వెస్టర్లలో భయందోళనలు నెలకొన్నాయి. మరోవైపు మార్కెట్ ట్రెండ్‌పై నిపుణులు తమ అభిప్రాయాలను సామాజిక మాధ్యమాల వేదికగా వెల్లడిస్తున్నారు. అనేక చర్చలు జరుపుతున్నారు. ఈ నేపథ్యంలో నిఫ్టీని బాలీవుడ్ హీరో షారుక్ ఖాన్‌తో పోల్చారు ఎడెల్వీస్ మ్యూచువల్ ఫండ్ సిఇఒ, ఎండీ రాధికా గుప్తా. 'అబ్ ఇండియా కరేగా గ్రో' పేరిట తాజాగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న ఆమె ఇన్వెస్టర్లకు కొన్ని సూచనలు చేశారు. నిఫ్టీ బాలీవుడ్ సూపర్‌స్టార్ షారుక్ ఖాన్ లాంటిది. ఎన్ని అడ్డంకులు ఎదురైనా తిరిగి పుంజుకుంటుంది. ఎదురుదెబ్బలు తిని కోలుకున్న సందర్భాలు చాలానే ఉన్నాయి' అని రాధికాగుప్తా అన్నారు. మార్కెట్లు హెచ్చుతగ్గులకు లోనైన సమయంలో ఇన్వెస్టర్లు ఓపికగా ఉండాలని సూచించారు. మార్కెట్ క్రాష్‌లకు భయపడకుండా, దాన్ని పెట్టుబడి అవకాశాలుగా చూడాలన్నారు. దీర్ఘకాల వృద్ధికి అవకాశాలుగా మార్చుకొని పోర్ట్‌ఫోలియోని సర్దుబాటు చేసుకోవాలన్నారు. సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ (సిప్)లపై భయాందోళన చెందాల్సిన అవసరం లేదని గుప్తా అన్నారు. సిప్‌లు ఆపొద్దని, వాటిని వాయిదా వేయడం దీర్ఘకాలిక సంపద వృద్ధిని దెబ్బతీస్తుందన్నారు. పెట్టుబడిలో మహిళలు మరింత చురుకైన పాత్ర పోషించాలని రాధికా అన్నారు. దీర్ఘకాలిక సంపదను పెంచుకోవడానికి బంగారం ఇటిఎఫ్‌లు, బాండ్లు, డిజిటల్ బంగారం లాంటి ఆస్తుల్లో పెట్టుబడులు పెట్టాలని ఆమె ప్రోత్సహించారు. గతేడాది సెప్టెంబరులో 85,478.25 వద్ద గరిష్ట స్థాయికి చేరుకున్న సెన్సెక్స్, ఇప్పటివరకు దాదాపు 12 శాతంపైగా కుంగింది. సెప్టెంబరులో గరిష్ట స్థాయికి



చేరినప్పటి నుంచి నిఫ్టీ గత 29 సంవత్సరాల్లో అత్యధిక నష్టాలను నమోదు చేసింది. దాదాపు రూ.90 లక్షల కోట్ల పెట్టుబడిదారుల సంపద తుడిచిపెట్టుకుపోయింది. విదేశీ పెట్టుబడిదారులు క్రమంగా తమ నిధుల్ని మార్కెట్ నుంచి బయటకు తీసుకెళ్లడం, డొనాల్ట్ ట్రంప్‌సుంకాలపై తీసుకుంటున్న నిర్ణయాలు, ప్రపంచ ఆర్థిక ఆందోళనలు వంటి అంశాలు స్టాక్ మార్కెట్లపై ఒత్తిడి పెంచుతున్నాయి.

# ఈక్విటీలకు నష్టాల ఊగిసలాట

**ముంబై, మార్చి 4:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మంగళవారం కూడా నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి బలహీన సంకేతాల నేపథ్యంలో మనమార్కెట్లూ అదేధోరణిలో కదలాడాయి. ముఖ్యంగా రిలయన్స్, ఐటి షేర్లలో అమ్మకాలు సూచీలను పడేశాయి. దీంతో సెన్సెక్స్ 73వేల దిగువకు చేరింది. స్మాల్, మిడ్‌క్యాప్ స్టాక్స్ మాత్రం స్వల్పంగా లాభపడ్డాయి. చివరికి సెన్సెక్స్ 96 పాయింట్లు నష్టపోయి 72,989.93 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ కూడా 36.65 పాయింట్ల నష్టంతో 22,082.65 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ 5 పైసలు మేర బలపడి రూ.87.27గా ఉంది. బజాజ్ ఫిన్‌సర్వ్, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, నెస్లే ఇండియా, ఏసియన్ పెయింట్స్, భారతీఎయిర్‌టెల్ వంటి షేర్లు నష్టపోయాయి. స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, జొమాటో, టిసిఎస్, అదానీ పోర్ట్స్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ వంటి షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 70.58 డాలర్ల వద్ద ట్రేడయింది.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.